

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

రాష్ట్రంలో స్వతంత్రంగా వ్యవహరించాల్సిన ప్రభుత్వాధికారులు వైసీపీ నేతలకు ఊడిగం చేయడం దుర్మార్గం. కుప్పంలో నాసొంత ఇంటి నిర్మాణానికి అనుమతులు మంజూరు చేయకుండా అధికారులు తాత్సారం చేయడం బాధాకరం. ఆరునెలల క్రితం నిబంధనలకు అనుగుణంగా ఉడాకు ధరఖాస్తు చేసుకున్నప్పటికి అధికారులు స్పందించకపోవడం వారిలోని బాధ్యతారాహిత్యానికి నిదర్శనం.

- నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

# నాది మిషన్ రాయలసీమ..
# జగన్ ది కమీషన్ సీమ!



- నాలో ప్రవహిస్తుంది సీమరక్తమేరా సిల్లీ ఫెలోస్!
- సీమగడ్డపై చరిత్ర సృష్టించిన యువగళం పాదయాత్ర
- అక్కున చేర్చుకున్న రాయలసీమ ప్రజలకు వందనాలు
- రాయలసీమకు ఎవరేం చేశారో బహిరంగచర్చకు సవాల్
- బద్వేలు ఎమ్మెల్యేని డమ్మీచేసి దోచేస్తున్న వైసిపి దొంగలు
- బద్వేలు సభలో విరుచుకుపడిన నారా లోకేష్





వివరాలు లోపలి పేజీల్లో...

## బద్వేలులో జన సంద్రంగా మారిన యువగళం

6

## ఓటమి భయంతో జగన్‌రెడ్డి దిగజారుడు వ్యాఖ్యాలు

8

- టీడీపీ ఎమ్మెల్సీ అశోక్‌బాబు

## నడమంత్రపు సిరితో కనకపు సింహాసనం ఎక్కిన జగన్... పేదల పక్షపాతా?

10

టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య

# మాదిగల అభ్యున్నతి, సమగ్రాభివృద్ధి టీడీపీతోనే సాధ్యం

నేడు మాదిగల ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా!

తెలుగుదేశం పార్టీ

ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పటి నుండి సంక్షేమ పథకాల్లో జనాభా దామాషా ప్రకారం అర్హులైన లబ్ధిదారులకు సరైన న్యాయం తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న సమయంలోనే జరిగిందనే విషయంలో సందేహం లేదు. ఎస్సీల్లో మాదిగలతోపాటు ఉపకులాల సామాజిక, ఆర్థిక, రాజకీయ అభివృద్ధికి వర్గీకరణే ఏకైక మార్గం గా భావించింది ఒక్క తెలుగుదేశం పార్టీనే. సామాజిక న్యాయంతో పాటు, రిజర్వేషన్ ఫలాలు జనాభా ప్రాతిపదికన అందరికీ అందాలన్న సదుద్దేశంతో ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తెలుగుదేశం పార్టీ చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. 2000 నుంచి 2004వరకు అప్పటి టిడిపి ప్రభుత్వం వర్గీకరణను అమలుచేయడం వల్ల 24వేలకు పైగా ఉద్యోగావకాశాలు లభించాయి. అన్ని వర్గాల ప్రజలు సమానంగా

(మిగతా వివరాలు 5వ పేజీలో)

# నాది మిషన్ రాయలసీమ... జగన్ ది కమీషన్ సీమ!



బద్వేలు: లోకేష్ ది మిషన్ రాయలసీమ.. జగన్ ది కమీషన్ రాయలసీమ. టిడిపి అంటే తెలుగు వాలి పౌరుషం...వైసిపి అంటే ఖైదీలకు కేర్ ఆఫ్ అడ్రస్. టీడిపి అంటే అభివృద్ధి...వైసిపి అంటే వినాశనం. చంద్రబాబు విజనరీ... జగన్ ప్రిజనరీ. చంద్రబాబు అంటే బ్రాండ్... జగన్ అంటే జైలు అని టీడిపి యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. వైసిపి నాయకులు నన్ను సీమలో అడుగుపెట్టనివ్వం అని సవాల్ చేశారు. నాలో ఉన్నదీ సీమ రక్తమేరా సిల్లీ ఫెలోస్. సవాల్ చెయ్యాలంటే హిస్టరీ ఉండాలి...నన్ను అడ్డుకోవాలంటే దమ్ముండాలి. ఆ రెండూ వైసిపి నాయకులకు లేవని యువనేత నారా లోకేష్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. బద్వేలులో నిర్వహించిన బ్రహ్మాండమైన బహిరంగసభలో యువనేత లోకేష్ ప్రసంగిస్తూ... క్లైమోర్ మైన్లకే భయపడని కుటుంబం మాది కోడికత్తి బ్యాచ్ కి భయపడతామా? అడ్డొచ్చిన వైసిపి సైకోలను సీమ సందుల్లో తొక్కుకుంటూ పోయాం. 124 రోజులు. 44 నియోజకవర్గాలు. 1587 కిలోమీటర్లు. సీమ గడ్డ పై యువగళం ఒక హిస్టరీ. సీమ పవర్ ఏంటో సైకో ప్రభుత్వానికి చూపించాం. సీమలో నన్ను ఆశీర్వదించిన ప్రజలందరికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను.

## సీమకు జగన్ ఏమిచ్చాడు?

సీమ జగన్ కి చాలా ఇచ్చింది. జగన్ సీమ కి ఎం ఇచ్చాడు? సీమ జగన్ ని సీఎం చేసింది. సంపద ఇచ్చింది. 49 మంది ఎమ్మెల్యేలను ఇచ్చింది. 8 మంది ఎంపీలను ఇచ్చింది. జగన్ సీమ కి ఇచ్చింది ఏంటి? జగన్ సీమ బిడ్డ కాదు సీమ కు పట్టిన క్యాన్సర్ గడ్డ. టీడిపి చేసిన అభివృద్ధి లో పది శాతం కూడా జగన్ సీమ లో చెయ్యలేదు. సాగు, తాగునీటి ప్రాజెక్టులు, పరిశ్రమలు, పేదలకు ఇళ్లు, రోడ్లు. అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసింది టీడిపి. జగన్ సీమ ప్రజల్ని చీట్ చేసాడు. ఒక్క సాగునీటి ప్రాజెక్టు పూర్తి చెయ్యలేదు. ఒక్క పరిశ్రమ తీసుకురాలేదు. ఒక్క ఇటుక పెట్టలేదు. బద్వేల్ గడ్డ పై నిలబడి సవాల్ చేస్తున్నా సీమకు నివ్వు చేసింది ఏంటో చెప్పు. నేను చర్చకు సిద్ధం ఎప్పుడు వస్తావో చెప్పు జగన్.

## ప్రజలను హింసిస్తేనే పులకేసి జగన్ కు మజా!

జగన్ ప్రజల్ని హింసించే పులకేశి. అందుకే పులకేశి జగన్ అని పేరు పెట్టా. ఎన్నికల ముందు కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగస్తులందరినీ పర్మినెంట్ చేస్తానని హామీ ఇచ్చాడు. నాలుగేళ్లు నిద్రపోయాడు ఇప్పుడు కాంట్రాక్టు ఉద్యోగస్తులను మోసం చెయ్యడానికి కొత్త డ్రామా మొదలు పెట్టాడు. ప్రజల్ని హింసిస్తే పులకేశి జగన్ కి మజా వస్తుంది. మీకు మే నెల కరెంట్ బిల్లు వచ్చిందా? కరెంట్ తీగ కాదు కరెంట్ బిల్లు పట్టుకుంటే షాక్ కొట్టిందా? సీఎం గా ప్రమాణస్వీకారం చేస్తూ కరెంట్ బిల్లులు తగ్గించేస్తాను అన్నాడు. వందల్లో బిల్లు వచ్చే వారికి వేలల్లో వస్తుంది. మీరు వాడే ప్రతి యూనిట్ కరెంట్ లో జగన్ కి వాటా వెళ్తుంది. విషయం లేని వాడికి పవర్ ఇస్తే ఇప్పుడు కరెంట్ కోతలు చూస్తున్నాం. 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచాడు. స్మార్ట్ మీటర్లు. ట్రూ అప్ ఛార్జీలు అంటూ బాదుడే బాదుడు. ఫ్యాన్ పర్మినెంట్ గా స్విచ్ ఆఫ్ చేస్తేనే మీపై పడిన భారం తగ్గుతుంది. పులకేశి జగన్ ధన దాహానికి సామాన్యులు బలై పోతున్నారు.

## ఇసుక మాఫియా మోసంతో ఆత్మహత్యాయత్నం

ఇసుక వ్యాపారంలో జగన్ బంధువు వీరారెడ్డి మోసం చేసాడని పోరుమామిళ్లకు చెందిన నారాయణ రెడ్డి ఆత్మహత్యాయత్నం చేసాడు. ప్రతి రోజు ఇసుక అక్రమ రవాణా లో జగన్ వాటా ఎంతో తెలుసా? రూ.3 కోట్లు. పులకేశి జగన్ కి ఒక జబ్బు ఉంది. మైథోమానియా సిండ్రోమ్(%ఎప్థ్సశీఝఱఅఱa ంఎఅసతీశీఎవ%) తో జగన్ బాధపడుతున్నాడు. ఈ జబ్బు లక్షణాలు ఏంటో తెలుసా? ఉన్నది లేనట్టు, లేనిది ఉన్నట్టు అబద్దాలు చెప్పడం ఈ జబ్బు లక్షణం. మైథోమానియా సిండ్రోమ్ వలనే జగన్ నేను పేదవాడ్ని అంటూ పదే పదే అబద్ధం చెబుతున్నాడు. లక్ష కోట్లు ఆస్తి ఉన్నా, లక్ష రూపాయల చెప్పులు వేసుకొని తిరుగుతున్నా, వెయ్యి రూపాయల వాటర్ బాటిల్ తాగుతున్నా పేదవాడ్ని అంటూ అబద్ధం చెబుతాడు. బెంగుళూరు లో ప్యాలస్. హైదరాబాద్ లో ప్యాలస్. తాడేపల్లి లో ప్యాలస్. ఇడుపులపాయలో ప్యాలస్. ఇప్పుడు వైజాగ్ లో మరో ప్యాలస్ కడుతున్నాడు. ఇన్ని ప్యాలస్ లు ఉన్నా పేదవాడ్ని అని చెబుతాడు. సిమెంట్ కంపెనీలు, పవర్ ప్లాంట్లు, సొంత టీవి. ఛానల్ ఉన్నా పేదవాడ్ని అని చెబుతాడు. మైథోమానియా సింఢ్రోమ్ వలన జగన్ అబద్దాలు చెబుతూ అబద్ధంలోనే బ్రతికేస్తాడు.

మిగతా తరువాయి పేజీలో..

## రాయలసీమ సత్తా చాటుతాం

బద్వేల్ జనసంద్రంగా మారింది. మల్లీ రాజులు ఏలిన నేల బద్వేల్. మహానగరం అయ్యే సత్తా బద్వేలు కి ఉంది అని బ్రహ్మం గారు చెప్పారు. శ్రీ కొండ గోపాల స్వామి దేవాలయం. చెన్నకేశవస్వామి దేవాలయం. కాశిరెడ్డి నాయన ఆలయం ఉన్న నేల బద్వేల్. బద్వేల్ పెద్దాయన బిజి వేముల వీరా రెడ్డి గారు. కడప జిల్లాలో పసుపు జెండా ఎగరేసిన మొనగాడు. ఆయన రికార్డులు కొట్టే వారు ఎవరూ లేరు. ఘన చరిత్ర ఉన్న బద్వేల్ గడ్డ పై పాదయాత్ర చెయ్యడం నా అదృష్టం. 2019 లో జగన్ కి ఇచ్చిన మ్యాండేట్ 2024 లో మాకు ఇవ్వండి. జగన్ కి ఇచ్చిన 49 సీట్లు మాకు ఇవ్వండి. సీమ సత్తా ఏంటో దేశానికి చూపిస్తాం. సీమకు ఎం చేస్తామో మిషన్ రాయలసీమలో చెప్పాము. మిషన్ రాయలసీమ అమలు చేసి సీమ ని నిలబెడతాం. ఒకవేళ ఇచ్చిన హామీ నిలబెట్టుకోకపోతే ఇదే బద్వేల్ సెంటర్‌లో చొక్కా పట్టుకొని నిలదీయండి. లోకేష్ ది అంబేద్కరిజం... జగన్ ది సైకోయిజం. లోకేష్ ప్రజల్లో ఉంటాడు...జగన్ పరదాల్లో ఉంటాడు.

పాదయాత్ర హామీ ఏమైంది జగన్ రెడ్డి?

1

తేదీ : 20-11-2017
స్థలం : కర్నూలు జిల్లా, బనగానపల్లె మండలం
హామీ : పేదలకు నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్




నేడు

పేదలకు ఉచిత విద్యుత్ హామీ అమలు చెయ్యకుండా ఛార్జీలు పెంచి జగన్ రెడ్డి షాకులు ఇస్తున్నాడు. పంజాబ్‌లో 300 యూనిట్ల మేర ఉచిత విద్యుత్ ఇస్తుంటే జగన్ రెడ్డి మాత్రం మోసం చేశాడు.

మాట తప్పి మడమ తిప్పిన జగన్ రెడ్డి

చైతన్యరథం

# నాది మిషన్ రాయలసీమ... జగన్ ది కమీషన్ సీమ!





## కటింగ్ అండ్ ఫిటింగ్ మాస్టర్

పులకేశి జగన్ కట్టింగ్ అండ్ ఫిట్టింగ్ మాస్టర్. ఫిట్టింగ్ ఎలా ఉంటుందో చెబుతా. పులకేశి జగన్ కి రెండు బటన్స్ ఉంటాయి. ఒకటి బ్లూ బటన్. రెండోవది రెడ్ బటన్. బ్లూ బటన్ నొక్కగానే మీ అకౌంట్ లో 10 రూపాయలు పడుతుంది. రెడ్ బటన్ నొక్కగానే మీ అకౌంట్ నుండి 100 రూపాయలు పోతుంది. అది ఎలాగో మీకు చెబుతా. విద్యుత్ ఛార్జీలు 9 సార్లు బాదుడే బాదుడు, ఆర్టీసీ బస్ ఛార్జీలు 3 సార్లు బాదుడే బాదుడు, ఇంటి పన్ను బాదుడే బాదుడు. చెత్త పన్ను బాదుడే బాదుడు. పెట్రోల్, డీజిల్ ధరలు బాదుడే బాదుడు, నిత్యావసర సరుకుల ధరలు బాదుడే బాదుడు. మీకు ఇంకో ప్రమాదం కూడా ఉంది త్వరలోనే వాలంటీర్ వాసు మీ ఇంటికి వస్తాడు. మీరు పీల్చే గాలిపై కూడా పన్నేస్తాడు. పులకేశి జగన్ కి దమ్ముంటే ఇంటికి స్టిక్కర్ కాదు కరెంట్ బిల్లుకి, బస్సు టికెట్ మీద, పెట్రోల్, డీజిల్ బిల్లు మీద, చెత్త పన్ను మీద, ఇంటి పన్ను మీదా స్టిక్కర్ వెయ్యాలి. పులకేశి జగన్ కట్టింగ్ మాస్టర్. అది ఎలాగో చెబుతాను. అన్న క్యాంటీన్ కట్, పండుగ కానుక కట్, పెళ్లి కానుక కట్, చంద్రన్న భీమా కట్, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కట్, ఫీజు రీయింబర్స్మెంట్ కట్, 6 లక్షల పెన్షన్లు కట్, డ్రిప్ ఇరిగేషన్ కట్. 100 సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసిన మొదటి సీఎం ఈ పులకేశి జగన్.పేదలు పడుతున్న బాధలు యువగళం లో చూసాము. టీడీపి అధికారం లోకి వచ్చిన వెంటనే ఆదాయాన్ని రెట్టింపు చేస్తాం.

## యువత, రైతులను నిలువునా ముంచేశాడు!

పులకేశి జగన్ యువత ఎప్పటికీ పేదరికంలో ఉండాలని కోరుకుంటున్నాడు. జాబ్ క్యాలెండర్ ఇవ్వలేదు. 2.30 లక్షల ఉద్యోగాలు ఇవ్వలేదు. ప్రతి ఏటా 6.500 పోలీసు ఉద్యోగాలు ఇవ్వలేదు. గ్రూప్2 లేదు, డిఎస్సి లేదు. ఉన్న అంబేద్కర్ స్టడీ సర్కిల్స్, బీసీ స్టడీ సర్కిల్స్ మూసేసాడు. జిఓ77 తీసుకొచ్చి ఉన్నత విద్య చదువుతున్న వారికీ ఫీజు రీయింబర్స్మెంట్ పథకం రద్దు చేసాడు. యువగళాన్ని విన్నాం. ప్రభుత్వ, ప్రైవేట్, స్వయం ఉపాధి ద్వారా 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. నిరుద్యోగ యువతకు యువగళం నిధి కింద నెలకు రూ.3000 ఇస్తాం. టీడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఏడాది నోటిఫికేషన్ ఇస్తాం. అన్ని జిల్లాల్లో స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేస్తాం. పులకేశి జగన్ రైతులు లేని రాజ్యం తెస్తున్నాడు. పులకేశి జగన్ పరిపాలనలో పురుగుల మందులు పనిచేయవు. జగన్ బ్రాండ్లు ప్రెసిడెంట్ మెడల్, గోల్డ్ మెడల్, ఆంధ్రా గోల్డ్ కొడితే మాత్రం పురుగులు చస్తాయి. రైతుల్ని ఆదుకోకపోగా ఇప్పుడు మీటర్లు పెడుతున్నాడు. రాయలసీమ లో 1000 అడుగుల వరకూ బోర్లు వేస్తే కానీ నీళ్లు రావు...,మరి కరెంట్ బిల్లు ఎంత వస్తుందో ఆలోచించండి. మోటార్లకు మీటర్లు రాయలసీమ రైతులకు ఉరితాళ్లు. రైతుల బాధలు చూసాం. టీడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే అన్నదాతకు ఏడాదికి రూ.20 వేలు ఇస్తాం.



## బిసిల రక్షణకు ప్రత్యేక చట్టం తెస్తాం!

బీసీలు పడుతున్న కష్టాలు నేను చూసాను. 26 వేల అక్రమ కేసులు, నిధులు, కుర్చీలు లేని కార్పొరేషన్లు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఉపకులాల వారీగా నిధులు, బీసీల కోసం ప్రత్యేక రక్షణ చట్టం తీసుకొస్తాం. డాక్టర్ సుధాకర్ దగ్గర నుండి డాక్టర్ అచ్చెన్న వరకూ జగన్ పాలనలో దళితుల్ని ఎలా చంపారో చూసారు. దళితుల్ని చంపడానికి జగన్ వైసిపి నాయకులకు స్పెషల్ లైసెన్స్ ఇచ్చాడు. 27 దళిత సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసాడు. టీడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే దళితులను వేధించిన వాలిని కఠినంగా శిక్షిస్తాం. జగన్ రద్దు చేసిన 27 దళిత సంక్షేమ కార్యక్రమాలను తిరిగి ప్రారంభిస్తాం. జగన్ పాలనలో మైనార్టీలను చిత్ర హింసలకు గురిచేసాడు. అబ్దుల్ సలాం, కరీముల్లా, ఇబ్రహీం, మిస్బా, హాజిరా. ఇలా ఎంతో మంది బాధితులు. మైనార్టీలకు ఉన్న అన్ని సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసాడు. దుల్హన్, విదేశీ విద్య, రంజాన్ తోఫా, ఇమామ్, మౌజమ్ లకు గౌరవ వేతనం, మసీదుల అభివృద్ధి కి నిధులు కూడా ఇవ్వడం లేదు. టీడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పాత పథకాలు అమలు చెయ్యడంతో పాటు, ఇస్లామిక్ బ్యాంక్ ఏర్పాటు చేస్తాం. రెడ్డి సోదరులు కూడా ఆలోచించాలి. 2019 ఎన్నికల్లో మీరు ఎంతో కష్టపడి డబ్బు ఖర్చు చేసి జగన్ ని గెలిపించుకున్నారు. ఇప్పుడు మీకు కనీస గౌరవం అయినా ఉందా. నాడు-నేడు అన్ని సామాజిక వర్గాలకు సమాన గౌరవం ఇచ్చింది ఒక్క టీడిపి మాత్రమే.

## ఎమ్మెల్యేని డమ్మీని చేసి వైసిపి దొంగల దోపిడీ!

బద్వేల్ ని బ్రహ్మాండంగా అభివృద్ధి చేస్తారని మీరు వైసిపి ని భారీ మెజారిటీ తో గెలిపించారు. బద్వేల్‌లో జరిగింది ఏంటి? అభివృద్ధి నిల్లు...భూకబ్జాలు ఫుల్లు. బద్వేల్ ఎమ్మెల్యే సుధ గారి స్థలాన్నే వైసిపి నాయకులు కబ్జా చేసారు అంటే ఉమ్మడి కడప జిల్లా లో ఎలాంటి పరిస్థితులు ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. అందుకే బద్వేల్ వైసిపి నాయకుల కి ముద్దుగా కాలకేయులు అని పేరు పెట్టా. రూ.2 వేల కోట్ల విలువైన ప్రభుత్వ, ప్రైవేట్ భూములు కబ్జా చేసారు వైసిపి భూ బకాసురులు. ఎమ్మెల్సీ గోవింద రెడ్డి బద్వేల్ ని మండలాల వారీగా కేకులా కోసి బంధువులకు పంచేసారు. ఎమ్మెల్సీ గోవింద రెడ్డి, వైసిపి నేతలు రమణా రెడ్డి, రాజగోపాల్ రెడ్డి, గురు మోహన్,

## ఫుడ్ కమిటీ చైర్మన్ భూదోపిడీ!

పోరుమామిళ్లలో ఫుడ్ కమిటీ చైర్మెన్ ప్రతాప్ రెడ్డి రూ.300 కోట్ల విలువైన భూమిని కబ్జా చేసి అమ్మేసాడు. యూట్యూబ్ లో నీతివంతుడిలా బిల్డప్ ఇచ్చే ప్రతాప్ రెడ్డి అనుచరులు సర్వే నెంబర్ 1289లో 11ఎకరాలు, సర్వే నెంబర్ 1094,1076/1ఎ భూములను బినామీ పేర్లతో కాజేసారు. రంగసముద్రం చెరువు సమీపంలో సర్వే నెంబర్ 916-లో 23.80 ఎకరాలు ప్రతాప్ రెడ్డి ఆక్రమించారు. రంగ సముద్రం రెవిన్యూ పొలం లో సర్వే నెంబర్ 1076/1ఏ 10.65 ఎకరాల మాదిగ ఈనామ్ భూముల ఆక్రమణ, సర్వే నెంబర్ 1095లో 20.30 ఎకరాలు.1095/3 లో మూడు ఎకరాలు నకిలీ పత్రాలతో ఆక్రమణ, సర్వే నెంబర్ 1096లో 2.36ఎకరాల రహదారి అక్రమణ, సర్వే నెంబర్ 1108లో1.47 ఎకరాలు ఆక్రమించారు. కలసపాడు వైసిపి నేత గురివి రెడ్డి అసుపత్రి భూమినే లేపేసాడు. మరో 40 ఎకరాలు తన కుటుంబ సభ్యుల పేర్లతో కొట్టేసాడు. వైసిపి నేత పురుషోత్తం రెడ్డి కలసపాడు, పాత రామాపురం, శంఖవరం, మామిళ్లపల్లి భూములతో పాటు అటవీ భూమి కూడా కలిపి 120 ఎకరాలు కబ్జా చేసాడు. బద్వేల్ మున్సిపాలిటీ లో ఏ అభివృద్ధి కార్యక్రమం జరగాలి అన్నా చైర్మెన్ రాజగోపాల్ రెడ్డికి కాంట్రాక్టర్లు 23 శాతం కప్పం కట్టాల్సిందే. అందుకే కాంట్రాక్టర్లు పనులు చెయ్యమంటూ చేతులు ఎత్తేసారు.

## మహిళలనూ మోసగించాడు!

పులకేశి జగన్ మహిళల్ని నమ్మించి ముంచేసాడు. సంపూర్ణ మద్యపాన నిషేధం తర్వాతే ఓట్లు అడుగుతా అన్నాడు. ఇప్పుడు ఎం మొఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నాడు. 45 ఏళ్లకే బీసీ, ఎస్సి, ఎస్టీ మహిళలకు పెన్షన్ అన్నాడు. పెన్షన్ దేవుడెరుగు పాపం మహిళలు దాచుకున్న అభయహస్తం డబ్బులు 2500 కోట్లు కొట్టేసాడు. ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి అమ్మ ఒడి ఇస్తా అని మోసం చేసాడు. కష్టాలు చూసాను...కన్నీళ్లు తుడుస్తాను. భవిష్యత్తుకు గ్యారంటీ పేరుతో అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రకటించాం. మహాశక్తి పథకం కింద... ఆడబిడ్డ నిధి:- 18 ఏళ్లు నిండిన మహిళలకు - నెలకు రూ.1500 అంటే ఏడాదికి రూ.18 వేలు, 5 ఏళ్లకు రూ.90 వేలు. 2) తల్లికి వందనం:- ప్రతి తల్లికి ఏడాదికి రూ.15 వేలు 3) దీపం పథకం:- ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం. 4) ఉచిత ప్రయాణం:- మహిళలకు ఉచిత ప్రయాణం.

చైతన్యరథం

# నాది మిషన్ రాయలసీమ... జగన్ ది కమీషన్ సీమ!

శ్రీ రాములు, పోల్ రెడ్డి, ఎల్లారెడ్డిలు కలిసి రెండు వందల కోట్లు విలువైన ప్రభుత్వ, ప్రైవేట్ భూములు కొట్టేసారు. ఆర్డీవో వెంకటరమణ 40 మంది వైసిపి కాలకేయుల లిస్ట్ బయటపెట్టారు. వైసిపి నాయకుల్ని తప్పించి అనామకులపై కేసులు పెట్టి చేతులు దులుపుకున్నారు. వైసిపి నేతలు యోగానంద రెడ్డి, వెంకట రెడ్డి, పిచ్చి రెడ్డి పోరుమామిళ్ల-బద్వేల్ రోడ్డు పక్కనే ఉన్న రూ.150 కోట్ల విలువైన 200 ఎకరాలు ఆక్రమించారు.

## బద్వేలుకు జగన్ ఇచ్చిన హామీలు ఏమయ్యాయి?

బద్వేల్ కి జగన్ అనేక హామీలు ఇచ్చాడు. బద్వేల్ టౌన్ ని మోడల్ టౌన్ గా మారుస్తానని చెప్పాడు.

బద్వేల్,గోపవరం,అట్లూరు మండలాలకు సోమశిల బ్యాక్ వాటర్ వద్ద లిఫ్ట్ ప్రాజెక్ట్ ఏర్పాటు చేసి సాగునీరు అందిస్తాం అని హామీ ఇచ్చాడు. వెలిగొండ ప్రాజెక్ట్ పూర్తి చేసి పోరుమామిళ్ల, కలసపాడు మండలాలకు రెండేళ్లలోనే సాగు, తాగునీరు అందిస్తాం అని చెప్పి మోసం చేసాడు.

పోరుమామిళ్ల చెరువు ముంపు బాధితులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చాడు. పోరుమామిళ్లను మున్సిపాలిటీ చేస్తానని చెప్పాడు. బద్వేల్ ని అభివృద్ధి చేసింది టీడిపి. సాగు,తాగు నీటి ప్రాజెక్టులు, పేదలకు ఇళ్లు, రోడ్లు నిర్మించింది టీడిపి. బ్రహ్మం సాగర్ ప్రాజెక్టు నిర్మించింది స్వర్గీయ శ్రీ నందమూరి తారకరామారావు గారు. అగ్రికల్చర్ కాలేజ్, పోరుమామిళ్ల, బద్వేల్ మండలాలకు జూనియర్, డిగ్రీ కాలేజీలు ఇచ్చింది చంద్రబాబు గారు.

పోరుమామిళ్ల, కలసపాడులో పశువుల ఆసుపత్రి ఏర్పాటు చేసింది టీడిపి. సోమశిల బ్యాక్ వాటర్ ద్వారా చెరువులు నింపేందుకు ప్రత్యేక జిఓ ఇచ్చింది చంద్రబాబు గారు.

## పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేస్తాం

పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి సాగు, తాగు నీరు సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తాం. సోమశిల బ్యాక్ వాటర్ ద్వారా బద్వేల్ చెరువు నింపుతాం.

పోరుమామిళ్ల చెరువును అభివృద్ధి చేస్తాం. ముంపు బాధితులకు న్యాయం చేస్తాం. మిషన్ రాయలసీమ లో భాగంగా జిల్లాకు పరిశ్రమలు తీసుకొచ్చి యువతకు ఉద్యోగాలు కల్పిస్తాం. బద్వేల్ టౌన్ ని అభివృద్ధి చేస్తాం. వాటర్ గ్రిడ్ పథకంలో భాగంగా ప్రతి ఇంటికీ తాగునీరు అందిస్తాం. టీడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే టిడ్కో ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి పేదలకు ఇళ్లు ఇస్తాం. టీడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే బద్వేలు నియోజకవర్గంలో జరిగిన భూ అక్రమాల పై సిట్ వేసి విచారణ చేస్తాం. టీడిపి నాయకుల్ని, కార్యకర్తల్ని ఇబ్బంది పెట్టిన ఎవరిని వదిలిపెట్టను. బద్వేల్ లో ఉన్నా, బంగ్లాదేశ్ పారిపోయినా పట్టుకొచ్చి లోపలేస్తా.



## నారా లోకేష్‌ను కలిసిన బద్వేల్ పట్టణ ప్రముఖులు

బద్వేలు ఎన్ జిఓ కాలనీలో పట్టణ ప్రముఖులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు.పట్టణంలో గృహవినియోగం కోసం దరఖాస్తు చేసుకున్న వారికి విద్యుత్ మీటర్లు ఇవ్వడం లేదు.డ్రైనేజీ కాలువల నిర్మాణం చేపట్టడం లేదు.వర్షం వచ్చినపుడు మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తోంది.మంచినీటి కుళాయి కనెక్షన్లు ఇవ్వకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం.సీసీరోడ్ల నిర్మాణంచేపట్టలేదు, రోడ్లన్నీ గోతులమయంగా మారాయి.ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్లలో బేస్మెంట్ లెవల్ లో మట్టి తోలుకునేందుకు అనుమతులు ఇవ్వడం లేదు.మా సమస్యలపై అధికారుల చుట్టూ ఎన్నిసార్లు తిరిగినా పట్టించుకోవడం లేదు.మీరు అధికారంలోకి వచ్చాక బద్వేలు పట్టణ ప్రజల సమస్యలు పరిష్కరించండి.

నారా లోకేష్ స్పందిస్తూ...

జగన్మోహన్ రెడ్డి పాలనలో స్థానిక సంస్థలు పూర్తిగా నిర్వీర్యమయ్యాయి.మున్సిపాలిటీల్లో కనీసం బ్లీచింగ్ చల్లడానికి కూడా నిధులు లేకుండా చేశారు.పట్టణాల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించడం చేతగాని ప్రభుత్వం, రకరకాల పన్నులతో ప్రజలను వేధిస్తోంది.టీడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఇంటింటికీ తాగునీటి కుళాయి అందజేస్తాం.పట్టణాల్లో రోడ్లు, డ్రైన్లు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పిస్తాం.పేదల ఇళ్లకు ఉచితంగా మట్టి తోలుకునేందుకు అవకాశం కల్పిస్తాం.నిర్ణీత కాలవ్యవధిలో విద్యుత్ మీటర్లు అందజేసేలా చర్యలు తీసుకుంటాం.

## లోకేష్‌ను కలిసిన మడకలవారిపల్లె ఎస్సీ కాలనీ ప్రజలు



బద్వేలు శివారు పోరుమామిళ్ల బైపాస్ రోడ్డులో మడకలవారిపల్లె ఎస్సీ కాలనీ ప్రజలు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు.మాకు 1972లో హరిజనవాడ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా వ్యవసాయ భూమి 20మందికి 58ఎకరాలు ఇచ్చారు. నాటి నుండి ఈ భూమిని మేము సాగుచేసుకుని జీవనం సాగిస్తున్నాం, ఎస్సీ కార్పొరేషన్ కు శిస్తు కడుతున్నాం.మాకు ఈ భూమిపై డీకేటీ పట్టాలు ఇవ్వాలని అధికారులను కోరుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు.మేము ఈ భూమి సాగు చేయడం లేదనే పేరుతో వైసీపీ ప్రభుత్వం 30ఎకరాల భూమిని అన్నమయ్య అర్బన్ డెవలప్మెంట్ అథారిటీకి కేటాయించారు.దీనిపై మాకు ఎలాంటి నోటీసులు పంపలేదు. మాకు జరిగిన అన్యాయంపై ఆర్డీఓ, ఎమ్మార్వోను అడిగితే కలెక్టర్ ఆర్డర్ అంటున్నారు. హైకోర్టును ఆశ్రయిస్తే మా భూమిని మాకు ఇవ్వాలని తీర్పునిచ్చింది.అయినా మా భూమి ని ఇవ్వకుండా మమ్మల్ని ఇబ్బందిపెడుతున్నారు.మరో 30ఎకరాలు కబ్జా చేయాలని అధికార పార్టీ నాయకులు చూస్తున్నారు.మీరు అధికారంలోకి వచ్చాక మా భూమిని మాకు ఇప్పించాలని కోరుతున్నాం.

నారా లోకేష్ స్పందిస్తూ...

రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజల ఆస్తులు, మాన,ప్రాణాలకు రక్షణ లేకుండా పోయింది.జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో ఎస్సీల భూ విస్తీర్ణం తగ్గిపోయినట్లు కేంద్ర గణాంకాలు చెబుతున్నాయి.గత నాలుగేళ్లలో దళితు లకు చెందిన 12వేల ఎకరాల భూములను లాక్కుతున్నారు.వైసిపి నేతలు కబ్జాకోరులుగా మారి గ్రామాల్లో దళితులు, బలహీనవర్గాల భూములను కాజేస్తున్నారు. టీడిపి అధికారం లోకి వచ్చిన వెంటనే మడకలవారిపల్లె ఎస్సీ కాలనీ ప్రజలనుంచి వైసిపి నేతలు లాక్కున్న భూములను స్వాధీనం చేసుకొని, దళితులకు అందజేస్తాం.గత రికార్డులను పరిశీలించి దళితులకు పట్టాలు ఇస్తాం.

# మాదిగల అభ్యున్నతి, సమగ్రాభివృద్ధి టీడీపీతోనే సాధ్యం

మొదటి పేజీ తరువాయి

జీవించినప్పుడే సమాజం అభివృద్ధి వైపు అడుగులు వేస్తుందని, అలాంటి సమాజ నిర్మాణానికి కృషి చేస్తూ వర్గీకరణను అమలుకు ప్రయత్నించింది. దళితుల మధ్య రిజర్వేషన్ ఫలాలు సమ పంపిణీకి అందరి మద్దతు కూడగట్టి న్యాయం చేసింది. ఇన్నోవా వాహనాలు, రైతు రథాలు ఇవ్వడం, హార్వెస్టర్స్ అందించడం వంటి పథకాల్లో ప్రత్యేక అవకాశాలు కల్పించింది. మాదిగల సంక్షేమమే లక్ష్యంగా లిడ్‌క్యాప్... లెదర్ ఇండస్ట్రీస్ డెవల్‌ప మెంట్ కార్పొరేషన్, ఏర్పాటు చేసింది.'ఈ సంస్థ ద్వారా వచ్చే ఏలబ్ధి అయినా మాదిగలకే చెందాలి. ఏవైనా వస్తువులు, సరుకులను లిడ్‌క్యాప్ కొనుగోలు చేయాలన్నా వాటిని మాదిగలకు చెందిన సరఫరా సంస్థల నుంచి మాత్రమే తీసు కోవాలి" అనే స్పష్టమైన నిబంధనలను విధించింది. ఉమ్మడి రాష్ట్రంలో ప్రకాశం జిల్లా ఎడవల్లి , కృష్ణా జిల్లా జి.కొండూరు, చిత్తూరు జిల్లా తిరుపతి , విజయనగరం జిల్లా అడ్డపూసలఠ(ఓలో శాశ్వత ప్రతిపాదికన లిడ్‌క్యాప్ ఏర్పాటు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా వీధుల్లో, ఫుట్ పాత్ లపై చెప్పులు కుట్టుకుంటూ జీవనం సాగిస్తూ, శ్రమించే చర్మకారుల కోసం ప్రత్యేకంగా షాపులు ఏర్పాటు చేయించింది. మాదిగ ఉప కులాల అభివృద్ధికి, సంక్షేమానికి టీడీపీ పెద్దపీట వేసింది. బాబూ జగ్జీవన్‌రామ్‌లాంటి మహనీయున్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని, ఆయన ఆశయ సాధనకు పాటుపడాలనే ఉద్దేశంతో దేశంలోనే మొట్ట మొదటి సారిగా హైదరాబాదులో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేసింది తెలుగుదేశం పార్టీనే. కాకి మాధవరావును ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నియమించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అంతటి కీలక పదవి ఇచ్చింది తెలుగుదేశంపార్టీనే. మాదిగలకు అత్యున్నత పదవులిచ్చి రాజకీయంగా ప్రోత్సహించింది. కావతి ప్రతిభాభారతిని ఉమ్మడి రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గా నియమించింది. అనేకమందికి రాజకీయ పదవులిచ్చి ప్రోత్సహించింది. మొట్టమొదటిసారిగా డప్పు కళాకారులకు, చెప్పులు కుట్టుకుని జీవనం సాగించేవారికి పెన్షన్ సదుపాయం కల్పించింది. ప్రముఖ కవి గుర్రం జాషువా సంకలనాన్ని భవిష్యత్ తరాలకు అందించేలా అప్పటి టీడీపీ ప్రభుత్వం చర్యలు తీసుకుంది. కులాంతర వివాహాలను ప్రోత్సహించింది. అంటరానితనాన్ని నిర్మూలించి సహపంక్తి భోజనాలతో అందరూ కలిసి జీవించేలా సమాజంలో సామరస్యపూర్వక వాతావరణం కల్పించింది. జీవో నెం. 32ను జారీ చేసి మాదిగలకు సమన్యాయం చేసింది.

చైతన్యరథం

# బద్వేలులో జన సంద్రంగా మారిన యువగళం

**దారిపొడవునా యువనేతకు అపూర్వ స్వాగతం ◆ బద్వేలులో బహిరంగసభకు పోటెత్తిన జనసందోహం**

**నేడు ఉమ్మడి నెల్లూరు జిల్లాలోకి ప్రవేశించనున్న పాదయాత్ర**



బద్వేలు: యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు బద్వేలులో జనం పోటెత్తారు. 124వరోజు యువగళం పాదయాత్ర బద్వేలు విద్యానగర్ నుంచి ప్రారంభమైంది. దారిపొడవునా జనం రోడ్లవెంట నిలబడి యువనేతకు అభివాదం చేస్తూ స్వాగతించారు. మహిళలు, యువకులు, వృద్ధులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు యువనేతకు ఘనస్వాగతం పలికారు. భారీ గజమాలలతో యువనేతను సత్కరించి, బాణాసంచా, డప్పుల శబ్ధాలతో బద్వేలు పట్టణాన్ని హోరెత్తించారు. వివిధ వర్గాల ప్రజలు యువనేతకు ఎదురేగి తాము ఎదుర్కొంటున్న సమస్యలను చెప్పాకరు. ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న భవనాల పైకి ఎక్కి లోకేష్ కి అభివాదం చేశారు. అందరినీ ఆప్యాయంగా పలకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కరెంట్ బిల్లులు విపరీతంగా పెంచేశారని, మే నెల బిల్లులు చూసి షాక్ తిన్నామని మహిళలు ఆవేదన చెందారు. ఫ్యాన్ పర్మినెంట్ గా స్విచ్ ఆఫ్ చేసి సైకిల్ పాలన తెచ్చుకుంటేనే కరెంటు చార్జీల భారం తగ్గుతుందని చెప్పారు. తనని కలవడానికి వచ్చిన వారందరితో లోకేష్ ఫోటోలు దిగారు. బద్వేలు ఆర్టీసి బస్టాండు వద్ద నిర్వహించిన బహిరంగసభకు కనీవినీ ఎరుగని రీతిలో స్పందన లభించింది. బస్టాండ్ కూడలి నుండి సిద్ధవటం రోడ్, పోరుమామిళ్ల రోడ్, నెల్లూరు రోడ్లను ముంచెత్తిన రోడ్లన్నీ జనప్రవాహాన్ని తలపించాయి. ఎటు చూసినా రెండు కిలోమీటర్ల మేర ప్రజలు బారులు తీరారు. పాద యాత్ర దారిలో బద్వేలు పట్టణ ప్రముఖులు, ఎస్సీలు, రైతులు వివిధ గ్రామాల ప్రజలు యువనేతను కలిసి తాము ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రం సమర్పిం చారు. 124వరోజున యువనేత లోకేష్ 15 కి.మీ. దూరం పాదయాత్ర చేశారు. ఇప్పటివరకు యువగళం పాదయాత్ర 1584.1 కి.మీ. మేర పూర్తయింది. ఇదిలావుండగా 124రోజులపాటు రాయల సీమలో హోరెత్తించిన యువగళం పాదయాత్ర మంగళవారం నాడు ఉమ్మడి నెల్లూరు జిల్లాలోకి ప్రవేశించనుంది.














## యువనేతకు సమస్యల మొర!

### స్థలం ఆక్రమణకు వైసీపీ నేతలు దాడి చేశారు

నా భర్త పదిహేనేళ్ల క్రితం చనిపోయారు. అప్పటి నుండి నేను పాడిని పెట్టుకుని కుటుంబాన్ని పోషించుకుంటున్నా. నా ఇంటికి పక్కనే స్థలం ఉంది. దానితో పాటు నా స్థలాన్ని కూడా కబ్జా చేయాలని వైసీపీ నేతలు కుట్ర పన్నారు. రెండు నెలల క్రితం పట్టపగలే ఎవరూ లేని సమయంలో సుమారు 150 మంది వైసీపీ నేతలు నా ఇంటిపై దాడి చేసి, ఇంట్లో సామాన్లన్నీ బయట పడేసి బీభత్సం సృష్టించారు. ఇళ్లు ఖాళీ చేసి పోకపోతే చంపేస్తామని బెదిరించారు. దీంతో పోలీసులను ఆశ్రయించా. అయినా వైసీపీ నేతలు నన్ను ఇప్పటికీ ఇబ్బందులు పెడుతూనే ఉన్నారు. పాలతో వచ్చిన డబ్బులతోనే ఇద్దరు పిల్లలను చదివిస్తున్నా.

- బాలాకుల లక్ష్మీదేవి, బద్వేలు

### పెన్షన్ తీసేశారు

నాకు వికలాంగుడి కింద పెన్షన్ వస్తోంది. మూడున్నరేళ్ల క్రితం పెన్షన్ తీసేశారు. సచివాలయంలో అడిగితే ఆధార్ కార్డు తీసుకు రమ్మన్నారు. నా ఆధార్ కార్డు తిరుపతిలో పోయింది. పెన్షన్ ఇచ్చేటప్పుడు నా ఐడీ నెంబరుతో తంబు వేస్తే మాత్రం నా పేరు వస్తోంది. అయినా ఆధార్ కార్డు చూపిస్తేనే పెన్షన్ ఇస్తామని వాలంటీర్ చెప్పారు. నేను టీడీపీ సానుభూతిపరున్ని. అందుకే నా పెన్షన్ తొలగించారు.

- బి.శంకరయ్య, బద్వేలు

చైతన్యరథం

# నారా లోకేష్ ను కలిసిన పిపి కుంట గ్రామస్తులు

బద్వేలు నియోజకవర్గం పిపి కుంట గ్రామ ప్రజలు యువనేత లోకేష్ ను కలిసి సమస్యలను విన్నవించారు.సోమశిల ప్రాజెక్టు నుంచి బద్వేల్ చెరువును నింపి పరిసర గ్రామాలకు నీరు అందించాలి.మా గ్రామంలోని పొలాలకు లింక్ రోడ్లు వేయించాలి.మా పంచాయతీ పరిధిలో గతంలో 400 ఎకరాలు పరిశ్రమల కోసం కేటాయించారు.ఇక్కడ పరిశ్రమలు నిర్మించి నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలి.మా గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మించాలి.సజ్జలు, వరి, పత్తి పంటలకు మద్దతు ధర కల్పించాలి.మీరు అధికారంలోకి వచ్చాక మా గ్రామ సమస్యలను పరిష్కరించాలి.



లినారా లోకేష్ స్పందిస్తూ...లి

జగన్ అధికారంలోకి వచ్చాక రాయలసీమలో కొత్త ప్రాజెక్టులు లేకపోగా, కనీసం పిల్లకాల్వలు కూడా నిర్మించలేదు.గత టిడిపి ప్రభుత్వ హయాంలో సీమ ప్రాజెక్టుల కోసం రూ.11,700 కోట్లు ఖర్చుచేస్తే ప్రస్తుత ప్రభుత్వం కేవలం 2,700 కోట్లు మాత్రమే ఖర్చుచేసింది.జె-ట్యాక్స్ బాధ భరించలేక 10లక్షల కోట్ల విలువైన పరిశ్రమలు రాష్ట్రం నుంచి తరలిపోయాయి.టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మిషన్ రాయలసీమలో భాగంగా పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తిచేసి, చెరువులకు అనుసంధానించి సాగు, తాగునీటి సమస్య పరిష్కరిస్తాం.గ్రామాల్లో సిమెంటు రోడ్లు, పొలాలకు వెళ్లే లింక్ రోడ్ల నిర్మాణాన్ని పూర్తిచేస్తాం.పిపి కుంటలో గతంలో సేకరించిన భూముల్లో పరిశ్రమలు ఏర్పాటుచేసి, స్థానికులకు ఉద్యోగావకాశాలు కల్పిస్తాం.వ్యవసాయ పెట్టుబడులను తగ్గించి రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తాం.







# 10తలల రావణాసురుడు కూడా జగన్ ముందు దిగదుడుపే

లక్షమందికి పైగా కాంట్రాక్ట్ కార్మికులుంటే, కేవలం 10వేలమందినే రెగ్యులరైజ్ చేయడం ఏమిటి?

ముఖ్యమంత్రి పగటి వేషగాడి కంటే అన్యాయంగా తయారయ్యాడు

4 ఏళ్లలో జగన్ 90శాతంహామీలు నెరవేర్చలేదు...90శాతం దోపిడీ చేశాడు.

2014 జూన్ 1 కిముందు ఐదేళ్లసర్వీస్ పూర్తిచేసుకున్న కాంట్రాక్ట్ ఉద్యోగుల్ని రెగ్యులరైజ్ చేస్తే మిగిలినవారి పరిస్థితి ఏమిటి?

గొట్టుముక్కల రఘురామరాజు (టీ.ఎన్.టీ.యూ.సీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు)



జగన్మోహన్‌రెడ్డి, ఆయన మంత్రివర్గం కాంట్రాక్ట్ కార్మికులకు సంబంధించి ఇటీవల తీసుకున్న నిర్ణయం కొందరికి మోదాన్ని మరికొందరికి ఖేదాన్ని మిగిల్చిందని, 2014 జూన్‌కి ముందు 5ఏళ్లసర్వీస్ పూర్తిచేసుకున్న వారిని మాత్రమే రెగ్యులరైజ్ చేస్తూ మంత్రివర్గంలో తీర్మానించడం, కాంట్రాక్ట్ కార్మికులకు అన్యాయం చేయడమేనని, టీడీపీనేత, టీ.ఎన్.టీ.యూ.సీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు గొట్టుముక్కల రఘురామరాజు స్పష్టంచేశారు. మంగళగిరిలోని పార్టీజాతీయ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. "ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తాను ముఖ్యమంత్రి అయిన వెంటనే రాష్ట్రంలోని కాంట్రాక్ట్ కార్మికులందరినీ రెగ్యులరైజ్ చేస్తానని హామీ ఇచ్చిన జగన్‌రెడ్డి, ఇప్పుడు మాటతప్పాడు. ఏపీలో లక్షమందికిపైగా కాంట్రాక్ట్ కార్మికులుంటే, కేవలం 10,117 మందిని మాత్రమే రెగ్యులరైజ్ చేయడం, దానికి కూడా సవాలక్ష నిబంధనలు పెట్టడం ముమ్మాటికీ దుర్మార్గమే. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు, పాదయాత్ర చేసేటప్పుడు జగన్ ఇచ్చిన హామీలు నమ్మి, అన్నివర్గాలు ఆయన్ని రాముడంతటి వాడని కీర్తించాయి. కానీ 4ఏళ్లపాలన చూశాక 10తలల రావణాసురుడు కూడా జగన్ ముందు దిగదుడుపే అంటున్నారు. ప్రతిపక్షనేత హోదాలో అసెంబ్లీలో ఒక సందర్భంలో జగన్ మాట్లాడుతూ, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ సిబ్బందికి తేడా ఏమిటి.. వారిద్దరిని ఎందుకు ప్రభుత్వం ఒకలా చూడటంలేదని అప్పటిప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మరిప్పుడు ఆయన ముఖ్యమంత్రి అయ్యాక కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ సిబ్బందిని ఎందుకు ఒకేలాచూడటంలేదు? చంద్రబాబుగారు మున్సిపల్ కార్మికుల జీతాన్ని రూ.6,800 నుంచి రూ.17,500లకు పెంచారు. ఆర్టీసీ సిబ్బంది జీతాలుపెంచిన ఘనత టీడీపీప్రభుత్వానిదే. అలానే పారిశుధ్యకార్మికులు, మున్సిపల్ విభాగంలోని కిందిస్థాయి సిబ్బందికి చంద్రబాబుజీతాలు పెంచారు. టీడీపీ ప్రభుత్వంలో పెరిగిన జీతాలు కూడా జగన్ సక్రమంగా చెల్లించడంలేదు. ఈ ప్రభుత్వం వచ్చాక తమకు జీతాలుఎప్పుడొస్తాయో తెలియడంలేదని మున్సిపల్ సిబ్బంది వాపోతున్నారు. రాష్ట్రంలో 2.50లక్షల మంది ఔట్ సోర్సింగ్ సిబ్బందిఉన్నారు. ప్రైవేట్ ఏజెన్సీలద్వారా వారిని దోచుకుంటున్నారని చెప్పిన జగన్ 2020 ఆగస్ట్ లో ఆప్కాస్ అనే సంస్థను ఏర్పాటుచేశాడు. దాంతో ఔట్ సోర్సింగ్ సిబ్బందికి ముఖ్య మంత్రి న్యాయంచేస్తాడని అందరూభావించారు. కానీ 2.50లక్షల సిబ్బంది ఉంటే, కేవలం లక్షమందిని మాత్రమే ఆప్కాస్ పరిధిలో చేర్చారు. వారిజీతాలను కూడాతగ్గించి, అవికూడా సక్రమంగా ఇవ్వకుండా వైసీపీప్రభుత్వం వేధిస్తోంది. కాంట్రాక్ట్ సిబ్బందిని ఔట్ సోర్సింగ్ సిబ్బందిగా మార్చి, వారికి జగన్ తీవ్ర అన్యాయంచేశాడు. ఆప్కాస్ పరిధిలోకి తెచ్చిన సిబ్బంది జీతాన్ని రూ.1,7,500ల నుంచి రూ.15వేలకు తగ్గించాడు. తమకు జరిగిన అన్యాయంపై ప్రశ్నించినవారిని భయపెట్టాడు. ఒక్కోఉద్యోగికి రెండేళ్లపాటు నెలకు రూ.2,500 ఎగ్గొట్టిన జగన్, ఇటీవల వారిజీతం రూ.18వేలు చేసి వారిని ఉద్ధరించినట్టు మాట్లాడాడు.

**కొత్తఉద్యోగాలు ఇవ్వకపోగా ఉన్న ఉద్యోగాలు ఎందుకు తొలగింపా?**

కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ సిబ్బంది సమానమే అన్న జగన్... ముఖ్యమంత్రి అయ్యాక ఎందుకు వారిపై వివక్షచూపుతూ, వారిజీతాల్లో కోతపెట్టాడు? జగన్ ముఖ్యమంత్రి అయ్యాక వేలాదికార్మికులు ఉద్యోగాలు కోల్పోయారు. 2019 మార్చి 31కి ముందు 10, 15ఏళ్ల నుంచి పనిచేస్తూ, 40వేలవరకు జీతం తీసుకుంటున్న కాంట్రాక్ట్ , ఔట్ సోర్సింగ్ సిబ్బందిని ముఖ్యమంత్రి కాగానే జగన్ అన్యాయంగా తొలగించాడు. మహిళా శిశుసంక్షేమ శాఖలోని 350మందిని, స్టేట్ వెల్‌నెస్ విభాగంలోని 600మందిని జగన్ నిర్దాక్షిణ్యంగా ఇంటికి పంపాడు. ఉద్యోగులకు తీరని అన్యాయం చేసిన జగన్, తన సాక్షిపత్రికలో మాత్రం వారిని ఉద్ధరించినట్టు గొప్పలు చెప్పుకుంటున్నాడు. 90శాతంహామీలు నెరవేర్చానంటున్న జగన్ మాటలు పచ్చిఅబద్ధం. 4ఏళ్లలో ఆయనచేసింది 90శాతం హామీల అమలు కాదు, 90శాతం దోపిడీ. ముఖ్యమంత్రి పగటివేషగాడి కంటే అన్యాయంగా తయారయ్యాడు. ఈ ప్రభుత్వానికి ఇంకా 9నెలలు మాత్రమే సమయం ఉంది. తరువాత వచ్చే టీడీపీప్రభుత్వం రాష్ట్రంలోని ఉద్యోగులు, కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ సిబ్బందికి న్యాయం చేసి తీరుతుంది. ఆప్కాస్ విధానంతో ఔట్ సోర్సింగ్ సిబ్బందిని, రెగ్యులరైజేషన్ పేరుతో కాంట్రాక్ట్ సిబ్బందికి తీవ్రఅన్యాయంచేసిన జగన్మోహన్ రెడ్డిని ఇంటి కి పంపేవరకు టీ.ఎన్.టీ.యూ.సీ కార్మికవిభాగం కార్మికులతో కలిసి పోరాడుతుం ది." అని రఘురామరాజు చెప్పారు.

చైతన్యరథం

# ఓటమి భయంతో జగన్‌రెడ్డి దిగజారుడు వ్యాఖ్యాలు

- జగన్ మాట్లాడే ప్రతిమాట, అతనిలోని భయానికి, అభద్రతకు నిదర్శనం
- తనభాష, పద్ధతి మార్చుకోకుంటే భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోంది
- వచ్చేఎన్నికల యుద్ధం నీతిపరుడైన చంద్రబాబుకి, అవినీతి ప్రతిరూపమైన జగన్‌కు మధ్యే
- జగన్‌ను మించిన సైకో, పెత్తందారు ఎవరైనా ఉంటారా?
- జగన్‌పై టీడీపీ ఎమ్మెల్సీ అశోక్‌బాబు ఆగ్రహం



జగన్మోహన్‌రెడ్డి మాటల్లో, ఆయన ముఖంలో భయం కొట్టొచ్చినట్టు కనిపిస్తోందని, విద్యాకానుక కార్యక్రమంలో పల్నాడు జిల్లా కోసూరులో ముఖ్యమంత్రి మాట్లాడిన తీరుచూస్తుంటే, చంద్రబాబునాయుడికి ఆయన భయపడుతున్నట్టు అర్థమైందని టీడీపీ ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు తెలిపారు. మంగళగిరిలోని పార్టీ జాతీయకార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. "జగన్ ప్రతిమాట, అతనిలోని భయానికి, అభద్రతాభావానికి నిదర్శనం. విద్యాకానుక పథకం అనేది కేంద్ర ప్రభుత్వ సాయంతో రాష్ట్రప్రభుత్వం అమలుచే స్తోంది. విద్యార్థులకు ఇచ్చేప్రతివస్తువు తానే ఇస్తున్నట్టు, ప్రభుత్వసొమ్ముతో పత్రి కల్లో భారీప్రకటనలు ఇచ్చిన ముఖ్యమంత్రి, దాని గురించి మాట్లాడకుండా చంద్రబాబుపై విమర్శలు చేయడంఏమిటి? జగన్ ప్రతిమాట అతనిలోని భయానికి, అభద్రతలకు నిదర్శ నం. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండి ఏంచేశాడని జగన్ లాంటి అవినీతిపరుడు అనడం విచిత్రంగాఉంది. చంద్రబాబు గాడిదలు కాశారా అని జగన్ అన్నాడు. అవును జగన్ లాంటి గాడిదల్ని చంద్రబాబు కాశారు అని మేమంటే ముఖ్యమంత్రి తలఎక్కడ పెట్టుకుంటాడు? 4ఏళ్లలో తానేంచేశాడో చెప్పుకోవాల్సిన జగన్, గత ముఖ్యమంత్రులపై విమర్శలు చేయడం అతని కుసంస్కా రానికి నిదర్శనం. తనతండ్రి కూడా ఏమీచేయలేదు.. అలాంటప్పుడు జగన్ ఆయన్ని కూడా గాడిదనే అంటాడా? గాడిదకొడుకు కూడా గాడిదే అవుతాడని మేంఅంటే ముఖ్యమంత్రి, మంత్రులుఏం చెబుతారు?

విదేశీ విద్య పథకం ద్వారా చంద్రబాబు 5,200 మంది విద్యార్థుల్ని విదేశాలకు పంపితే, జగన్ చచ్చీచెడి 213మందినే పంపి సిగ్గులేకుండా గొప్పలు చెప్పుకుంటున్నాడు.

విదేశీ విద్య పథకం కింద చంద్రబాబు 5,200 మందిని విదేశాలకు పంపారు. జగన్ నాలుగేళ్లలో తూతూమంత్రంగా 213మందిని పంపి, గొప్పలు చెప్పుకుంటున్నాడు. కొంగకు పళ్లెంలో అన్నంపెట్టినట్టు,

### పిల్లల ముందు అసభ్యకర భాష వాడటం జగన్ కుసంస్కారానికి నిదర్శనం

పాఠశాలలు ప్రారంభం అవుతున్న సందర్భంగా ముఖ్యమంత్రి విద్యాకానుక పేరుతో అట్టహాసం చేస్తున్నాడు. గతేడాది ఇంతకంటే ఆర్భాటంగా విద్యాకానుక ప్రారంభించి, విద్యార్థులకు పనికిరాని వస్తువుల్ని ప్రభుత్వం కానుకగా ఇచ్చింది. ప్రభుత్వం ఇచ్చిన బ్యాగులు మధ్యలోనే చినిగిపోతే, తల్లిదండ్రులు వారిపిల్లలకు కొత్తవి కొనిచ్చారు. యూనిఫామ్ రంగులుమార్చిన జగన్, దానినాణ్యత ను మాత్రం గాలికి వదిలేశాడు. నాసిరకం యూనిఫామ్ వేసుకున్న విద్యార్థులకు క్లాసు రూముల్లో పగుబాట్లే మిగిలాయి. ప్రభుత్వప్రకటనలు తనపత్రిక సాక్షితోపాటు, ఈనాడు, కూడా ఇస్తున్న ముఖ్యమంత్రి, పనిగట్టుకొని ఆ పత్రికను, దానియాజమాన్యాన్ని ఎందుకు తిడుతున్నాడు? జగన్‌కు దమ్ము, ధైర్యముంటే ఆంధ్రజ్యోతికి ఆపేసి నట్టే, ఈనాడుకి ప్రభుత్వప్రకటనలు ఆపేయాలి. ప్రభుత్వ కార్యక్రమంలో రాజకీయాలు, పిల్లల ముందు అసభ్యకరంగా మాట్లాడటమే తప్పయితే, ముఖ్యమంత్రి మరీ హద్దులు మీరి మాట్లాడాడు.

టాప్ యూనివర్శిటీల్లో సీట్లు వచ్చినవారినే తనప్రభుత్వం విదేశాలకు పంపిస్తుందనే నిబంధనపెట్టాడు. ఏపీలో విద్యాప్రమాణాలు దిగజార్చిన జగన్ నిర్వాకంతో రాష్ట్రం లో చదివే విద్యార్థులకు టాప్ విద్యాసంస్థల్లో సీట్లు వస్తాయా? పాఠశాలలవిలీనంతో దాదాపు 6లక్షల మంది విద్యార్థుల్ని విద్యకు దూరంచేశాడు. నాడు-నేడుపేరుతో విద్యారంగాన్ని నాశనం చేసి, కమీషన్ల కోసం ఉత్తుత్తిపనులు చేయించి, ప్రభుత్వసొమ్ము దిగమిం గాడు. ఇంటర్ ఫలితాలు గడచినపదేళ్లలో ఎప్పుడూ లేనంతగా ఎందుకు దిగజారాయో ముఖ్యమంత్రి సమా ధానం చెప్పాలి. విద్యాప్రమాణాలు తగ్గిపోవడం, 40వేల ఉపాధ్యాయఖాళీలు భర్తీచేయకపోవడం వంటి ముఖ్య మంత్రి చర్యలు విద్యారంగానికి శాపంగా మారాయి.

**మీరంటున్న వెన్నుపోటు బాబాయి గొడ్డలి పోటు లాంటిదేమీ కాదు**

విద్యార్థులముందు ఏంమాట్లాడాలో, ఎలా మాట్లాడాలో కూడా ముఖ్యమంత్రికి తెలియక పోవడం దురదృష్టకరం. చంద్రబాబుది వెన్నుపోటు అయితే నీది గొడ్డలిపోటు జగన్ రెడ్డి. ఆగొడ్డలిపోటు నుంచి బయట పడటానికే బీజేపీ పెద్దల కాళ్లు పట్టుకుంటున్నావు. తెలుగుదేశంపార్టీని నీలాంటి దుర్మార్గుల బారి నుంచి కాపాడారు తప్ప చంద్రబాబు ఎవరికీ ఏపోటు పొడవ లేదు. బాబాయ్ని గొడ్డలి పోటుకి గురిచేసి, అతని భార్యా పిల్లల్ని ఇష్టమొచ్చినట్టుతిడుతూ, సిగ్గు లేకుండా తమ్ముడి ని కాపాడుకోవడానికి ఏకంగా రాష్ట్రాన్నే తాకట్టుపెట్టే దుస్థితికి దిగజారావు. తండ్రి చనిపోగానే శవాన్ని ముందుపెట్టుకొని ముఖ్యమంత్రి పదవికోసం సంతకాలు సేకరించిన నువ్వు కూడా మాట్లాడితే ఎలా జగన్? నిన్నుమించిన సైకో, పెత్తందారు ఎవరూ ఉండరు. ఇప్పటి వరకు నీతాడేపల్లి ప్యాలెస్ ముఖంచూడని నీ పార్టీఎమ్మెల్యేలు చాలామంది ఉన్నారు. పెత్తందారు పదానికి నిజరూపం నువ్వు. అలాంటి నువ్వు చంద్ర బాబుని పెత్తందారు అంటావా? ముఖ్యమంత్రిని ఎమ్మెల్యేలు కలవలేకపోవడం అనేది బహుశా నీపార్టీలోనే సాధ్యమైంది. దేశంలోనే ధనికముఖ్యమంత్రివి అయిననువ్వు పెత్తందారుల గురించి మాట్లా డటం సిగ్గుచేటు. 56ఫెడరేషన్లు పెట్టిన నువ్వు కులాలగురించి, వాటిఉద్ధరణ గురించి మాట్లాడుతున్నావు?

**రూ.2లక్షలకోట్లు ప్రజలకు పంచితే, 10లక్షలకోట్ల అప్పుఎందుకు అయ్యింది?**

4 ఏళ్లలో నువ్వు ఏదైనా ఒక్కపథకం కొత్తగా పెట్టావా జగన్ రెడ్డి? చంద్రబాబుగారు విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజులసొమ్ముని నేరుగా కళాశాలలకు చెల్లించారు. నువ్వువచ్చాక దాన్ని తల్లులకు ఇస్తున్నావు. దాంతో చాలామంది విద్యార్థుల భవిష్యత్ అగమ్యగోచరంగా మారింది. అలానే పాఠశాలవిద్యార్థులకు గతప్రభు త్వంకూడా యూనిఫామ్, పుస్తకాలు, బ్యాగులు అందించింది. చంద్రబాబు ప్రభుత్వం ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్నభోజనం పథకం అమలుచేస్తే, నువ్వు రాగానే దాన్నితీసేశావు. అన్నాక్యాంటీన్లు ఎత్తేశావు. దళితులు, బీసీలు, మైనారిటీలకు చంద్రబాబు ప్రత్యేకంగా అమలుచేసిన పథకాల్ని నిర్దాక్షిణ్యంగా తొలగించావు. నువ్వు వచ్చికొత్త గాచేసింది ఏమిటయ్యా అంటే అన్నిపథకాలకు పేర్లుమార్చి నీపేరుపెట్టుకోవడం. ఈనాడు సంస్థను, యాజమాన్యాన్ని తిడుతూనే ఈనాడుని తిడుతున్నావు. రూ.2లక్షలకోట్లను డీ.బీ.టీవిధానంలో ప్రజలకు ఇచ్చానంటున్నావు.. మరి 10లక్షలకోట్ల అప్పు ఎందుకుఅయ్యింది. మిగిలిన సొమ్మంతా నీ తాడేపల్లి ఖజానాకు తరలించావా?

**వచ్చేఎన్నికలయుద్ధం పేదలకు పెత్తందార్లకు మధ్యకాదు.. నీతికి అవినీతికి మధ్య**

వచ్చేఎన్నికల్లో జరిగే యుద్ధం పేదలకు పెత్తందార్లకుమధ్యకాదు జగన్ రెడ్డి. నీతికి అవినీతికి మధ్య. నీతిపరుడైన చంద్రబాబు, అవినీతికి ప్రతిరూప మైన నీతో తలపడుతున్నారని తెలుసుకో. జగన్ తీసుకొచ్చే ప్రతిస్కీమ్‌లో స్కామ్ ఉంటుంది. స్కామ్ ... జగన్ కవలపిల్లలు. డీ.బీ.టీ విధానంలో జగన్ 10 లక్షల కోట్లు ప్రజలకుపంచినా వచ్చేఎన్నికల్లో గెలవడు. 2024లోచంద్రబాబు ముఖ్యమంత్రి అయినవెంటనే జగన్, అతనిప్రభుత్వ అవినీతిలెక్కలు తేలుస్తారు. దుష్ట చతుష్టయం అని ఈనాడుని దూషిస్తున్న జగన్‌కు దమ్ము, ధైర్యముంటే, ఆ పత్రికకు ప్రభుత్వప్రకటనలు ఆపేయాలి. మాటతప్పను మడమతిప్పను అన్న జగన్, ఉద్యోగులవిషయంలో ఎందుకుమాటతప్పాడు? ఉద్యోగు ల హామీల అమల్లో ఆరు సార్లు మడమతిప్పాడు. ప్రజా స్వామ్యంలో నిబంధనఉండబట్టి ముఖ్యమంత్రిగా జగన్ కొనసాగుతున్నాడుగానీ, కాల్ బ్యాక్ సదుపాయం ఉం డుంటే, ప్రజలు జగన్ ముఖ్యమంత్రిపీఠం నుంచి దిగి పోయి ఇప్పటికే మూడేళ్లు అయ్యిఉండేది. వచ్చే ఎన్నిక ల్లో ఏపీప్రజలు జగన్ ను, అతనిపార్టీని బంగాళాఖాతం లో కలపడాని కి సిద్ధంగా ఉన్నారు. ముఖ్యమంత్రి తన భాష, ప్రవర్తన మార్చుకోకుంటే, భారీమూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది.

### అవసరానికి వాడుకొని తల్లిని, చెల్లిని గెంటేసిన చరిత్ర జగన్ ది

నీ చరిత్ర ఏమిటో మర్చిపోయి నువ్వు చంద్రబాబు ని విమర్శిస్తే ఎలా జగన్ రెడ్డి? వాడుకున్నంతకాలం వాడు కొని, అవసరంతీరాక తల్లిని, చెల్లిని ఇంటి నుంచి వెళ్ల గొట్టిన చరిత్రనీది. నీదుష్టరాజకీయాలకు అడ్డువస్తున్నా డని తండ్రితర్వాత తండ్రి అయిన బాబాయ్‌ని అధికారం కోసం చంపించిన నీచచరిత్ర నీది? అవినీతి కేసులతో జైలుకు వెళ్లివచ్చిన చరిత్ర నీది. ఇప్పటికీ కోర్టుకేసుల్లో విచారణకు హాజరవుతు న్న చరిత్ర నీది.నా వెంట్రుక కూడా పీకలేరు అంటున్న జగన్, నాలుగేళ్లు ముఖ్య మంత్రిగా ఉండి చంద్రబాబు ని ఏంపీకాడు? ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నోటికొచ్చిన ట్టు విమర్శలుచేసి, చివరకు ముఖ్యమంత్రి అయ్యాక ఆయన వెంట్రుకకూడా పీకలేకపోయాడుగా!

**విలేకరులు అడిగిన ప్రశ్నలకు అశోక్‌బాబు సమాధానాలు..**

బీజేపీ అంటే భయంలేకపోతే, జగన్ తనపార్టీ ఎంపీలతో పార్లమెంట్ లో ప్రత్యేకహెూదాకోసం ఎందుకు నిరసనవ్యక్తం చేయించడు? రాష్ట్రానికి ఇవ్వాల్సిన వాటిపై కేం ద్రాన్ని ఎందుకు నిలదీయడు? ఢిల్లీవెళ్లి అక్కడిపెద్దలతో జరిపేమంతనాల్ని మీడి యా వారికిఎందుకు చెప్పడు? హడావుడిగా ఢిల్లీవెళ్లడం, తనపనులు చక్కబెట్టు కోవడం, మరలా ఎవరికీతెలియకుండా తాడేపల్లికి చేరడం.. ఈ నాలుగేళ్లలో జగన్ చేసింది ఇదేగా? జగన్ కు అతనిపార్టీఎంపీలకు నిజంగా ధైర్యముంటే ప్రత్యేకహెూదాపైఢిల్లీలో మాట్లాడాలి. విశాఖరైల్వేజోన్ ని ప్రైవేటీకరిస్తుంటే, ఎందుకు నోరెత్తడం లేదు? చంద్రబాబు ప్రజలకోసం ప్రకటించినపథకాలు పులిహోరో, బిర్యానీనే గాడి దలు కాసే జగన్ కు ఏంతెలుస్తుంది? జగన్ ఒక్కడే విద్యార్థులకు యూనిఫామ్, బ్యాగులు, పుస్తకాలు ఇచ్చాడా? ఆయనొచ్చాకే పిల్లలకు చదువులు పరిచయ మయ్యాయా? చంద్రబాబు ముందా.. జగన్ ముందా? ఎవరిపథకాలు ఎవరు కాపీ కొట్టారు. కేంద్రప్రభుత్వంఇచ్చేసొమ్ముని ప్రజలకు ఇవ్వడం జగన్ కాపీ కొట్ట డంకాదా? సందర్భం, మాట్లాడేవిధానం తెలియకుండా భయంతో, మేకపోతుగాం భీర్యంతో నేడు క్రోసూరులో మాట్లాడిన ముఖ్యమంత్రి ప్రజలకుఅడ్డంగా దొరికిపోయాడు." అని అశోక్ బాబు ఎద్దేవాచేశారు.

# పోలవరాన్ని పాడుపెడుతున్నపాపం జగన్‌దే!

స్వాతంత్ర్యం వచ్చిన ఎన్నో ఏళ్ల తరువాత కూడా కాగితాలకే,మాటలకే పరిమితం అయిన పోలవరం 2014 తరువాత నే నిజరూపదాల్చి ప్రజల కళ్ళముందు ఆవిష్కృతం అయింది. నవ్యాంధ్రకి జీవనాడి పోలవరాన్ని ఎట్టి పరిస్థితుల్లోను ఒక నిర్దిష్ట సమయానికి పూర్తి చేయాలనే పవిత్ర సంకల్పంతో ఎన్నోసవాళ్లను ఎదుర్కొంటూ ప్రాజెక్టు పనులు శరవేగంగా కొనసాగించింది గత తెలుగుదేశం ప్రభుత్వం.2015 జనవరి వరకు తట్ట మట్టి తీయని చోట, బొచ్చెడు కాంక్రీట్ వేయని చోట 2019 మార్చినాటికి ప్రాజెక్టు పనులు 72 శాతం పూర్తి చేసింది గత ప్రభుత్వం. ప్రాజెక్టులో మూడోవంతుకు పైగా 72 శాతం పూర్తి అయి రేడియల్ గేట్లు బిగింపుకు చేరుకున్నది ప్రాజెక్టు. దేశం లో కేంద్రం ప్రకటించిన 16 జాతీయ ప్రాజెక్టులలో శరవేగంగా నిర్మాణం జరిగి 72 శాతం పనులు పూర్తి అయిన ప్రాజెక్టులలో పోలవరం ఒక్కటే.రైతుల బంగారు భవితకు బాటలు వేసే ఈ బహుళార్ధక సాధక ప్రాజెక్టును ఎంత తక్కువ సమయంలో పూర్తి చెయ్యగలిగితే రాష్ట్రానికి అంత మేలు జరుగుతుందని భావించి ప్రాజెక్టు పనులు ఎప్పటి కప్పుడు సమీక్షిస్తూ 71 సార్లు వర్చువల్ సమీక్షలు .26 సార్లు ఫీల్డ్ విజిట్స్ చేసి ఎక్కడ ఎటువంటి ఆటంకాలు లేకుండా పోలవరం సాకారం దిశగా పనులు పరుగులు పెట్టించారు చంద్రబాబు .పోలవరం ఆవిష్కారం దిశగా ఉరకలు వేసింది.కానీ 2019 ఎన్నికల్లో తెలుగుదేశం ఓడిపోయి అధికారం అసమర్థులు,అయోగ్యులకు దక్కడంతో పోలవరం మళ్ళీ బలి పీటమేక్కింది.13 జిల్లాల రైతాంగానికి వరప్రదాయిని అయిన బహుళార్ధక సాధక పోలవరం ప్రాజెక్టును ఒక బ్యారేజిగా, ఎత్తిపోతల పథకంగా మార్చబోతున్నది జగన్ రెడ్డి ప్రభుత్వం.పోలవరం ప్రాజెక్టు ప్రయోజనాలు అపారం.అత్యంత ప్రాధాన్యత కలిగిన పోలవరం ప్రాజెక్టు ఎత్తును 150 అడుగుల నుండి 135 అడుగులకు అంటే 45.72 మీటర్ల నుండి 41.15 మీటర్లకు తగ్గించడం ద్వారా అపార ప్రయోజనాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తూట్లు పొడుస్తున్నాయి.ఈ నిర్ణయం ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆశలను ఆవిరి చేసింది .ఈ చర్య ద్వారా అయిదు కోట్ల ప్రజలకు ద్రోహం చేస్తున్నారు.ఈ మోసపూరిత చర్యలను ప్రజలు అర్థం చేసుకొని ప్రతిఘటించాల్సిన అవసరం వున్నది. పోలవరం ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్ ప్రజల జీవనాడి. ప్రత్యక్షంగా, పరోక్షంగా రాష్ట్రంలోని 26 జిల్లాలకు ఉపయోగపడే ప్రాజెక్టు.7 లక్షల 20 వేల ఎకరాలకు సాగునీరు. 40 లక్షల మందికి పైగా తాగునీరు, విశాఖ పట్నానికి చెందిన వివిధ పరిశ్రమలకు నీరు అందించడం జరుగుతుంది. 960 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కానున్నది. గోదావరి, కృష్ణా నదులను అనుసంధానం చెయ్యడం ద్వారా యావత్ రాష్ట్ర ప్రజలకు మేలు జరుగుతుంది. కృష్ణా, గోదావరి జిల్లాల్లోని సాగును క్రమబద్ధీకరించడం, నిత్యం కరువు కాటకాలకు గురయ్యే వెనకబడిన రాయలసీమ, ప్రకాశం జిల్లాలకు చెందిన ప్రాజెక్టులకు నికర జలాలు అందించటానికి ఆధారమౌతుంది.ఇన్ని ప్రయోజనాలు చేకూర్చే ఇంతటి ప్రాజెక్టు బహుళార్ధ సాధక ప్రాజెక్టు బ్యారేజిగా మార్చబోతున్నాయి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు. 2014లో రాష్ట్ర విభజన చట్టం ప్రకారం పార్లమెంటు సాక్షిగా ఈ ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించి కేంద్రం 90%, రాష్ట్రం 10% ఖర్చు భరించాలని నిర్ణయించడం జరిగింది. తర్వాత పోలవరం ప్రాజెక్టుకు ఎటువంటి అడ్డంకులు లేకుండా ఉండటానికి మాజీ సీయం చంద్రబాబు కేంద్రం పై వత్తిడి తెచ్చి తెలంగాణాకు చెందిన 7మండలాలను ఆంధ్రప్రదేశ్‌లో విలీనం చేయించడం జరిగింది. ఈ 7 ముంపు మండలాల సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత రాష్ట్రప్రభుత్వంపై ఉన్నది. ఈ మండలాల్లో 2 లక్షల ఎకరాలకు పైగా పంట భూములు నీట మునుగు తున్నాయి. 2 లక్షలకు పైగా కుటుంబాలవారిని వేరేచోటకు తరలించాల్సిన అవసరం వుంది. 2010-11 సంవత్సరాల వ్యయ అంచనాల ప్రకారం పోలవరం ప్రాజెక్టు వ్యయం 16 వేల కోట్లుగా అంచనా వేశారు 2013-14 నాటికి 33 వేల కోట్లకు పెరగగా ఇప్పుడది 56 వేల కోట్లకు చేరింది. దీనిని కేంద్రానికి చెందిన డి.పి.ఆర్. ఆమోదించడం జరిగింది. రాష్ట్రప్రభుత్వం 5,600 కోట్లు ఖర్చు పెట్టినందువల్ల ఇకనుండి అయ్యే మొత్తం ఖర్చును నూటికి నూరుశాతం కేంద్రమే భరిస్తుందని నరేంద్రమోదీ ప్రభుత్వం ప్రకటించింది.ఇప్పుడు నరేంద్ర మోదీ ప్రభుత్వం అనేక కొర్రీలు మీద .కొర్రీలు వేస్తున్నది. విద్యుత్ ప్రాజెక్టుకు అయ్యే ఖర్చును భరించలేమంటున్నారు. నిర్వాసితుల ఖర్చు మినహాయిస్తున్నారు. ప్రాజెక్టు వ్యయం 56 వేల కోట్ల నుండి 30 వేల కోట్లకు కుదించడం జరిగింది. ఇప్పుడు ఏకంగా ఎత్తును 45.72 మీటర్ల నుండి 41.15మీటర్లకు తగ్గిం స్తాం అంటున్నారు. దానివల్ల ప్రాజెక్టు నిల్వ సామర్థ్యం 190 టియంసిల నుండి 80 టియంసిలకు పరిమితం చేసి 41.15 మీటర్ల లోపు మునిగే ప్రాంతాలలో వున్న నిర్వాసితులకు మాత్రమే చెల్లిస్తామంటున్నారు.ఈ విషయంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తోడు దొంగలుగా వ్యవహరిస్తూ రాష్ట్ర ప్రజల ఆశలను అడియాసలు చేస్తున్నారు. పోలవరం ప్రాజెక్టు వ్యయాన్ని భారీగా పెంచేసింది జగన్ ప్రభుత్వం. 2019లో 1,771.44 కోట్లతో పూర్తి చేయాల్సిన ప్రాజెక్టును రెండేళ్ల వరకు పూర్తి చేయకపోవడ ంతో. వరదలకు కట్టడాలకు భారీ నష్టం వాటిల్లడంతో అదనపు పనులతో కలిపి రూ.7,192.02 కోట్లకు చేరింది. ఇప్పుడు డయాఫ్రం వాల్ మరమ్మతుకు రూ.1,516 కోట్లు ఇసుకతో పూడ్చడానికి రూ.400 కోట్ల ఖర్చుతో మొత్తం అంచనా వ్యయం ఏకంగా రూ.9,108 కోట్లకు చేరింది. రివర్స్ టెండర్స్ తో డబ్బులు మిగిల్చామని గప్పాలు కొట్టి చెప్పుకొన్న మొత్తం రూ.233 కోట్లు మాత్రమే. కానీ రూ.1,771.44 కోట్ల పనుల వ్యయం మాత్రం ఏకంగా 9,108 కోట్లకు పెరిగింది ఇప్పుడు జగన్ ప్రభుత్వం ఏం సమాదానం చెబుతుంది ? వ్యయాన్ని పెంచుకొంటూ పోతున్నారు. కానీ ప్రాజెక్టులో నీటి నిల్వ సామర్థ్యాన్నిమాత్రం అంతకంటే భారీగా తగ్గించి 41.15 మీటర్ల ఎత్తుకే ప్రాజెక్టును పరిమితం చేస్తున్నారు.దీనికి తొలిదశ,మలి దశ అని పేర్లు పెట్టి ప్రజలను మభ్యపెడుతున్నారు. 194.60 టీఎంసీల పూర్తి సామర్థ్యంతో 45.72 మీటర్ల ఎత్తున ప్రాజెక్టును పూర్తి చేస్తామని చెప్పడంలేదు. కేంద్రం కూడా 45.72 మీటర్ల కాంటూరు ప్రస్తావన లేకుండా, కేవలం 41.15 మీటర్ల కాంటూరులో పనులు, భూసేకరణ, సహాయ పునరావాసానికి రూ.12,911.13 కోట్లు ఖర్చవుతుందంటూ.ఆ మొత్తానికే కేంద్ర కేబినెట్ ఆమోదం పొందేందుకే కేంద్ర జలశక్తి శాఖ మొగ్గు చూపడం దురదృష్ట కరం. 45.72 మీటర్ల ఎత్తున 194.60 టీంఎంసీల పూర్తి సామర్థ్యంలో ప్రాజెక్టు నిర్మించేందుకు అంచనాలను ఆమోదించుకునేందుకు× జగన్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం పై వత్తిడి చెయ్యలేక పోవడం అంటే పోలవరం ప్రాజెక్టు అపార ప్రయోజనాలను బలి పెట్టడమే .తొలి దశ అంటూ రూ.12,911.13 కోట్ల తో ఒక బ్యారేజి నిర్మించి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసామని ప్రారంభోత్సవం చేసేసి 2024 ఎన్నికల్లో ప్రచారం చేసుకోని రాజకీయ లబ్ది పొందాలన్న దురాలోచన చేస్తున్నది జగన్ ప్రభుత్వం. కేంద్ర ప్రభుత్వం పోలవరానికి అయ్యే మొత్తం ఖర్చు రూ 55 వేల కోట్లు ఇవ్వమని,2013- 14 అంచనాలకే కట్టుబడి వుంటామని,పోలవరానికి రూ 20,398 కోట్లకు మించి ఇవ్వలేమని కేంద్రం తేల్చి చెప్పిన నేపథ్యంలో ప్రాజెక్టు ఎత్తు తగ్గించే పాపానికి ఒడి గట్టారు జగన్ రెడ్డి. 31 మంది ఎంపీలు వుండి కేంద్రం పై వత్తిడి తెచ్చి నిధులు సాధించలేక సీబీఐ కేసుల కోసం కేంద్రానికి సాగిల పడి ప్రాజెక్టు ఎత్తు 41.15 మీటర్లకు ఎత్తు తగ్గించేందుకు సిద్ధపడటం సిగ్గు చేటు.నిర్వాసితులకు సహాయ,పునరావాస వ్యయాన్ని తగ్గించేందుకు వీలుగా ప్రాజెక్టు ఎత్తునే తగ్గించి రాష్ట్రప్రయోజనాలు పణంగా పెడుతున్నారు.13 జిల్లాలను స్వర్గతుల్యం చేసే,ప్రతి గ్రామాన్ని పచ్చగా మార్చే,ప్రతి పౌరుడికి ఆర్థిక భద్రత కల్పించే పోలవరాన్నిపాడు బెడుతున్నది జగన్ ప్రభుత్వం .చేతకాని తనంతో అయిదు కోట్ల ప్రజలకు ద్రోహం చేస్తున్నజగన్ ప్రభుత్వం మోసపూరిత చర్యలను ప్రజలు అర్థం చేసుకొని ప్రతిఘటించాల్సిన అత్యవసరం ఏర్పడింది.



నీరుకొండ ప్రసాద్

# రాష్ట్ర ద్రోహి జగన్ అయితే.. రాష్ట్ర సంక్షేమ రథ సారధి చంద్రబాబు

– టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రణవ్ గోపాల్ –

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి విద్యారంగాన్ని సర్వనాశనం చేశారని టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రణవ్ గోపాల్ మండిపడ్డారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. విద్యారంగంపై బహిరంగ చర్చకు వచ్చే దమ్ము సీఎంకు ఉందా?.. ఉంటే చర్చకు రావాలన్నారు. 'నాడు-నేడు' పనుల్లో కమీషన్లకు కక్కుర్తిపడి పేదపిల్లలకు విద్యను దూరం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం పిల్లలు తప్ప, పేదవాళ్లు విదేశాలకు వెళ్లకూడదనేది జగన్ ఉద్దేశమని, అందుకే విదేశీవిద్యను రద్దు చేశారని పేర్కొన్నారు. రాష్ట్రంలో టెక్నాలజీ కొత్తపుంతలు తొక్కిందంటే దానికి కారణం చంద్రబాబు నాయుడేనని ప్రణవ్ గోపాల్ స్పష్టం చేశారు. జగన్‌కు, తన ప్యాలెస్ పెంపుడు కుక్కలకు చంద్రబాబు పేరు తలచే అర్హత లేదన్న విషయం గుర్తుపెట్టుకోవాలన్నారు. పసిపిల్లలకు కానుకలు ఇచ్చే అంశాన్ని కూడా రాజకీయం చేయడం ఆయనలోని దిగజారుడు రాజకీయాలకు నిలువుటద్దమన్నారు. సీఎం జగన్‌కు ఓటమి భయం పట్టుకుందని, అందుకే సందర్భం కాని చోట రాజకీయాలు మాట్లాడుతున్నారని అన్నారు. కేంద్రం ఇచ్చిన రూ.5 లక్షల కోట్లు వైసీపీ దొంగల ముఠా తమ జేబుల్లో దాచుకున్నారని కేంద్రమంత్రి అమిత్ షా బహిరంగంగా చెప్పారన్నారు. రాష్ట్ర ద్రోహి జగన్ అయితే.. రాష్ట్ర సంక్షేమ రథ సారథి చంద్రబాబు అని ప్రణవ్ గోపాల్ వ్యాఖ్యానించారు.



చైతన్యరథం

# నడమంత్రపు సిరితో కనకపు సింహాసనం ఎక్కిన జగన్... పేదల పక్షపాతా?

- కోట్లాది రూపాయల అవినీతి సొమ్ముతో కన్ను, మిన్నూ కానకుండా విర్రవీగుతున్న జగన్ అండ్ కో
- రూ.2 లకే కిలో బియ్యం ఇచ్చి పేదవాడి ఆకలి తీర్చిన ఘనత టీడీపీదే
- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య



"రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తన అధికారం చేజారిపోతుందన్న నిజాన్ని గ్రహించి నిరాశ, నిస్పృహాలతో సమయ సంధర్భాలు కూడా తెలియకుండా ఎన్నికల ప్రచారం చేస్తున్నాడు. సోమవారం పల్నాడు జిల్లా, క్రోసూరులో పాఠశాల విద్యార్థులకు 'కిట్లు' పంపిణీ చేస్తూ.. ఆ చంటిబిడ్డల సభలో ప్రసంగిస్తూ.. రాబోయే ఎన్నికలు "పేదలు-పెత్తందారులకు మధ్య" జరుగుతున్న ఎన్నికలని నొక్కి చెప్పడం హాస్యాస్పదం. ఆయన ఉపన్యాసం వింటున్న ఆ బిడ్డలకు ఓటు కూడా లేదన్న ఇంగిత జ్ఞానం ముఖ్యమంత్రికి లేకపోవడం బాధాకరం. ఎన్ని కుప్పిగంతులు వేసినా అధికారాన్ని నిలబెట్టుకోవాలనే ఆయన ఆశ అడియాశగానే ఉంటుంది తప్పితే, సఫలీకృతం కాదని ముఖ్యమంత్రి గ్రహించాలి" అని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య సూచించారు. విద్యార్థులకు 'కిట్లు' పంపిణీ కార్యక్రమంలో సీఎం జగన్ చేసిన వ్యాఖ్యాలను ఖండించిన రామయ్య... ప్రభుత్వ వైఖరిని పత్రికా ప్రకటనలో తప్పుబట్టారు. 'రాబోయే ఎన్నికలు పేదలకు - పెత్తం దార్లకు మధ్య జరిగే ఎన్నికలే. కానీ, పేదవాడికి కూడు, గుడ్డ, నీడ ఇవ్వాలన్న పవిత్ర ఆశయాలతో పెట్టిన పార్టీ తెలుగుదేశం. తన తండ్రి ముఖ్యమంత్రి పదవి అడ్డుపెట్టుకుని అక్రమ మార్గాన సంపాదించిన కోట్లాది రూపాయల అవినీతి సొమ్మును కాపాడుకోవడానికి పెట్టిన పార్టీ వై.ఎస్.ఆర్.సి.పి. తన తండ్రి ముఖ్యమంత్రి కాక ముందు అంతంత మాత్రంగా ఉన్న ఆయన ఆర్థికస్థితి, తన తండ్రి ముఖ్యమంత్రి కావడంతో అకాశానికి ఎలా అంటింది? ఉండటానికి ఆనాడు సరైన ఇల్లు కూడా లేని ముఖ్యమంత్రికి, ఈనాడు బెంగళూరులో 29 ఎకరాల్లో కట్టిన ఆ రాజప్రసాదం ఎక్కడిది? 64 రూములతో హైదరాబాద్ లోటస్ పాండ్ లో నిర్మించిన బంగ్లా ఎక్కడిది? ఇడుపులపాయ ఎస్టేట్ లో కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి కట్టిన రాజమహల్ ఎక్కడిది? పులివెందులలో కట్టిన మేడ మీకెక్కడిది? ప్రస్తుతం ముఖ్యమంత్రి దంపతులు నివసిస్తున్న తాడేపల్లి రాజకోట ఎక్కడిదని ప్రజల పక్షాన ప్రశ్నిస్తున్నా. ఆనాడు ఏ వ్యాపారం లేని మీరు ఈనాడు భారతదేశంలోనే అత్యంత ధనవంతుడైన ముఖ్యమంత్రిగా ఎలా రూపాంతరం చెందారు? మీ అవినీతి పరంపర ఇలాగే కొనసాగితే రాబోయే రోజుల్లో మీరు అంబానీలను, అదానీలను, టాటాలను కూడా ఆర్థికస్థితిలో వెనక్కు నెడతారనడంలో ఆశ్చర్యం లేదు.

ఆనాడు కాళ్లకు బాటా చెప్పులు వేసిన మీరు, ఈనాడు మీ కాళ్లకు రూ.1.40 లక్షల ఖర్చు చేసే చెప్పులున్నాయంటే మీరెంత ధనికులో కదా!. మీరు త్రాగే మంచినీటి బాటిల్ రూ.4,500 ఖరీదట. అంతటి ధనవంతులా మీరు ముఖ్యమంత్రి గారు.? మీ చేతికి పెట్టిన గడియారం రూ.2 కోట్ల ఖరీదట కదా. అబ్బో మీరు ధనవంతులకే ధనవంతులుగా ఉన్నారు. మరి మీరెలా పేదల పక్షం? నడమంత్రపు సిరితో కనకపు సింహాసనం ఎక్కిన మీరు ఎలా పేదల పక్షం అవుతారు? రూ.2 లకే కిలో బియ్యం ఇచ్చి, పేదవాడి ఆకలి తీర్చిన తెలుగుదేశం పార్టీ పేదల పక్షం. రూ.25 లకే రెండు చేనేత చీరలిచ్చి, దళిత, అట్టడు వర్గాల మహిళల మానసంరక్షణ చేసిన తెలుగుదేశం పేదలపక్షం. ఆ రోజుల్లోనే పేద విద్యార్థులను విదేశాలకు పంపి వారిని ఆర్థికంగా స్థిరపరిచిన పార్టీ తెలుగుదేశం. అందుకే తెలుగుదేశం టిడిపి పేదలపక్షం. కోట్లాది రూపాయల అవినీతిసొమ్ముతో కన్ను, మిన్నూ కానకుండా విర్రవీగుతున్న వైకాపా పార్టీ ధనికపక్షం. మీరన్నది నిజమే ఇది పేదలకు-పెత్తందార్లకు మధ్య జరిగే ఎన్నకల యుద్ధమే. కానీ, అందులో పేదల పక్షం తెలుగుదేశం పార్టీ. ధనికపక్షం మీ వై.ఎస్.ఆర్.సి.పి అని గ్రహించాలి.' అని రామయ్య లేఖలో పేర్కొన్నారు.

# స్మార్ట్ బోర్డు వాడకం తెలియని ముఖ్యమంత్రి

- విద్యార్థుల అవస్థలు పట్టని విద్యాశాఖమంత్రి
- విద్యారంగ సమస్యలు తీర్చలేని ప్రభుత్వం
- మాజీ మంత్రి కె.ఎస్.జవహర్



స్కూళ్లోని స్మార్ట్ క్లాస్ బోర్డును ఎలా ఉపయోగించాలో కూడా తెలియని ముఖ్యమంత్రి, సాంకేతిక పరిజ్ఞానాన్ని తానే తెచ్చినట్లు గొప్పలు చెప్పుకోవడం హాస్యాస్పదం. స్మార్ట్ స్కూల్స్ విధానాన్ని ప్రవేశపెట్టిందే తెలుగుదేశం ప్రభుత్వం. విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలనే లక్ష్యంతో సాంకేతిక పరిజ్ఞానాన్ని చేరువ చేస్తూ అధునాతన పద్ధతుల్లో భోదన అందించడం జరిగింది. అని మాజీమంత్రి కె.ఎస్.జవహర్ వ్యాఖ్యానించారు. విద్యాలయాలను రాజకీయాలకు కేంద్రాలుగా మార్చి విద్యా వ్యవస్థను నాశనం చేసిన ఘనత జగన్‌రెడ్డిదేనని, సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో ముఖ్యమంత్రి గానీ, మంత్రులుగానీ ఒక్క రాత్రి బస చేసే పరిస్థితి ఉందా? అని ప్రశ్నించారు. ఈ మేరకు సోమవారం జవహర్ పత్రికా ప్రకటన విడుదల చేశారు. విద్యార్థులకు కనీస సదుపాయాలు లేక ఇబ్బంది పడుతున్నా.. ముఖ్యమంత్రి ఏనాడైనా స్పందించారా? నాశిరకమైన కిట్లు అందించి, అందులోనూ కమిషన్లు కొట్టేస్తూ.. విద్యా రంగాన్ని ఉద్ధరించినట్లు ప్రచారం చేసుకోవడం జగన్ రెడ్డి వైఖరికి నిదర్శనం. 15వేల పాఠశాలల విలీనంతో పేద విద్యార్థుల్ని చదువులకు దూరం చేశారు. ఏటా డీఎస్సీ హామీని తుంగలో తొక్కారు. జగన్ రెడ్డి పాలనలో చదువులు.. నేతి బీరలో నెయ్యిలా తయారైంది. ఎయిడెడ్ వ్యవస్థను నిర్వీర్యం చేసింది, పీజీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ దూరం చేయడమే జగన్ రెడ్డి సాధించిన విజయాలు. దేశంలోనే అత్యధిక డ్రాపౌట్స్ ఏపీలో ఉండడం వాస్తవం కాదా? గతంలో తెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చిన పథకాలకే పేర్లు మార్చి, లబ్ధిదారుల్ని కుదించిన ఘనత జగన్ రెడ్డిది. టీడీపీ హయాంలో 130కి పైగా పథకాలను అమలు చేస్తే, ఒక్క సంక్షేమ పథకం కూడా అమలు చేయలేదని చెప్పడం జగన్‌రెడ్డి అవగాహనా రాహిత్యానికి, అహంకారానికి నిదర్శనం. రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీ.. తెలుగుదేశంతోనే. అన్నదాత సుఖీభవ, బీసీలకు రక్షణ చట్టం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, మహాశక్తి వంటి పథకాల పట్ల మీ వైఖరేంటి?" అని జవహర్ ప్రశ్నించారు.



# మినీ మేనిఫెస్టో ప్రచారానికి అపూర్వ స్పందన

**నరసరావుపేట మండలం యల్లమంద గ్రామంలో చదలవాడ అరవింద బాబు మేనిఫెస్టో ప్రచార యాత్ర**

నరసరావుపేట మండలం యల్లమంద గ్రామంలో నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ చదలవాడ అరవిందబాబు మేనిఫెస్టో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. మేనిఫెస్టో ప్రచార కార్యక్రమానికి ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించింది. మేనిఫెస్టో ప్రతులతో వచ్చిన అరవిందబాబుకు మహిళలు హారతులతో బ్రహ్మరథం పట్టారు. ఇంటింటికి తెలుగుదేశం, ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అనే నినాదంతో యువకులు బైక్ ర్యాలీతో పసుపు జెండాలు కట్టుకుని తెలుగుదేశం జిందాబాద్, జై చదలవాడ... జై జై చదలవాడ అని నినాదాలు చేస్తూ ర్యాలీగా కథం తొక్కారు. పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి తమ అభిమాన నాయకుని ఘన స్వాగతం పలికారు. ఆయా ప్రాంతాలను పార్టీ జెండాలు, ఫ్లెక్సీతో, పూలవర్షం కురిపించి పసుపు మయం చేశారు. చదలవాడ ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తెలుగుదేశం పాలనలో చేపట్టిన అభివృద్ధి పనులను వివరించి, మళ్లీ తెలుగుదేశంను గెలిపిస్తే అభివృద్ధిని పరుగులు పెట్టిస్తామని సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి పంచుతామని తెలిపారు. ఇంటింటికి తిరుగుతూ ప్రజలు తెలియజేసిన సమస్యలు విని తాము అధికారంలోకి రాగానే వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మేనిఫెస్టో ప్రచారానికి అన్ని వర్గాల ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా చదలవాడ మాట్లాడుతూ తనకు ఒక్క అవకాశం ఇస్తే నరసరావుపేట వైసీపీ అవినీతి అక్రమార్కులను తరిమికొట్టి అభివృద్ధి చేసి ఓటేసిన ప్రజల రుణం తీర్చుకుంటానన్నారు. మీరు ఇచ్చే అవకాశం నరసరావుపేట అభివృద్ధి ప్రస్థానానికి మీరు అందించే సహకారమని ప్రజలకు తెలిపారు. ఇంటింటికి తెలుగుదేశం ప్రతి ఇంటికి సంక్షేమం ఇదే తెలుగు దేశం పార్టీ మేనిఫెస్టోయని, అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లలాగా పాలన సాగించే తెలుగు దేశం పార్టీకి మీరు ఇచ్చే అవకాశం ఆంధ్ర రాష్ట్ర చరిత్రను స్వర్ణ యుగం చేస్తుందన్నారు. రైతు బిడ్డలను ఐటి నిపుణులు చేసిన చంద్రబాబు కావాలో ధన దాహంతో ఐఏఎస్ లను అవినీతిపరులుగా చేసి జైలు పాలు చేసిన జగన్ రెడ్డి కావాలో ఆలోచించుకోవాలని చదలవాడ ప్రజలను కోరారు. ఈ మేనిఫెస్టో ప్రచార కార్యక్రమంలో టీడీపీ నాయకులు వేములపల్లి వెంకట నరసయ్య, మనుకొండ రామకృష్ణ, ముప్పాళ్ల నాగేశ్వరరావు, ఎర్రమను ఆంజనేయులు,మనుకొండ నిరంజన్,కడియాల రామారావు, కొట్ట కిరణ్, పూదోట సునీల్, కుమ్మెత కోటి రెడ్డి, షరీఫ్, కొవ్వూరు బాబు, బాబురావు పాల్గొన్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



ప్రజలంతా చంద్రబాబుకి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారు. రానున్నది తెలుగుదేశం ప్రభుత్వమే. కష్టపడే ప్రతీ కార్యకర్త కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుంది.

- కోళ్ల లలిత కుమారి, మాజీ ఎమ్మెల్యే

# వైసిపి నాలుగేళ్ల పాలనలో పెదకూరపాడులో ఏమి అభివృద్ధి చేశారు?

**- పెదకూరపాడు మాజీ శాసనసభ్యులు కొమ్మాలపాటి శ్రీధర్ -**



వైకాపా నాయకులు విద్యా వ్యవస్థల్ని, డ్వాక్రా సంఘాలని, ఎన్.ఆర్జీ.ఎస్ గ్రూపులను, ప్రయివేటు విద్యాసంస్థలను, ప్రజలను బెదిరించి, భయభ్రాంతులకు గురిచేసి వారిని జగన్ రెడ్డి సభకు తరలించడం దుర్మార్గమని, ప్రజా సౌకర్యాలను గాలికొదిలేసి ప్రభుత్వ, ప్రయివేటు బస్సుల్లో ప్రజలను తరలించారు. దీనివలన పల్నాడులో సామాన్య ప్రజలు ఎంతో ఇబ్బందులకు గురయ్యారని పెదకూరపాడు మాజీ శాసనసభ్యులు కొమ్మాలపాటి శ్రీధర్ ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహానాడు సభకు ప్రభుత్వ, ప్రయివేటు బస్సులకు కూడా అనుమతి ఇవ్వలేదు.. అధికార పార్టీ సభలకు ఇష్టారీతిన బస్సులు తరలించడం చూస్తుంటే అధికార మదంతో ఏమి చేసినా చెల్లుతుందనే ధోరణిలో వ్యవహరిస్తున్నారు. అభివృద్ధి, సంక్షేమం అంటే జగన్ అని శంకరరావు మాట్లాడటం చూస్తుంటే విడ్డూరంగా వుంది. వైసిపి నాలుగేళ్ల పాలనలో పెదకూరపాడులో ఏమి అభివృద్ధి చేసారో చెప్పాలని డిమాండ్ చేసారు. పెదకూరపాడులో ఫ్లై ఓవర్లు, రోడ్లు నిర్మించిన ఘనత తెదేపాకే దక్కుతుందని, మీ పాలనలో శంకుస్థాపనలే తప్ప పూర్తి చేసిన పనులేమీ లేవని ఆరోపించారు. మేనమామనని చెప్పుకునే జగన్ టిడిపి హయాంలో అమలు చేసిన సంక్షేమ పథకాలన్నీ రద్దు చేసాడు. కొన్ని పథకాలకు పేర్లు మార్చారు. అవినీతికి కేర్ ఆఫ్ అడ్రస్ అయిన శంకరరావు అవినీతి గురించి మాట్లాడటం సిగ్గుచేటు.. చంద్రబాబుని మెంటల్ బాబు అని నువ్వు మాట్లాడటం నీ యొక్క కుసంస్కారానికి నిదర్శనం చంద్రబాబు నిన్ను వంకరరావు అని మాట్లాడటంలో అర్థం వుంది. ప్రపంచంలో తెలుగువాడు ఎక్కడ నివసించినా అక్కడ చంద్రబాబు మార్క్ ఉంటుందని వంకరరావు తెలుసుకోవాలన్నారు. సంపద సృష్టించడంలో చంద్రబాబుకు సాటి ఎవరు లేరు. జగన్ రెడ్డి, వైకాపా నాయకులు సంపదను దోచుకోవడమే తప్ప సంపద సృష్టించడం అంటే ఏంటో తెలీదు. పెత్తందార్లు, పేదవాడు అని జగన్ రెడ్డి మాట్లాడటం హాస్యాస్పదం. దేశంలోనే అత్యధిక ధనవంతుల లిస్టులో జగన్ రెడ్డి పేరుందన్నారు. అధికారం ఉందనే అహంకారంతో బెదిరించి, భయపెట్టి మీ యొక్క పబ్బం గడుపుకోవాలంటే ప్రజలు ఓటు అనే ఆయుధంతో మిమ్మల్ని ఏపీలో ఉండకుండా తలిమికొడతారని, గుర్తుపెట్టుకోవాలి హెచ్చరించారు.

# వైసిపి నుండి టిడిపిలోకి భారిగా చేరికలు

**- గురురాజారావు దేశాయ్ అధ్వర్యంలో ఎమ్మిగనూరులో నుండి టిడిపిలోకి వలసలు -**



ఎమ్మిగనూరు పట్టణంలోని మాచాని సోమప్ప మెమోరియల్ హాలు యందు నిర్వహించిన ఎమ్మిగనూరు నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో నందవరం గ్రామానికి చెందిన దేశాయ్ అభిమానులు అధినేత గురురాజారావు దేశాయ్ అధ్వర్యంలో సుమారు 1000 మందితో కలిసి కర్నూలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, ఎమ్మిగనూరు నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు డా॥ బి వి జయనాగేశ్వర రెడ్డి సమక్షంలో టిడిపిలోకి కండువాలను కప్పి ఆహ్వానించారు. ఈసందర్భంగా టీడీపీ పార్టీలోకి చేరిన దేశాయ్ అభిమానులు అధినేత గురురాజారావు దేశాయ్ మాట్లాడుతూ టీడీపీ పార్టీ విధానాలు నచ్చి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహానాడు వేదికగా ప్రకటించిన జనాకర్షక పథకాలకు ఆకర్షితులై టీడీపీ పార్టీలోకి చేరామన్నారు. ప్రతి ఒక్కరూ కష్టపడి టీడీపీని అఖండ మెజారిటీతో గెలిపించుకొని, టీడీపీ పార్టీని అధికారంలోకి తీసుకుని వచ్చి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును మళ్ళీ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడును, ఎమ్మెల్యేగా డాక్టర్ బీవీ జయనాగేశ్వరరెడ్డిని చూడాలన్నదే లక్ష్యంగా పనిచేస్తామని హామి ఇచ్చారు.



## అబ్దుల్ అజీజ్‌ను పరామర్శించిన టిడిపి నాయకులు

అనారోగ్య కారణంగా ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్‌ను ఆయన నివాసంలో నెల్లూరు, ఒంగోలు పార్లమెంట్‌ల కో-ఆర్డినేటర్ బీసీ జనార్ధన్ రెడ్డి, శాసనమండలి సభ్యులు రాం భూపాల్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి దామచర్ల సత్య, పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి, చెంచల్ బాబు యాదవ్‌లు తదితరులు పరామర్శించారు. ఆయన ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకుని తిరిగి ప్రజా క్షేత్రంలోకి రావాలని కోరారు.

## తెనాలి నియోజకవర్గ కొల్లిపర మండలలో రెచ్చిపోయిన వైసిపి నాయకులు

**- అక్రమ మట్టి తవ్వకాలపై ప్రశ్నించిన దళితుడిపై దాడి**



తెనాలి నియోజకవర్గ కొల్లిపర మండలం పిడపర్రు గ్రామంలో అక్రమంగా చెరువులోని మట్టి తవ్వుతున్న కొల్లిపర వైసిపికి చెందిన మండల పార్టీ అధ్యక్షుడు చంద్రారెడ్డి అతని కుమారుడిని గ్రామస్తులు అడ్డుకున్నారు. దీంతో వారు రెచ్చిపోయి తమనే ప్రశ్నిస్తారా? అంటూ దళితుడైన వేమూరి మోహన్రావును చితకబాది.. కాళ్ళు, చేతులు కట్టేసి కార్లో పడేసి తీసుకు వెళ్లే ప్రయత్నం చేశారు. ఈఘటనపై స్పందించిన అక్కడి గ్రామస్తులు వైసీపీ నేతల కారును ఆపి వేమూరి మోహన్‌రావును విడిపించారు. తీవ్ర గాయాలుపాలైన మోహన్‌రావును చికిత్స నిమిత్తం తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఘటన విషయం తెలుసుకున్న టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు హుటాహుటీన తెనాలి ప్రభుత్వ ఆస్పత్రికి చేరుకుని బాధితుడ్ని పరామర్శించారు. జగన్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి దళితులపై దాడులు పెరిగిపోయాయని, ఇలాంటి దాడులను రాష్ట్ర వ్యాప్తంగా విచ్చలవిడిగా జరుగుతున్నాయని, దోషులను అరెస్టు చేసి చట్టపరంగా శిక్షించాలని మాణిక్యరావు డిమాండ్ చేశారు.

# కష్టపడే ప్రతీ కార్యకర్త కుటుంబానికి టిడిపి అండగా ఉంటుంది: కోళ్ల లలిత కుమారి



శృంగవరపుకోట మండలం, ముసిడిపల్లి పంచాయతీ, దొర్లపాలెం గ్రామంలో శృంగవరపుకోట మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు జి.ఎస్.నాయుడు అధ్యక్షతన క్లస్టర్ ఇంఛార్జ్, ఎస్.కోట మండల టీడీపీ పార్టీ ప్రచార కార్యదర్శి ఇందుకూరి శ్రీనురాజు, ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న శృంగవరపుకోట నియోజకవర్గ ఇంఛార్జ్ కోళ్ల లలిత కుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలంతా తెలుగుదేశం పార్టీ హయాంలో మాత్రమే ఆనందంగా ఉన్నారని, ఈ జగన్ చేసిన మోసాలుతో ప్రజల జీవితాలు దుర్బర స్థితికి చేరారని అన్నారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ మినీ మేనిఫెస్టో భవిష్యత్తుకు గ్యారెంటీలో ఉన్న పథకాలు ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కరెంటు చార్జీలు ఒక్క రూపాయి కూడా పెంచింది లేదు. అలాంటిది ఈ సైకో జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటికీ 8 సార్లు విద్యుత్ చార్జీలు పెంచారని ఆరోపించారు. ఏ ఒక్క వర్గాన్ని వదలకుండా అన్ని వర్గాల ప్రజల పతనమే లక్ష్యంగా ఈ వైసిపి ప్రభుత్వ పరిపాలన ఉన్నదని అన్నారు. అభివృద్ధి లేకపోగా సంక్షేమంలో ఒక్క పథకం అమలు కూడా సక్రమంగా లేదని, ప్రజలంతా మరలా చంద్రబాబుకి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. రానున్నది తెలుగుదేశం ప్రభుత్వమే. కాబట్టి కష్టపడే ప్రతీ కార్యకర్త కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందన్నారు.

చైతన్యరథం



https://www.telugudesam.org/

నాలుగేళ్లయినా సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌ను పూర్తి చేయకుండా ఎన్నికలు వస్తున్నాయనే ఉద్దేశంతో ఇప్పుడు హడావుడి చేస్తున్నా జగన్. నాలుగేళ్లుగా మొద్దు నిద్రలో ఉండి గత పది రోజుల నుంది ట్రయిల్స్ పేరుతో హడావుడి

- ప్రత్తిపాటి పుల్లరావు, మాజీ మంత్రి

# నాలుగేళ్లు పూర్తయినా అమృత్ పథకం కింద తాగునీరు ఇవ్వలేదు: ప్రత్తిపాటి

### ఈ ప్రభుత్వాన్ని వదిలించుకోవాలని వైకాపాకు ఓటేసిన ప్రజలే చెబుతున్నారు - సురక్షిత తాగునీటి సరఫరా వైఫల్యంపై మంత్రి రజినికి సెల్ఫీ ఛాలెంజ్



ఓటేసిన ప్రజలను మోసం చేసిన ఏకైక ప్రభుత్వం వైకాపా ప్రభుత్వమేనని మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఎద్దేవా చేశారు. చిలకలూరిపేట 11వ వార్డులోని ఏలూరు డొంకలో పర్యటించిన ప్రత్తిపాటితో స్థానిక మహిళలు, ప్రజలు సమస్యలపై ఏకరువు పెట్టారు. సంక్షేమ పథకాలు సక్రమంగా అందడం లేదని, తాగునీరు సరఫరా చేయడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైనేజీలు నిర్మించట్లేదని, కుళాయిల ఏర్పాటుకు డబ్బులు అడుగుతున్నారని ప్రత్తిపాటి దృష్టికి తీసుకెళ్లారు. ఏ సమస్యపైనా స్పందించే అధికారులు, అధికార పార్టీ నాయకులు కూడా ఎవరూ లేరని స్థానికులు వాపోయారు. వైకాపాకు చెందిన మహిళలు, సానుభూతిపరులే ప్రత్తిపాటికి సమస్యలు చెప్పి వాపోవడం విశేషం. మంత్రి విడదల రజని అందుబాటులో ఉండటం లేదని, ఎప్పుడు ఎక్కడ ఉంటారో కూడా తెలియడం లేదని స్థానికులు ప్రత్తిపాటి దృష్టికి తీసుకెళ్లారు. తమ గోడు వినేనాథుడు లేరంటూ స్థానిక మహిళలు ప్రత్తిపాటి వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. సెల్ఫీ ఛాలెంజ్ కార్యక్రమం కింద 11వ వార్డులోని సమ్మర్ స్టోరేజీ ట్యాంక్‌ను పరిశీలించి ప్రత్తిపాటి సెల్ఫీ ఫొటోలు దిగారు. చిలకలూరిపేట శాశ్వత తాగునీటి పరిష్కారం కోసం అమృత్ పథకం కింద 9, 10, 11, 12, 19 వార్డులకు సురక్షిత నీటిని అందించేందుకు రూ.160 కోట్లతో పేదల నివాస ప్రాంతాల్లో సమ్మర్ స్టోరేజీని ఏర్పాటు చేశామని ప్రత్తిపాటి పేర్కొన్నారు. 12 లక్షల లీటర్ల సామర్థ్యంతో నిర్మించిన సమ్మర్ స్టోరేజ్ అందుబాటులోకి వస్తే 5 వార్డుల్లో ఆడబిడ్డలు ఆనందంగా ఉంటారని ప్రత్తిపాటి తెలిపారు. తెదేపా హయాంలో సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ పనులను దాదాపు పూర్తి చేశామని, కానీ చేతకాని వైకాపా ప్రభుత్వం అందుబాటులోకి తేలేకపోయిందని ప్రత్తిపాటి ఆరోపించారు. నాలుగేళ్లయినా సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌ను పూర్తి చేయకుండా ఎన్నికలు వస్తున్నాయనే ఉద్దేశంతో ఇప్పుడు హడావుడి చేస్తున్నారని చెప్పారు. నాలుగేళ్లుగా మొద్దు నిద్రలో ఉండి గత పది రోజుల నుంచి ట్రయిల్స్ పేరుతో హడావుడి చేస్తున్నారని పేర్కొన్నారు. సమ్మర్ స్టోరేజీ ఏర్పాటు లక్ష్యాన్ని వైకాపా సాకారం చేయలేకపోయిందని అన్నారు. 5 వార్డుల తాగునీటి సమస్యను పరిష్కరించకుండా వైకాపాకు ఓటేసిన వాళ్లను కూడా మోసం చేశారని ప్రత్తిపాటికి స్థానిక మహిళలు తెలిపారు. తాగునీరు రావట్లేదని గడప గడపకు ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి రజిని దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదని మహిళలు ప్రత్తిపాటి దృష్టికి తీసుకెళ్లారు. వైకాపాకు ఓట్లేసిన ప్రజల ప్రయోజనాలను కూడా నెరవేర్చడం లేదని, ప్రజల సమస్యలను పరిష్కరించలేనప్పుడు గడప గడపకు ప్రభుత్వం కార్యక్రమంతో ఉపయోగం ఏంటని ప్రత్తిపాటి ప్రశ్నించారు. నాలుగేళ్లలో వైకాపా చేతికానితనం స్పష్టంగా కనబడుతోందని, ఫ్యాన్‌కు ఓటేసిన వారు కూడా తాగునీరు అందడం లేదని చెప్పే దుస్థితిలో చిలకలూరిపేట ఉందని ప్రత్తిపాటి పేర్కొన్నారు. ఈ ప్రభుత్వాన్ని వదిలించుకోవాలని వైకాపాకు ఓటేసిన ప్రజలే చెబుతున్నారని ప్రత్తిపాటి అన్నారు. రాష్ట్రంలో ఎక్కడాలేని అవినీతి చిలకలూరిపేటలో జరుగుతోందని .... చిలకలూరిపేటను పూర్తిగా దోచేశారని ప్రత్తిపాటి ఆరోపించారు. రాష్ట్రంలో అత్యంత అవినీతి మంత్రి ఎవరంటే రజిని పేరు చెబుతున్నారని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా మౌనాన్ని వీడి మేం పూర్తిచేసిన సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌ను అందుబాటులోకి తేవాలని, లేనియెడలా తప్పుకోవాలని మంత్రి రజినికి సెల్ఫీ ఛాలెంజ్ విసురుతున్నామని ప్రత్తిపాటి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాటి వెంట రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ కరీముల్లా, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ షేక్ సుభాని, పట్టణ ప్రధాన కార్యదర్శి సమద్ ఖాన్, 11వ వార్డు అధ్యక్షుడు కల్లి వీరారెడ్డి, కార్యదర్శి బెజ్జం రవి, షేక్ కమాల్‌బాషా, యూనిట్ ఇన్‌ఛార్జి షేక్ రసూల్, షేక్ అజారుద్దీన్, బూత్ కన్వీనర్ కంపసాటి ప్రతాప్, జరుగుమల్లి చిన్నయ్య, కొండా వీరయ్య, మద్దుమాల రవి, యాలమందలపోతురాజు, సుధాకర్‌రెడ్డి, అరె మల్లి, ఆంటోనీ మాస్టర్, అబ్దుల్లా, జాకీర్, సత్తార్, రజాక్, మాణిక్యరావు, సుభాషిణి, ఖాదీర్, కాసుల, జ్యోతి, హుస్సేన్,అబుహురేరా,యాసిన్, నియోజకవర్గ సమన్వయకర్త సదాశివరావు తదితరులు ఉన్నారు.

# వచ్చే ఎన్నికల్లో జరిగే యుద్ధం పేదలు, పెత్తందార్లకు కాదు.. నీతికి, అవినీతికి

- మన్నవ మోహనకృష్ణ



"రాబోయే ఎన్నికల్లో ఓటమి భయం పట్టుకోవడంతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తన మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తూ బటన్ నొక్కుడు కార్యక్రమాల వేదికగా టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడుపై పదే పదే దిగజారి విమర్శలు చేయడం దుర్మార్గం. ప్రతిపక్షంలో ఉండి చంద్రబాబుపై అవినీతి ఆరోపణలు చేసిన ఇదే జగన్, ముఖ్యమంత్రి అయ్యాక నాలుగేళ్లలో ఏంపీకాడు? జగన్ తండ్రి కూడా చంద్రబాబుపై పసలేని ఆరోపణలుచేసి చివరకు భంగపడ్డాడనే విషయం నిజం కాదా?" అని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నేత మన్నవ మోహనకృష్ణ ప్రశ్నించారు. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తి జగన్ లాంటి గాడిదల్ని కాశారంటే ముఖ్యమంత్రి తలఎక్కడ పెట్టుకుంటాడు? అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి వ్యాఖ్యాలను ఖండిస్తూ సోమవారం గుంటూరులో పత్రికా ప్రకటన విడుదల చేశారు. విద్యా కానుక కార్యక్రమంలో పిల్లల ముందు ముఖ్యమంత్రి మాట్లాడిన భాష నీచాతి నీచమని, అమ్మఒడి జగనే కొత్తగా ఇస్తున్నాడా? అదికూడా ఒక్క సంవత్సరం ఎందుకు ఎగ్గొట్టాడు? అని ప్రశ్నించారు. బైజూస్ పేరుతో రూ.800కోట్లతో విద్యార్థులకు ఇచ్చిన ట్యాబ్‌లు ఏమయ్యాయి? ఆ కంటెంట్ ఫెయిల్ అవ్వడానికి మీ అవినీతి కారణం కాదా? విదేశీ విద్య పథకం కింద చంద్రబాబు 5వేల మందికిపైగా యువతను విదేశాలకు పంపించారు. జగన్ నాలుగేళ్లలో చచ్చిచెడి కేవలం 213మందిని పంపి, టాప్ యూనివర్శిటీల్లో సీట్లువస్తేనే అంటూ మెలికపెట్టాడు. టీడీపీ ప్రభుత్వం విద్యార్థులకు అమలు చేసిన పాఠ్యపుస్తకాలు, బూట్లు, స్కూల్ డ్రస్‌లను అందించే పథకానికి పేరు మార్చి విద్యాకానుక పేరుతో తానేదో కొత్తగా ఇస్తున్నట్లు ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటు. గత ఏడాదిలో 40 శాతం పాఠ్యపుస్తకాలు అందలేదు. నాణ్యత లేని బ్యాగ్‌లు, బూట్లతో అతుకుల బొంతలా విద్యా కానుక పథకం మారిపోయింది. బ్యాగ్‌లు, బూట్లల్లో అవినీతి, బైజూస్‌ని అడ్డం పెట్టుకొని విద్యార్థులకు ఇచ్చే ట్యాబ్‌ల్లోను అవినీతిని పాల్పడ్డారు. అమ్మఒడి నాన్న బుడ్డిగా మర్చారు. పాఠశాల విలీనం పేరుతో 8వేల పాఠశాలల మూసివేసి, 11 లక్షల మంది విద్యార్థులను విద్యకు దూరం చేశారు. గత ఏడాది 3.50 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు దూరం చేశారు. నాడు-నేడుపేరుతో విద్యారంగాన్ని సర్వనాశనం చేసి, కమీషన్లకోసం విద్యావ్యవస్థను దిగజార్చారు. 50,896 టీచర్ పోస్టులు భర్తీ చేయలేదు. ఉపాధ్యాయ నియామకాలు జరిపామని ప్రపంచ బ్యాంకు నుంచి రూ.2వేల కోట్లు తీసుకుంటున్నారు. ఎయిడెడ్ విద్యా వ్యవస్థ నిర్వీర్యం చేయడమేగాక బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ రద్దు చేశారు. హాస్టల్స్‌లో సరైన భోజనం లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. టీడీపీ ప్రభుత్వం ఫీజ్ రీయంబర్స్‌మెంట్ 16 లక్షల మందికి అమలు చేస్తే జగన్‌రెడ్డి పీజీ విద్యార్థులకు ఫీజ్‌రీయంబర్స్ మెంట్ రద్దు చేశారు. 2019లో ప్రజలు నీమాయమాటలు నమ్మి మోసపోయరు. మరోసారి అలా జరగదు. వచ్చే ఎన్నికల్లో మీ ప్రభుత్వానికి కర్రకాల్చి వాత పెట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు.

సంతకవిటి మండలం టిడిపి సీనియర్ నాయకులు మాజీ తూర్పు కాపు కార్పొరేషన్ ఛైర్మన్ కోళ్ల అప్పల నాయుడు మాతృమూర్తి పుణ్యవతి (85) అనారోగ్యంతో మృతి చెందడంతో అంత్యక్రియ కార్యక్రమంలో మాజీ మంత్రి కోండ్రు మురళీమోహన్ పాల్గొని సంతాపం వ్యక్తం చేశారు.



చైతన్యరథం
https://www.telugudesam.org/

టీడీపీ ప్రభుత్వ హయాంలో మొదటి ఏడాది నుండే రోడ్లు వేయడం, కాలువలు తీయడం, చెరువులు తవ్వటం వంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, ప్రస్తుత వైసిపి ప్రభుత్వం దోచుకోవడం దాచుకోవడం తప్ప చేసింది ఏమీ లేదు.

- సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, మాజీ మంత్రి



# కావలిలో టిడిపి పట్టం కట్టడం ఖాయం

**- సోమిరెడ్డి, బీద, మాలేపాటి నాయకులు కార్యకర్తలతో దద్దరిల్లిన ప్రాంగణం -**



కావలి పట్టణ ట్రంకురోడ్డులోని బృందావనం కాలనీ కళ్యాణ మండపం నందు కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో "భవిష్యత్తుకు గ్యారెంటీ" నియోజకవర్గ చర్చ వేదిక విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర పాల్గొన్నారు. ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించారు. తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్ర భవిష్యత్తుకు గ్యారెంటీ ఉంటుందన్నారు. ఈ సందర్భంగా బీద రవిచంద్ర మాట్లాడుతూ మాలేపాటి సుబ్బానాయుడుకి ఇచ్చిన ఒక అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారని ఆయన ఏంటో కావలి నియోజకవర్గానికి తెలిసి వచ్చేలా చేసి, తెలుగుదేశం పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేశారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మొదటి ఏడాది నుండే రోడ్లు వేయడం, కాలువలు తీయడం, చెరువులు తవ్వటం వంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, ప్రస్తుత వైసిపి ప్రభుత్వం దోచుకోవడం దాచుకోవడం తప్ప చేసింది ఏమీ లేదని వ్యాఖ్యానించారు. మాలేపాటి సుబ్బానాయుడు మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలంటే ప్రతీ ఒక్కరు శ్రమించాలని, ప్రతీ ఇంటికి, గడప గడపకు తిరిగి వైసీపీ ప్రభుత్వ అరాచకాలు, అవినీతి గురించి వివరించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అనంతరం సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ నిరంకుశ పాలనతో ప్రజలు విసిగిపోయారు, రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం చంద్రబాబు తిరిగి ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. వ్యవసాయ విద్యుత్ వినియోగానికి మీటర్లు బిగించి రైతులను నిలువునా దోపిడి చేయడానికి వైసీపీ నేతలు ప్రయత్నిస్తున్నారని, వైకాపా పాలనలో "మోటర్ రేటు కంటే మీటర్ రేట్ ఎక్కువగా ఉంటోందని పేర్కొన్నారు. ఒక్కో డిపార్ట్మెంట్ లో అబద్దాలు చెప్పడానికి సలహాదారుల పేరుతో పది మంది మాయగాళ్లను నియమించి ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ధ్వజమెత్తారు. మహానాడు వేదికగా విడుదల చేసిన మేనిఫెస్టోని ఈ సందర్భంగా నేతలు వివరించారు. పూర్తిస్థాయిలో యువతకు, మహిళలకు, రైతులకు అన్ని విధాల ఉపయోగకరంగా ఉండే మేనిఫెస్టోని విడుదల చేసిన చంద్రబాబుకి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు.

## టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే అన్న క్యాంటీన్లు తిరిగి ప్రారంభిస్తాం

**- కాకినాడలో అన్నక్యాంటీన్ వద్ద పేదలకు స్వయంగా భోజనం వడ్డించిన జ్యోతుల నెహ్రు, నవీన్ -**



కాకినాడ రోడ్‌లో గల ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద అన్నా క్యాంటీన్ ప్రారంభించిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఈ సోమవారం కీర్తిశేషులు బండారు నాగేశ్వరరావు, బేబీ దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారుడు జగ్గంపేట మండల తెలుగు రైతు ఉపాధ్యక్షులు బండారు నాని ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన భోజనాలను జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్ పేదలకు వడ్డించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పేదవారికి ఆకలి తీర్చాలని ఉద్దేశంతో చంద్రబాబు అన్న క్యాంటీన్‌లు నిర్వహిస్తే ఈ వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత వాటిని రద్దు చేయడం కూల్చివేయడం దురదృష్టకరమని కానీ తెలుగుదేశం ప్రభుత్వం అప్పటి నుండి పోరాటాలు చేస్తూ అన్నం పెట్టి నిరసనలు తెలియజేయడం చేసిన ఈ ప్రభుత్వం ఎక్కడ స్పందించ లేదని ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద ప్రతి సోమవారం సంతకు సుధీర ప్రాంతాల నుంచి వచ్చే పేదవారి ఆకలి తీర్చాలని ఉద్దేశంతో ఈ అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో దాతల సహకారంతో నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు కోర్పు సాయి తేజ, మారిశెట్టి భద్రం, జీను మణిబాబు, కొత్త కొండబాబు, బండారు నాని, దాపర్తి సీతారామయ్య, రాయి సాయి, దేగల సత్తిబాబు, ఎండి కాజా, నే దూరి గణేష్, బోండా రాజేష్, కోడూరి రమేష్, పంపన బోయిన అప్పాజీ, సాంబత్తుల చంద్రశేఖర్, తుమ్మల కిషోర్, పుర్రె వీరబాబు, కొండ్రోతు క్రిష్, నాగిరెడ్డి అనిల్, ఈశ్వర్, కేసు బోయిన చిన్ని, తదితరులు పాల్గొన్నారు.

## డోన్ పట్టణంలో 30 మంది యువత టిడిపిలోకి చేరికలు




డోన్ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి సమక్షంలో స్వచ్ఛందంగా టిడిపిలోకి చేరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి వలసల రామకృష్ణ, డోన్ పట్టణ టిడిపి అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు, నంద్యాల జిల్లా టిడిపి కార్యదర్శి అబ్బిరెడ్డిపల్లె గోవిందు, డోన్ నియోజకవర్గ టిడిపి యువ నాయకులు ధర్మవరం గౌతమ్ రెడ్డి, ఐటిడిపి పీర, వడ్డే రామాంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి అంటూ నినాదాలతో టిడిపిలో చేరిన రవి, డౌలు, సూరి, సురేంద్ర, సూర్య ప్రకాష్, చాంద్ భాష,మున్నా, రాంమోహన్, రవి మధు, హితేష్, చరణ్, రామకృష్ణ, మనోజ్, కిరణ్, కిషోర్, హేమంత్, మణి, నారేంద్ర, యశ్వంత్, చాంద్, భాష, మహబూబ్ బాషా తదితరులు.

## టిడిపి మాదిగల ఆత్మీయ సమావేశానికి తరలివెళ్లిన మడకశిర నియోజకవర్గ నాయకులు



మడకశిర జూన్ 13వ తేదీన మంగళగిరిలో తెలుగుదేశం పార్టీ కేంద్రీయ కార్యాలయంలో జరుగునున్న మాదిగల ఆత్మీయ సమావేశానికి మడకశిర నియోజకవర్గం నుంచి నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుండమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో పలువురు టీడీపీ నేతలు తరలివెళ్లారు. ఈ కార్యక్రమానికి వెళ్తున్న మినీ బస్‌కు గుండమల తిప్పేస్వామి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దాసిరెడ్డి ప్రధాన కార్యదర్శి ఈరన్న, శ్రీ సత్య సాయి జిల్లా టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ, కార్యదర్శులు నిద్దర గట్ట హనుమంతరాయప్ప, మల్లేష్ టీఎస్ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు మురళి తాలూకా, డాక్టర్ సెల్ అధ్యక్షుడు కృష్ణమూర్తి, నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు జై కుమార్, ఉపాధ్యక్షులు కృష్ణమూర్తి, మహంతేష్, ఐ టి డి పి నియోజకవర్గ ఉపాధ్యక్షుడు శ్రీకాంత్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు భూతరాజు నాగేష్, చెన్నప్ప టౌన్ అధ్యక్షులు రమేష్, ఉపాధ్యక్షుడు మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

### ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

చైతన్యరథం

https://www.telugudesam.org/



వ్యవసాయ విద్యుత్ వినియోగానికి మీటర్లు బిగించి రైతులను నిలువునా దోపిడి చేయడానికి వైసీపీ నేతలు ప్రయత్నిస్తున్నారు. వైకాపా పాలనలో "మోటర్ రేటు కంటే మీటర్ రేట్ ఎక్కువగా ఉంది

– పరిటాల శ్రీరామ్, మాజీ మంత్రి

## జి.ఓ 30 అమలును వెంటనే రద్దు చెయ్యాలి: గొల్లపల్లి డిమాండ్

**- వైసిపి ప్రభుత్వం కుట్రపూరితంగా సెక్షన్ 30 అమలు చేస్తుంది -**



కుట్రపూరితంగా సెక్షన్ 30ని వైసిపి ప్రభుత్వం అమలులోకి తెచ్చిందని మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు ఒక ప్రకటనలో తెలిపారు. తాటిపాకలో మాజీమంత్రి మాట్లాడుతూ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వ్యాప్తంగా జూన్ 12వ తేదీ నుండి 30 వరకు. సెక్షన్ 30 అమలు అయ్యేలా జి ఓ ఇవ్వడం అప్రజాస్వామికం అన్నారు. ప్రశాంతంగా ఉన్న కోనసీమ లో ఏ ఉద్దేశ్యం తో ఈ ఆక్ట్ ను అమలు చేస్తున్నారో ప్రభుత్వం తెలియజేయ్యాలని అన్నారు. ఇది కేవలం తెలుగుదేశం పార్టీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యమం ద్వారా మొదటి విడత మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాలని చంద్రబాబు నాయుడు అదేశించారని, ఇంకో ప్రక్క జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వారాహి యాత్ర ద్వారా కోనసీమ పర్యటనను అడ్డుకోవాలని, భారతీయ జనతా పార్టీ వైసిపి ప్రభుత్వ అవినీతిపై ధ్వజమెత్తుతుందని, ప్రతిపక్షాల కార్యక్రమాలను అడ్డుకోవలనే దురుద్దేశ్యంతో ఈ వైసిపి ప్రభుత్వం తీసుకున్న దుర్మార్గమైన నిర్ణయం అని ఇది ప్రజాస్వామ్య వ్యతిరేక చర్య అని, జి ఓ ఒకటికి న్యాయస్థానాలు కొట్టివేయ్యటంతో జీర్ణించుకోలేని వైసిపి ప్రభుత్వం ఇటువంటి చిల్లర వ్యవహారాలు చేస్తూ ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తుందని అన్నారు. ఇటువంటి ప్రజా వ్యతిరేక విధానాలు వైసిపి ప్రభుత్వం మానుకోవాలని జి.ఓ 30 అమలును వెంటనే రద్దు చెయ్యాలని మాజీమంత్రి గొల్లపల్లి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గుబ్బల శ్రీనివాస్, చాగంటి స్వామి, సర్పంచ్ చెల్లుబోయిన హెలీనా హరికృష్ణ, అనిశెట్టి సత్యనారాయణ, పిల్లి జయ ప్రకాష్, దొంగ సతీష్, రుద్రరాజు బంగార్రాజు,పితాని సూరిబాబు పాల్గొన్నారు.

## టిడిపి అధికారంలోకి వచ్చాక బీసీలకు రక్షణ చట్టం..!

**- బత్తలపల్లిలో చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బీసీ నేతలు -**



వైసీపీ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి బీసీలపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని. ఇందుకోసం తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వచ్చాక బీసీల కోసం ప్రత్యేక రక్షణ చట్టం తీసుకొస్తుందని బత్తలపల్లి తెలుగుదేశం పార్టీ బీసీ సంఘం నేతలు పేర్కొన్నారు. సోమవారం బత్తలపల్లి నాలుగు రోడ్ల కూడలిలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహానాడులో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక బీసీల కోసం ప్రత్యేక రక్షణ చట్టం తీసుకొస్తామని ప్రకటించడం హర్షణీయమన్నారు. జగన్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి నాలుగేళ్లలో బీసీలపై ఎస్సీ, ఎస్టీ అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బీసీలను రాజకీయంగా ఎదగకుండా అనగతొక్కాలని చూస్తున్నారని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చేది ఖాయమని బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం తెచ్చి వారిని అన్ని విధాలా ఆదుకుంటుందని నేతలు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ బీసీల పార్టీ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గోనుగుంట్ల నారాయణరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి రవి, క్లస్టర్ ఇన్‌చార్జ్ రమణ, మండల సదాశివ, శ్రీరాములు, బాల ఆంజనేయులు యాదవ్, సాంబ, బాలకొండ రామాంజనేయులు, ప్రతాప్, రాజా, వీర, చంద్ర, మారుతి, నారాయణస్వామి, కాటమయ్య, చంద్రశేఖర్ గౌడ్, చిట్ర నాగభూషణ, నాగరాజు, చందు, రాము, హరి, జయ, మధు, గంగయ్య తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

## టిడిపితోనే రాష్ట్ర భవిష్యత్తు

**రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీ చంద్రబాబే**

**హిందూపురం నియోజకవర్గం నేతల వెల్లడి**



టీడీపీతోనే రాష్ట్ర భవిష్యత్తు అని, రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీ చంద్రబాబే అని హిందూపురం పట్టణ టీడీపీ అధ్యక్షులు డి.ఈ రమేష్ కుమార్ వ్యాఖ్యానించారు. టిడిపి విడుదల చేసిన భవిష్యత్తుకు గ్యారెంటీ హిందూపురం నియోజకవర్గం చర్చా వేదిక కార్యక్రమం సోమవారం ఏఎమ్ సి ఫంక్షన్ హాల్ నందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరిశీలకులు నరసింహులుయాదవ్, నియోజకవర్గ సమన్వయకర్త శ్రీనివాసరావు, డాక్టర్ సురేంద్ర హాజరయ్యారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో అనేక సమస్యలు ఉన్నాయని కానీ పరిష్కారం ఒకటేనని, అది సైకో జగన్ పోవాలి విజన్ బాబు రావాలి అని వ్యాఖ్యానించారు. బాబు రావాలి అనేక సమస్యలు పరిష్కారం కావాలి. రాష్ట్ర భవిష్యత్తుకు గ్యారంటీ టిడిపి ఎన్నికల మేనిఫెస్టో అద్భుతంగా రూపొందించడం జరిగిందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు మేలు కలగజేసే పథకాలు ఫలాలు ఇందులో ఉన్నాయన్నారు. మేనిఫెస్టోని పథకాలపై సుదీర్ఘ చర్చ జరిగిన టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రతి గ్రామంలో వార్డులో మేనిఫెస్టో గురించి అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వైసిపి పథకాల కంటే దీటుగా ఉన్న టిడిపి మేనిఫెస్టో లోని పథకాలు ప్రజలకు చేర చేయాలని తద్వారా భవిష్యత్తుకు గ్యారెంటీ టీడీపీ ఇవ్వబోతుందన్నారు.

### ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

## గ్రావెల్ మాఫియాపై ధ్వజమెత్తిన మాలేపాటి

**- గ్రీవెన్స్ డేలో అధికారులకు ఫిర్యాదు -**



కావలి నియోజకవర్గంలోని బోగోలు మండలంలో అడ్డు అదుపు లేకుండా జరుగుతున్న గ్రావెల్ మాఫియాపై కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ధ్వజమెత్తారు. అధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి బోగోలు మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి చేరుకున్నారు. గ్రీవెన్స్ డే సందర్భంగా ఎంపీడీవోని మరియు డిప్యూటీ తాసిల్దారుని కలిసి జరుగుతున్న గ్రావెల్ అక్రమ రవాణా గురించి వివరించారు. తాను ప్రజల పక్షాన ఈ సమస్యపై పోరాడేందుకు వచ్చానని త్వరితగతిన దీనిపై చర్యలు తీసుకొని ఈ గ్రావెల్ మాఫియాను అడ్డుకోవాలని కోరారు. గ్రావెల్ మాఫియాపై అనేకసార్లు ఫిర్యాదు చేసినా మైనింగ్ అధికారులు ఎందుకింత నిర్లక్ష్యంగా ఉన్నారో అర్థం కావడం లేదన్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా అధికార వై.సి.పి నాయుకులు చేస్తున్న గ్రావెల్, మట్టి, ఇసుక సహజ వనరుల దోపిడీ ఎదేచ్ఛాగా సాగుతుందని పత్రికా విలేకరుల సమక్షంలో తెలిపారు. ప్రభుత్వానికి కోట్లాది రూపాయలు ఆర్థిక నష్టం జరుగుతుందని. తిప్ప సెంటర్‌కి దగ్గరలోనే. పోలీస్ స్టేషన్‌కు సమీపంలో తాటి చెట్టు లోతు వరకు మట్టి తొవ్వి రాత్రింబవళ్లు వందలాది టిప్పర్లు, జె.సి.బిలతో అక్రమంగా తరలిస్తున్నారని ఈ విషయాలన్నీ అధికారులకు తెలీదా అని ప్రశ్నించారు. అనంతరం ఎంపీడీవో, డిప్యూటీ తాసిల్దార్‌కు బోగోలు మండలంలో జరుగుతున్న జరుగుతున్న గ్రావెల్ మాఫియాపై వినతి పత్రాన్ని అందించారు. ఒక వారంలోపు గ్రావెల్ మాఫియాపై చర్యలు తీసుకోకపోతే వచ్చే గ్రీవెన్స్ డే రోజున వంటవార్పు కార్యక్రమం తమ కార్యాలయంలోనే చేపట్టి వేలాది తెలుగుదేశం పార్టీ శ్రేణులతో కార్యాలయంలో కూర్చుంటానని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బోగోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు, ముఖ్య నాయకులు యన్నా బత్తిన వెంకటేశ్వర్లు, కోట వెంకరెడ్డి, లెల్లపల్లి సుధీర్ బాబు, కాంట్రా రఘురామయ్య, అన్నంగి ఆదిశేషయ్య, పాలకీర్తి శ్రీనివాసులు, రాయి రంగయ్య, నాటకరాణి రంగయ్య, పొట్టేళ్ల హరి, ఎర్రం వెంకటేశ్వర్లు రెడ్డి, నేతి వెంకట పిచ్చయ్య, ఎల్ మాధవరావు, ఇండ్ల శ్రీనివాసులు, పులి సుబ్బారావు, చల్ల క్రాంతి, పులి కొండలరావు, తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జగన్ రెడ్డే పెత్తందారు

## తన దోపిడీ లక్షణాన్ని ఎదుటివారికి అంటగట్టడం జగన్ రెడ్డి నైజం

1. జగన్ రెడ్డి దేశంలోనే రిచెస్ట్ సి.ఎం అని 'ది ప్రింట్ మ్యాగజైన్' పేర్కొన్నది. భారతీ సిమెంట్స్, సండూర్ పవర్, సరస్వతీ పవర్, సాక్షి మీడియా లాంటి 16 భారీ కంపెనీలతో పాటు మరో 50కు పైగా బినామీ షెల్ కంపెనీలు ఉన్నాయి. వేల ఎకరాల భూములు ఉన్నాయి. బెంగళూరు, చెన్నై, హైదరాబాద్, ఇడుపులపాయ, పులివెందుల, తాడేపల్లిలలో ఇంద్ర భవనాలు లాంటి 6 ప్యాలెస్ లు ఉన్నాయి. 2004 లో రూ.1.73 కోట్ల ఆస్తి కలిగి హైదరాబాద్ లో ఉన్న ఇల్లు సైతం అమ్ముకునే స్థితిలో ఉన్న జగన్ రెడ్డి 18 ఏళ్లలోనే 3 లక్షల కోట్లకు నడమంత్రంగా పెరగడం పెత్తందారీతనం కాక మరేమిటీ?

2. జగన్ రెడ్డిపై 40 క్రిమినల్ కేసులుండగా అందులో 24 సెక్షన్లు 420 కేసులే.

3. కడప ఎంపీ సీటుపై భిన్నాభిప్రాయం వ్యక్తం చేసిన బాబాయిపై గొడ్డలివేటు వేయించడం, నరహంతకుల్ని కాపాడటం పెత్తందారితనం కాక మరేమౌతుంది?

4. తండ్రి ఆస్తిలో న్యాయమైన వాటా అడిగిన తల్లిని, చెల్లిని తరిమేయడం పెత్తందారితనం కాదా?

5. ఎంపీ రఘురామకృష్ణంరాజును కస్టోడియల్ టార్చర్ చేయించి ఆ వీడియో చూసి ఎంజాయ్ చేయడం పెత్తందారీతనం కాదా?

6. ప్రజావ్యతిరేక విధానాలు, కుంభకోణాలు, ప్రశ్నించిన నేతల ఇళ్లను ధ్వంసం చేయించడం, పార్టీల కార్యాలయాలు దగ్ధం చేయించడం పెత్తందారీతనం కాదా?

7. పంచాయతీలు, పురపాలక సంఘాల తీర్మానాలు లేకుండా ఆ సంస్థలకు చెందిన రూ.12 వేల కోట్ల నిధులు దారిమళ్లించడం పెత్తందారీతనం కాదా?

8. ప్రభుత్వ ప్రకటనల్లో మంత్రుల పోటోలు తీసేసి తన ఒక్కడి పోటో మాత్రమే వేసుకోవడం పెత్తందారీతనం కాదా?

9. రాష్ట్రంలోని అన్ని పార్టీలు, రాష్ట్ర హైకోర్టు, కేంద్ర ప్రభుత్వం అమరావతిని రాష్ట్ర రాజధానిగా గుర్తించిన తాను గుర్తించకపోవడం పెత్తందారీతనం కాదా?

10. అంబేడ్కర్ విదేశీ విద్యలో అంబేడ్కర్ పేరును తొలగించి జగనన్న విదేశీవిద్యగా మార్పుచేయడం పెత్తందారీతనం కాక మరేమౌతుంది? జగన్ రెడ్డిని మించిన పెత్తందారు, గజదొంగ దేశంలో మరెవరున్నారు. తన దోపిడీతనాన్ని కప్పెట్టుకునేందుకు చంద్రబాబును పెత్తందారు, గజదొంగ అని నిందలు వేస్తున్నారు.

## దోచుకో... పంచుకో... తినుకో... పేటెంట్ జగన్‌రెడ్డిదే

# పేదల ద్రోహి జలగన్న - పేదల పెన్నిధి చంద్రన్న

1. చంద్రన్న బీమాను నీరుగార్చి కోటి 30 లక్షల మంది అసంఘటిత కార్మికులకు సామాజిక భద్రత తొలగించిన పేదల ద్రోహి జగన్ రెడ్డి.
2. ఇసుక, సిమెంటు ధరలు మూడు రెట్లు పెంచి భవన నిర్మాణ రంగాన్ని దెబ్బతీసి 30 లక్షల కార్మికులను పస్తులు పాలుచేసిన పేదల ద్రోహి జగన్ రెడ్డి
3. చంద్రన్న పెట్టిన అన్న క్యాంటీన్లు రద్దుచేసిన పేదల ద్రోహి జగన్ రెడ్డి.
4. డీజీల్, పెట్రోలు, గ్రీన్ టాక్స్, పోలీస్, ఆర్టీఓ జరిమానాలు పెంచి మోటార్ రంగ కార్మికుల పొట్టగొట్టిన పేదల ద్రోహి జగన్ రెడ్డి.
5. మద్యం రేట్లు మూడు రెట్లు పెంచడమే కాకుండా, జగన్ రెడ్డి బినామీ కంపెనీల్లో తయారైన నాశిరకం మద్యం పోసి మందుబాబుల భార్యల తాళిబొట్లు తెంచుతున్న పేదల ద్రోహి జగన్ రెడ్డి.
6. కరెంటు బిల్లులు మూడు రెట్లు పెంచి సంక్షేమ పథకాల్లో కోతల కోస్తున్న పేదల ద్రోహి
7. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సబ్ ప్లాన్ నిధులు రూ.1,14,664 కోట్లు దారిమళ్లించిన సామాజిక న్యాయద్రోహి జగన్ రెడ్డి.
8. 20 వేల ఎకరాల అసైన్డ్ భూములను బలవంతంగా స్వాధీనం చేసుకున్న అలాగే తన బినామీ విద్యుత్ కంపెనీల కోసం 75 వేల ఎకరాలు ఆదివాసీల భూములు కాజేస్తున్న గిరిజన ద్రోహి జగన్ రెడ్డి.
9. లక్ష బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయకపోగా చంద్రన్న 6 లక్షలమందికి ఇచ్చిన నిరుద్యోగ భృతి రద్దు చేసిన పేదల ద్రోహి జగన్ రెడ్డి.
10. పండగ కానుకలు, పెళ్లికానుకలు, విదేశీవిద్య రద్దుచేసిన పేదల ద్రోహి జగన్ రెడ్డి.
11. రంజాన్ తోఫా, దుల్హన్ రద్దు చేసిన మైనారిటీ ద్రోహి జగన్ రెడ్డి
12. స్థానిక సంస్థల్లో 10 శాతం బీసీ రిజర్వేషన్లు రద్దు చేసి 16,800 రాజ్యాంగబద్ద పదవుల్ని బీసీలకు దూరం చేసిన ద్రోహి జగన్ రెడ్డి.

ఇలా పేదల విద్రోహాల్ని కప్పిపెట్టుకునేందుకు పేదల పట్ల కపట ప్రేమ ఒలకబోస్తున్నాడు.

చైతన్యరథం

# పాలకులారా.. పారిశుధ్య సమస్య పట్టదా..?

- కొన్నిచోట్ల చెత్త రోజుల తరబడి తొలగించని సిబ్బంది
- మీరు ఖర్చు పెట్టే డబ్బులు ఎటు పోతున్నాయి ?
- ఓ వైపు దుర్వాస.. మరో వైపు దోమల బెడదతో జనానికి ఇబ్బంది
- గ్రామాల్లో మౌలిక వసతులు, పారిశుధ్య సమస్యలపై దేవినేని ఉమా ఆగ్రహం

అధికారుల నిర్లక్ష్యం..ప్రజా ప్రతినిధుల ఉదాసీనం..వెరసి ఎటు చూసినా చెత్తా చెదారం, మురుగుతో నిండిన డ్రైయినేజీలు, రోడ్లపై పారుతున్న మురుగునీరు, దోమలకు ఆవాసంగా మారిన పరిసర పరిసరాలు.. ఇది గ్రామాల దుస్థితి అని మౌలిక వసతులు పారిశుధ్య సమస్యలపై తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమా జగన్ సర్కార్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. మైలవరం మండలం, చంద్రాల గ్రామ శివారు తుమ్మల గన్నవరం గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పారిశుధ్యంపై పర్యవేక్షించి మెరుగుపరచాల్సిన అధికారులు సిబ్బంది జాడలేదుపంచాయతీ పాలకులు నిర్లక్ష్యం వీడడం లేదు స్వచ్ఛభారత్, స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ అంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పిలుపునిస్తున్నా క్షేత్రస్థాయిలో అమలుకు నోచుకోవడం లేదు నూతన కార్యక్రమాలు పథకాలు ప్రారంభించినప్పుడు హడావుడి చేసే అధికారులు, పాలకులు ఆ తరువాత ఎవరి దారి వారిదే అన్నట్టు వ్యవహరిస్తున్నారు. గ్రామాల అభివృద్ధి గురించి పట్టించుకునే నాధుడే కనిపించడం లేదు పారిశుధ్యం లోపించి, దోమలు వృద్ధిచెంది ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. ఇళ్ల మధ్య వాటర్ ట్యాంక్ వద్ద  మురుగు నీటి నిలువతో మురికి కూపాలుగా దర్శనమిస్తున్నాయి. ప్రతి గ్రామంలోనూ ఇదే తంతు. పారిశుధ్యం పూర్తిగా పడకేసింది పంచాయతీ ఆరోగ్య శాఖ, క్షేత్రస్థాయి సిబ్బంది పల్లెల వైపు కన్నెత్తి చూడడం లేదు. శాఖల మధ్య సమన్వయం పూర్తిగా లోపించింది. ఫలితంగా గ్రామాల్లో ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారు.

**డ్రైయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తం..**

మురుగునీరు జనావాస ప్రాంతం, ప్రాథమిక పాఠశాల ఆవరణ, వాటర్ ట్యాంక్‌ల నిలబడి పోవడంతో గ్రామస్తులు, విద్యార్థులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయంపై అధికారులు, పాల





కుల దృష్టికి తీసుకెళ్లినా చలనం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు వెంటనే వీటిపై చర్యలు తీసుకోవాలని దేవినేని డిమాండ్ చేశారు.

# దోచుకోవడంలో జగన్‌ని మించిన ఘనుడు లేడు

**- మాజీ ఎమ్మెల్యే ముద్దరబోయిన వెంకటేశ్వరరావు**

వ్యవస్థలను దోచుకోవడంలో జగన్‌ని మించిన ఘనుడు మరొకరు లేరని నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అన్నారు. నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రజలపై విద్యుత్ బిల్లుల భారాన్ని మోపుతున్న జగన్ రెడ్డి సదరు మొత్తాన్ని తన సోదరుడి కంపెనీకి బహుమతిగా ఇస్తున్నారన్నారు. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక ఎనిమిది సార్లు విద్యుత్ ఛార్జీలను పెంచారని టీడీపీ హయాంలో లోటు విద్యుత్ నుండి మిగులు విద్యుత్తు రాష్ట్రాన్ని తీసుకురాగా పవర్ హాలిడే నీ తీసుకువచ్చిన ఘనుడు జగన్ రెడ్డి అన్నారు. 2022లో మొదటిసారిగా పవర్ హాలిడే ప్రకటించారని రోజుకి 40 నుంచి 50 మిలియన్ల యూనిట్ల విద్యుత్ కొరత ఏర్పడిందన్నారు. రైతుకు 9 గంటల విద్యుత్తు ఇస్తానన్న జగన్ రెడ్డి హామీని అమలు చేయడంలో విఫలమయ్యారన్నారు. పైపెచ్చు వైయస్ అవినాష్ రెడ్డికి చెందిన షిరిడి సాయి ఎలక్ట్రికల్ నుండి 2624 కోట్లు ఖర్చు చేసి



కొనుగోలు చేసిన నాసిరకం విద్యుత్ పరికరాలతో విద్యుత్ కోతలు సమస్యలు ఏర్పడుతున్నాయన్నారు. ఆ కంపెనీ మాత్రం తన ఆదాయాన్ని రెండింతలు పెంచుకున్నారన్నారు. ప్రతి ఎస్సీ ఎస్టీ కుటుంబానికి 200 యూనిట్లు ఉచిత విద్యుత్ ఇస్తానన్న జగన్ రెడ్డి నేడు మాట తప్పారన్నారు. టీడీపీ హయాంలో విద్యుత్ చార్జీలు ఒక్క రూపాయి కూడా పెంచలేదని కానీ ఈ సైకో జగన్ 8 సార్లు పెంచారన్నారు. టీడీపీ హయాంలో 50 యూనిట్ల వరకు యూనిట్కు 1.45 పైసలు ఉండగా వైసిపి ప్రభుత్వం లో 75 యూనిట్ల వరకు 3 రూపాయలు వసూలు చేస్తున్నారన్నారు. చార్జీల ట్రూఅప్ పేరుతో 3600 కోట్ల రూపాయలు భారాన్ని ప్రజలపై మోపిందన్నారు. ఇక స్మార్ట్ మీటర్ల పేరుతో రైతులపై కూడా భారం మోపేందుకు  రంగం సిద్ధమవుతుందన్నారు.

## సీఎం పిల్లలు తప్ప.. పేదవాళ్ల పిల్లలు విదేశాలకు వెళ్లకూడదా ?

### నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్



తెలుగుదేశం ప్రభుత్వం హయంలో విద్యార్థులకు అమలు చేసిన పాఠ్యపుస్తకాలు, బూట్లు,స్కూల్ డ్రెస్ లను అందించే వాటికి, విద్యా కానుక పేరు పెట్టి తానేదో కొత్తగా ఇస్తున్నట్లు జగన్ రెడ్డి ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటని తెలుగుదేశం నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ విమర్శించారు. గతేడాదిలో 40 శాతం పైగా విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు అందలేదని ఆరోపించారు. నాణ్యత లేని బ్యాగులు, బూట్లతో అతుకుల బొంతల వాలే విద్యా కానుక పథకం మారిపోయిందని ఎద్దేవా చేశారు. బ్యాగులు,బోట్లలో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని, ప్రభాకర్ ఆరోపించారు. బైజూస్ ని అడ్డం పెట్టుకొని ట్యాబ్ ల్లోనూ అవినీతికి పాల్పడ్డారు.అమ్మ ఒడి ని నాన్న బుడ్డి గా మార్చారన్న,పాఠశాలల విలీనం పేరుతో 8 వేల పాఠశాల మోతవేసి,11 లక్షల మందికి పైగా విద్యార్థులను దూరం చేసిన ఘనత జగన్ రెడ్డికి దక్కుతుందన్నారు.గతేడాది 3.50 లక్షల మంది విద్యార్థులను జగన్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలలకు దూరం చేశారని ఆరోపించిన. వైసీపీ ప్రభుత్వ అధికారంలో చేపట్టినప్పటి నుంచి పాఠశాలల్లో విద్యార్థుల  డ్రాప్ అవుట్ లు విపరీతంగా పెరిగిపోయాయి అని అన్నారు.హాస్టల్స్ లో సరైన భోజనం లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు.టీడీపీ హయాంలో ఫీజు రియింబర్స్మెంట్ ను 16 లక్షల మంది విద్యార్థులకు అమలు చేస్తే , జగన్ రెడ్డి ప్రభుత్వంలో వాటన్నిటిని తుంగలో తొక్కేసారని మండిపడ్డారు. సీఎం పిల్లలు తప్ప, పేదవాళ్లు విదేశాలకు వెళ్లకూడదనేది జగన్ ఉద్దేశమని, అందుకే విదేశీవిద్యను రద్దు చేశారని మండిపడ్డారు. పసిపిల్లలకు కానుకలు ఇచ్చే అంశాన్ని కూడా రాజకీయం చేయడం జగన్ రెడ్డి  దిగజారుడు రాజకీయాలకు నిలువుటద్దమన్నారు. జగన్ రెడ్డి కి ఓటమి భయం పట్టుకుందని. అందుకే సందర్భం కాని చోట రాజకీయాలు మాట్లాడుతున్నారని విమర్శించారు. రాష్ట్ర ద్రోహి జగన్ అయితే.. రాష్ట్ర సంక్షేమ రథ సారధి చంద్రబాబు అని డేగల ప్రభాకర్ వ్యాఖ్యానించారు.

# పేదవాడిపై గుదిబండలా మారిన విద్యుత్ ఛార్జీలు

- నాలుగేళ్లలో ఎనిమిది సార్లు విద్యుత్ ఛార్జీలు పెంపు
- పేదలను దోచుకోవడమే జగన్ అసలు లక్ష్యం .
- ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి మండిపాటు



పవర్‌కి కూడా హాలిడే ప్రకటించే దుస్థితి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉందని రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి మండిపడ్డారు. నేడు ప్రియాంక గార్డెన్స్‌లో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఈ విభజిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏర్పడిన నాటి నుండి ఆంధ్రప్రదేశ్ ప్రజానీకం తీవ్రమైన విద్యుత్ సమస్యలు ఎదుర్కోవడం జరుగుతుంది. ముఖ్యంగా 2014లో రాష్ట్రం విడిపోయిన తరువాత చంద్ర బాబు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన తరువాత 22.5 మిలియన్ లోటుతో విద్యుత్ రంగాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అప్పగిస్తే ఆ రోజు ఆ విద్యుత్ లోటును అధిగమించి చంద్రబాబు తీర్చిదిద్దడమే కాకుండా ఒక్క రూపాయి కూడా ఒక్క పైసా ఛార్జీలు పెంచలేదన్నారు. ఐదు సంవత్సరాలు ఎక్కడ కరెంట్ కోతలు విధించకుండా నిరంతర%శీ% విద్యుత్ అందించిన ఘనత టీడీపీ ప్రభుత్వానిదేనన్నారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన రెండు మూడు సంవత్సరాలకు 40-50 మిలియన్ యూనిట్లు విద్యుత్ కోత విధించే పరిస్థితికి తీసుకురావడం దారుణం. కరెంట్ కోతలతో గృహ వినియోగదారులతో పాటు, ఆక్వా రైతులు చేనేత కార్మికులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. ఒకవైపు ఎండలు, మరోవైపు అకాల విద్యుత్ కోతలతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. లోవోల్టేజ్ సమస్య తో ఫ్యాన్లు, ఏసీలు పని చేయకపోవడంతో ఉక్కపోతతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ట్రూఅప్ ఛార్జీల పేరుతో, ఎక్స్‌ట్రా లోడ్ పేరుతో విపరీతంగా ఛార్జీలు పెంచి ప్రజల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. రైతులకు తొమ్మిది గంటల ఉచిత విద్యుత్ ఇస్తామన్న జగన్ రెడ్డి ఏమైందో ఆయనే సమాధానం చెప్పాలన్నారు. ఎన్నికల హామీలో ఎస్సీ, ఎస్టీలకు 200 యూనిట్లు వాడకం దారులకు ఉచిత విద్యుత్ ఇస్తామని హామీ ఇచ్చిన జగన్.... ఇంత వరకు ఆ హామీని పూర్తిస్థాయిలో అమలు జరపలేదన్నారు. టీడీపీ వినియోగ దారుడికి నెలకు రూ.1000 బిల్లు వస్తే... నేటి జగన్ ప్రభుత్వంలో రూ.6000 వస్తుందన్నారు. స్మార్ట్ మీటర్ల పేరుతో స్మార్ట్ దోపిడీకి జగన్‌రెడ్డి తెర తీశారని మండిపడ్డారు. తన కమిషన్ల కోసం విద్యుత్ వ్యవస్థను సర్వనాశనం చేసిన జగన్... నాలుగేళ్లలో ఎనిమిదిసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారు. ఫలితంగా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు రావడం లేదు. ఇప్పటికే సామాన్యులపై ధరల భారం మోపిన జగన్... ప్రజల్ని అన్ని విధాలుగా నాశనం చేస్తున్నాడని అన్నారు. రాష్ట్రాన్ని పునఃనిర్మించు కోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని, గాడి తప్పిన పరిపాలనను తిరిగి సమర్థవంతంగా చేపట్టాలంటే అది ఒక్క టీడీపీతోనే సాధ్యమని బుచ్చయ్య చౌదరి వ్యాఖ్యానించారు. ఎన్నికలు ఏక్షణంలో వచ్చినా చంద్రబాబును అధికారంలోకి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాజమండ్రి రూరల్ నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు అంగర రామ్మోహన్ రావు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వెలుగుబంటి సత్య ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి రాంబాబు, రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు మార్గాని సత్యనారాయణ, రాష్ట్ర రైతు కార్యదర్శి అన్నందేవుల చంటి, రూరల్ మండల టిడిపి అధ్యక్షులు మచ్చేటి ప్రసాద్,కడియం మండల టిడిపి అధ్యక్షులు వెలుగుబంటి రఘురామ్,చెల్లుబోయిన శ్రీనివాస్, గంగిన హనుమంతరావు,రాష్ట్ర తెలుగు మహిళా కార్యదర్శి మజ్జి పద్మావతి, పండూరి అప్పారావు, నున్న కృష్ణ, కొయ్యన కుమారి, బోడపాటి గోపి,నిమ్మలపూడి రామకృష్ణ, శీలం గోవిందు, ఆంటోని, దుర్గా ఆంజనేయులు, సింగ్ సురేంద్ర, ఆళ్ల ఆనందరావు, తలారి మూర్తి,చలుమూరి సత్యనారాయణ, షేక్ సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

## నాయకులకు, కార్యకర్తలకు 'యరపతినేని' సూచనలు



పిడుగురాళ్ళ టౌన్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు పిడుగురాళ్ల పట్టణంలోని అన్ని వార్డులకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, క్లస్టర్ ఇంచార్జిలు, యూనిట్ ఇన్చార్జిలు, బూత్ కన్వీనర్లతో గురజాల మాజీ శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు సమీక్ష నిర్వహించడం జరిగింది. ఈ సమీక్షలో రాజమండ్రి మహానాడులో నారా చంద్రబాబు నాయుడు రిలీజ్ చేసిన "భవిష్యత్ గ్యారెంటీ" మ్యానిఫెస్టోను వార్డుల్లోని ప్రతి ఇంటింటికి తీసుకు వెళ్ళవలసిన బాధ్యత అందరిపై ఉందని, ఈ మ్యానిఫెస్టోలోని పథకాలను అందరికీ అర్థమయ్యే విధంగా తెలియజెప్పి, "భవిష్యత్తు గ్యారెంటీ" కార్యక్రమాలను విజయవంతం చేసి, తద్వారా 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా, నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చెయ్యడానికి ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా వ్యవహరించి, పార్టీ బలోపేతానినకి కష్టపడాలని, రాబోయే రోజుల్లో క్రింది స్థాయి నుంచి కార్యకర్తలు, నాయకులు ఏ విధంగా పని చెయ్యాలో ఈ సమావేశంలో యరపతినేని కార్యకర్తలకు, నాయకులకు పలు సూచనలు చెయ్యడం జరిగింది.



నిన్న తిమ్మినాయుడు పాలెం లో జరిగిన స్మశానవాటిక ఘర్షణ లో బాగంగా తెలుగుదేశం కార్యకర్త అయిన దండు మాధవయ్య తలకు గాయం కావడంతో హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జి మన్నూరు సుగుణమ్మ, కార్పొరేటర్ ఆర్. సి. ముని కృష్ణ, వెంకటరత్నం, రజని కాంత్ నాయుడు, జయకుమార్, రమణ రాజు ,తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు.

## ముస్లిం మైనారిటీలకు టిడిపి అండ

- గుంటూరు నియోజకవర్గ మైనారిటీ సెల్ సభ్యుల ప్రమాణ స్వీకారం
- టీడీపీ కార్యాలయం వరకు బైక్ ర్యాలీ
- గుంటూరు టిడిపి ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర (నాని)



గుంటూరు పశ్చిమ నియోజకవర్గ మైనారిటీ సెల్ సభ్యుల ప్రమాణస్వీకారంలో నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర(నాని) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం లక్ష్మీపురంలోని పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయం నుండి, జిల్లా టీడీపీ కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు, నియోజకవర్గ అధ్యక్షునిగా అబ్దుల్ రహీం, కార్యదర్శిగా కలీమ్ మిగిలిన సభ్యులతో పార్లమెంట్ అధ్యక్షులు శ్రావణ్ కుమార్ ప్రమాణం చేయించారు. నియోజకవర్గ ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున పాల్గొని టీడీపీకి వారి మద్దతు తెలియ చేసారు. ఈ సందర్భంగా రవీంద్ర మాట్లాడుతూ ముస్లిం, మైనారి టీలకి టీడీపీ ఎప్పుడు అండగా ఉంటుంది అని, టిడిపి అధికారంలో ఉండగా ఎన్నో సంక్షేమ పథకాలు అందించారు అని, వైసీపీ ప్రభుత్వం మైనారిటీలకు తీవ్ర అన్యాయం చేశారన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తేనే మల మైనార్టీలకు న్యాయం జరుగుతుందని అన్నారు. కార్య క్రమంలో పార్లమెంట్ అధ్యక్షులు అబ్దుల్ ఘని, పార్లమెంట్ పరిధి లోని అన్ని నియోజకవర్గాల మైనారిటీ అధ్యక్ష, కార్యదర్శుల, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చైతన్యరథం

# జగన్‌రెడ్డిని గద్దె దింపుదాం.. రాష్ట్రాన్ని కాపాడుకుందాం

- తెలుగుదేశం పార్టీతోనే బీసీలకు మెరుగైన జీవితం సాకారమవుతుంది
- విజయవాడలో బీసీల భరోసా బాట కార్యక్రమంలో కొల్లు రవీంద్ర
- నాలుగేళ్లుగా దగాకు గురైన బీసీలందరి జీవితాలకు తెలుగుదేశం పార్టీనే భరోసా.





తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రంలోని బీసీలు స్వేచ్ఛగా బతికే అవకాశం ఉంటుంది. ఈ మేరకు తెలుగుదేశం పార్టీ బీసీ రజక సాధికార సమితి ఆధ్వర్యంలో చేపట్టిన బీసీల భరోసా బాట కార్యక్రమంలో భాగంగా విజయవాడలోని 22వ డివిజన్ కృష్ణాలంక ధోబి ఘాట్ వద్ద టీడీపీ రజక సాధికార సమితి ఆధ్వర్యంలో రచ్చబండ చేపట్టారు. రాష్ట్ర బీసీ రజక సాధికార సమితి కన్వీనర్ గుర్రపు శాల రామకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న **తెలుగుదేశం పార్టీ బీసీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు కొల్లు రవీంద్ర మాట్లాడుతూ..** బీసీలను జగన్ రెడ్డి ఆది నుండి చిన్న చూపు చూస్తున్నారు. అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారు. అందుకే అణచివేతకు గురవుతున్న ప్రతి వర్గానికి అండగా నిలవడమే లక్ష్యంగా బీసీ సాధికార సమితుల ఆధ్వర్యంలో గ్రామ స్థాయిలో కార్యక్రమాల నిర్వహణకు సిద్ధమయ్యాం. ప్రతి ఒక్కరినీ చైతన్యవంతుల్ని చేసి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన కార్యక్రమంలో భాగంగా చేతి వృత్తులు, కులవృత్తుల్లో ఉన్న వారి నుండి సమస్యలు తెలుసుకుని, వాటిపై అధ్యయనం చేసి క్షేత్రస్థాయిలో వారి అభివృద్ధికి చొరవ తీసుకుంటాం అన్నారు. నిన్నటి వరకు ప్రశాంతంగా ఉన్న ప్రాంతంలో వైసీపీ నేతలు హడావుడిగా ఫ్లెక్సీలు కట్టి కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నారు. బీసీలు ఐక్యంగా ఉంటే.. జగన్ రెడ్డి లాంటి తుగ్లక్స్ ఎంత మంది వచ్చినా పడగొట్టగలం. కొంత మందికి పదవులిచ్చి అందరినీ ఉద్ధరించేశా అన్నట్లు జగన్ రెడ్డి చెప్పుకుంటూ బీసీలందరినీ వంచిస్తున్నాడు. రాష్ట్రంలో ఇంత మంది బీసీల హత్యలు జరిగితే నోరెత్తని బీసీ మంత్రులు ఉండి ఏం లాభం? కార్పొరేషన్లు అంటున్న జగన్ రెడ్డి.. ఆ కార్పొరేషన్ల ద్వారా ఎంత మందికి స్వయం ఉపాధి కల్పించారో అధికార పార్టీ నేతలు చెప్పాలి. కూర్చోడానికి కుర్చీలు కూడా లేని కార్పొరేషన్లను చూపి కులాలన్నింటినీ జగన్ రెడ్డి దోచేస్తున్నా. మంత్రులు నోరెత్తరా? దగా చేస్తున్న జగన్ రెడ్డికి ఘోరీ కట్టడడం తథ్యం. బీసీల హక్కులు కాపాడేందుకు ప్రాణాలకు తెగించి పోరాడుతామని పేర్కొన్నారు. శాసన మండలి సభ్యులు దువ్వారపు రామారావు మాట్లాడుతూ.. రజకుల సామాజిక అవసరాల కోసం దశాబ్దాలుగా వినియోగిస్తున్న స్థలాన్ని అధికార పార్టీ నేతలు ఆక్రమించుకోవడం దుర్మార్గం. 14 ఎకరాల స్థలాన్ని ఆక్రమిస్తూ.. కేవలం 4 ఎకరాలు మాత్రమే మిగిలింది. ఇప్పుడు ఆ స్థలాన్ని కూడా కబ్జా చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. సామాజి కంగా ఆర్థికంగా రాజకీయంగా ఎదుర్కొంటున్న సమస్యల్ని అధిగమించి రజకుల్ని ముందుకు తీసుకెళ్లగల సామర్థ్యం తెలుగుదేశం పార్టీకి మాత్రమే ఉంది. ఈ స్థలాన్ని ఆక్రమణదారుల నుండి రక్షించి రజకులకు అండగా నిలుస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు పోరాటం చేస్తాం. రజక సామాజిక వర్గం అందరూ ఐక్యమత్యంతో ఉండి హక్కులను సాధించుకోవాలని అన్నారు. **శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ రావు మాట్లాడుతూ...** తెలుగుదేశం పార్టీ ఆది నుండి బీసీలకు అండగా నిలుస్తుంది. బీసీలు అంటే తెలుగుదేశం పార్టీ... తెలుగుదేశం పార్టీ అంటే బీసీలు అనేలా సంక్షేమ పథకాల నుంచి అభివృద్ధి వరకు తోడుగా నిలిచింది. భవిష్యత్తులో కూడా ఇదే స్థాయిలో బీసీలకు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ వారి అభివృద్ధికి అభ్యున్నతికి తోడుగా నిలుస్తుంది. కార్యక్రమంలో బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి రాష్ట్ర రాష్ట్ర బీసీ నాగవంశం సాధికార కమిటీ కన్వీనర్ ఎర్రబోతు రమణ రావు రాష్ట్ర బొందిలి సాధికార కమిటీ కన్వీనర్ భాను సింగ్ ఎన్టీఆర్ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు కాకు మల్లికార్జున యాదవ్ జోన్-3 బీసీ సెల్ కోఆర్డినేటర్ శ్రీమతి రమాదేవి , బీసీ ఫెడరేషన్ సోషల్ మీడియా కన్వీనర్ గంజాం రాఘవేంద్ర. రజక సాధికార కమిటీ సభ్యుడు ఊకంటి రాంబాబు, ఎన్టీఆర్ జిల్లా సాధికార కమిటీ కన్వీనర్ పెరవలి శివ కృష్ణాజిల్లా రజక సాధికార కమిటీ కన్వీనర్ చాగంటిపాటి వెంకట కృష్ణ రజక నాయకులు బవిరి సింహా చలం గుండారపు వెంకటేశ్వర్లు బలుగురి రాజేంద్రప్రసాద్ సద్దివాడ రాము పెద్దపల్లి వెంకటరాజు డివిజన్ అధ్యక్షులు అన్న రావు బీసీ నాయకులు పామర్తి కిషోర్ సొంటి శివరాం ప్రసాద్ సహా పలువురు నాయకులు, కార్యకర్తలు, బీసీ నేతలు పాల్గొన్నారు.

# విశ్వాస ఘాతకుడు వల్లభనేని వంశీ

- చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యాలు చేయడం తల్లిపాలు తాగి రొమ్ముపై గుద్దడమే
- వంశీపై మండిపడ్డ కృష్ణా జిల్లా టీడీపీ అధ్యక్షుడు కొనకళ్ల నారాయణరావు



విశ్వాసం లేని ఘాతుకుడు వల్లభనేని వంశీ అని కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ పార్లమెంట్ సభ్యులు కొనకళ్ల నారాయణరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మచిలీపట్టణం పార్లమెంట్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... టీడీపీ టిక్కెట్‌పై వల్లభనేని వంశీ రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారంటే అది చంద్రబాబు నాయుడు పెట్టిన భిక్ష అని. ఈ సారి గన్నవరంలో వంశీకి ప్రజా వ్యతిరేకత తీవ్ర స్థాయిలో ఉందన్న సంగతి ఆ పార్టీ నేతలు చేపించిన సర్వేల ద్వారా తెలుకున్న జగన్... రానున్న ఎన్నికల్లో గన్నవరం సీటు తనకి ఇవ్వరని ముందుగానే గ్రహించి టీడీపీ అధినేత చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు, విమర్శలు చేసి జగన్‌కు దగ్గర అవ్వాలనే ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. తనకి రాజకీయ భిక్ష పెట్టిన చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేయడం తల్లి పాలు తాగి రొమ్ము గుద్దడంతో సమానమని కొనకళ్ల ఘాటుగా వ్యాఖ్యానించారు. ఆనాడు చంద్రబాబు నాయుడు పేదలకి ఇచ్చే సెంటు భూమి ఎటు సరిపోకుండా ఉంటుందని... 2 సెంట్లు ఇస్తే చక్కని ఇల్లు, ఇంటి ముందు పాడి గేద పెట్టుకొని పేదవాడు అభివృద్ధి చెందుతారనే ఆలోచనలో స్థలాలు ఇవ్వడం జరిగిందని, దాన్ని కూడా విమర్శించడం సిగ్గు చేటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గాని ఇటు ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నపుడు కూడా 2 సెంట్లభూమికి తగ్గకుండా పేదవారికి ఇచ్చారని ఈ సందర్భంగా అయన గుర్తు చేశారు. అదేవిధంగా ఊరు పొమ్మంటుంది కాడి రమ్మంటుందని బాబుని విమర్శించడం ఒక భాద్యత గల పదవిలో ఉండి పెద్దలను ఏవిధంగా గౌరవిస్తున్నావో అర్థమవుతుందన్నారు. అలాగే బాబు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు గన్నవరంలో నువ్వుగా ఉన్నపుడు నియోజకవర్గ అభివృద్ధి పనులకు ఎన్ని వేల కోట్లు మంజూరు చేశారో... ఆత్మ పరిశీలన చేసుకోవమని .అలాగే చంద్రబాబు నీకు ఎమ్మెల్యే సీటు ఇచ్చినపుడు నువ్వు అయన కాళ్లమీద పడి ఎలా మొక్కవో గుర్తుతెచ్చుకోవాలన్నారు. వయస్సుతో సంబంధం లేకుండ ఈ వైస్సార్సీపీ ప్రభుత్వంలో దగా పడిన రాష్ట్ర ప్రజలకు భరోసాని నింపడానికి 25 సంత్సరాల కుర్రవాడిగా ఎటువంటి పరదాలు, బారిగేట్లు లేకుండా రాష్ట్రం మొత్తం పర్యటిస్తుంటే... జగన్ మాత్రం పరదాలు, బారిగేట్లుతో సభలు నిర్వహిస్తున్నారు. చంద్రబాబు వయస్సులోనే కాదు ఆయనకున్న మేధస్సు, ముందుచూపు, అభివృద్ధిలో ఎవరూ సాటిరారని, ఇంకోక్కసారి చంద్రబాబు వయస్సు గురించి విమర్శిస్తే చూస్తూ ఊరుకునేది లేదన్నారు.

# కలుషిత నీటిని సరఫరా చేస్తున్న పంప్‌హౌస్‌ను పరిశీలించిన టిడిపి నాయకులు

- తీవ్ర దుర్గంధం వెదజల్లుతున్న పంప్ హౌస్‌ను చూసి ఒక్కసారిగా అవాక్కయిన టిడ్కో నివాసితులు, టీడీపీ నాయకులు
- కలుషితమైన నీటిని తాగి రోగాల బారిన పడుతున్నామని భయాందోళన చెందుతున్న టిడ్కో నివాసితులు
- తాగునీరు నాచుపట్టి తీవ్ర దుర్వాసన వెదజల్లుతోందని టీడీపీ నాయకుల వద్ద వాపోయిన టిడ్కో నివాసితులు



టిడ్కో గృహాలకు సరఫరా అయ్యే తాగు నీరు పూర్తిగా కలుషితమై ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఈ సమస్యను త్వరగా పరిష్కరించకుంటే నారా లోకేష్ సొంత నిధులతో తాగునీటిని సరఫరా చేసే పంప్‌హౌస్‌ను శుభ్రం చేయించడానికి సిద్ధంగా ఉన్నారని టీడీపీ నాయకులు టిడ్కో నివాసితులకు భరోసా ఇచ్చారు. మంగళగిరి పట్టణంలోని టిడ్కో గృహాలకు తాగునీటిని సరఫరా చేసే పంప్‌హౌస్‌ను టీడీపీ నాయకులు టిడ్కో నివాసితులతో కలిసి ఆదివారం సాయంత్రం పరిశీలించారు. తీవ్ర దుర్గంధం వెదజల్లుతున్న నీటిని చూసి ఒక్క సారిగా టిడ్కో నివాసితులు, టీడీపీ నాయకులు అవాక్కయ్యారు. తీవ్ర దుర్గంధం వెదజల్లుతూ జిడ్డుగా ఉన్న నీటిని శుద్ధి చేయకుండానే అందిస్తున్నారని. నాచు కట్టల కింద పెరుకుపోయి దుర్వాసన వెదజల్లుతోందని టిడ్కో నివాసితులు టీడీపీ నాయకుల వద్ద వాపోయారు. మురుగు కాల్వ కంటే దారుణంగా ఉన్న నీరు తాగడానికే కాకుండా కనీస అవసరాలకు కూడా ఉపయోగపడటం లేదన్నారు.చిన్న చిన్న పురుగులు కూడా వస్తున్నాయని టిడ్కో గృహస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. పూర్తిగా కలుషితమైన నీటిని తాగి దురదలు. దద్దిర్లతో రోగాల బారిన పడుతున్నామని టిడ్కో నివాసితులు భయాందోళన చెందుతున్నారు. ఈ కలుషిత తాగునీటి వల్ల టిడ్కో సముదాయంలో నివసించే 9000 వేల మంది ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. నీరు అపరిశుభ్రంగా ఉంటోందని ఫిర్యాదులు చేసిన అధికారులు పట్టించుకోవడం లేదని నివాసితులు వాపోయారు. ఇతర సంస్థలకు కూడా ఇక్కడ నుంచే తాగునీటిని సరఫరా చేస్తుండటం గమనర్హం ఈ సందర్భంగా పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ టిడ్కో గృహాలకు తాగునీటిని సరఫరా చేసే పంప్ హౌస్ ను శుభ్రం చేయకపోవడంతో తీవ్ర దుర్గంధం వెదజల్లుతుందని త్వరితగతిన అధికారులు దానిని శుభ్రం చేసి స్వచ్ఛమైన తాగునీటిని అందించక పోతే సమస్యను నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్ళి ఆయన సొంత నిధులతో పంపు హౌస్ ను శుభ్రం చేయించి పరిశుభ్రమైన తాగునీటిని టిడ్కో నివాసితులకు అందిస్తామని భరోసా ఇచ్చారు. జగన్ పాలనలో తాగునీటి లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కొన్ని నెలలుగా మురుకునీటిని సరఫరా చేస్తున్నా మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు గోవాడ దుర్గారావు ,పట్టణ బట్టీ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి, కాంధ్రు శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## లోకేష్ సహకారంతో ట్యాంకర్ల ద్వారా తాగునీరు సరఫరా

- గత రెండు రోజులుగా ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేయిస్తున్న నారా లోకేష్
- నారా బీలోకేష్ కు ధన్యవాదములు తెలియజేసిన గుండిమెడ పల్లె నివాసితులు



తాడేపల్లి మండలం గుండిమెడలో వాటర్ ట్యాంక్ ఉన్నప్పటికీ అది గ్రామంలోని అన్ని వీధులకూ సరిపోవడం లేదు. దీంతో గుండిమెడ పల్లెలో ఉన్న నివాసితులు తాగునీటి కోసం ఇబ్బంది పడుతున్నారు. పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసు కున్న తేదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెంటనే స్పందించారు. గత రెండు రోజులుగా జలధార పేరుతో రెండు మంచినీటి ట్యాంకర్లను పంపించి తాగు నీటిని సరఫరా చేయిస్తున్నారు. వాటర్ ట్యాంకర్లను పంపి తాగునీటి సరఫరా చేస్తున్న నారా లోకేష్ కు గుండిమెడ పల్లె నివాసితులు ధన్యవాదములు తెలిపారు. తాగునీటి సమస్య పరిష్కారం అయ్యే వరకు ట్యాంకర్ల ద్వారా తాగునీరు సరఫరా చేయడం జరుగుతుందని తాడేపల్లి మండల పార్టీ అధ్యక్షులు అమరా సుబ్బారావు తెలియజేశారు.

## తుని నియోజకవర్గంలో 'భవిష్యత్తుకు గ్యారెంటీ' విస్తృతస్థాయి సమావేశం

- సమావేశంలో పాల్గొన్న యనమల రామకృష్ణుడు, యనమల దివ్య



తుని పట్టణ శివారు సాయి వేదిక ఫంక్షన్ హాల్లో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు యనమల కృష్ణుడు అధ్యక్షతన భవిష్యత్తుకు గ్యారెంటీ మ్యానిఫెస్టో గురించి తుని నియోజకవర్గ టీడీపీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా శాసనమండలి ప్రతిపక్ష నేత, పొలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు, తుని టీడీపీ ఇంచార్జ్ యనమల దివ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా యనమల రామకృష్ణుడు మాట్లాడుతూ.. మొట్టమొదటిగా పింఛన్ విధానాన్ని ప్రవేశ పెట్టింది టిడిపి అని భవిష్యత్తుకు భరోసా మ్యానిఫెస్టో అన్ని వర్గాలకు ఉపయోగపడేలా వుంటుందని వైసీపీ ప్రభుత్వం లో దౌర్జన్యాలు హత్యలు కేసులు తప్ప అభివృద్ధి లేదని అభివృద్ధి జరగాలంటే టీడీపీ గెలవాలని ఆయన అన్నారు.

అదే విధంగా దివ్య మాట్లాడుతూ అందరూ కలిసి కట్టుగా పని చేసి తెలుగుదేశం పార్టీని గెలిపించాలని యువత రాజకీయాల్లోకి రావాలని ఆమె అన్నారు. మోతుకూరి వెంకటేష్ కొండ్ర నాగేశ్వరరావు వారితో పాటుగా వైసీపీ కార్యకర్తలను టీడీపీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జ్యోతుల నవీన్ మహాసేన రాజేశ్ యనమల శివరామ కృష్ణన్ , అబ్బర్వర్ నాగేశ్వరరావు, పోల్నాటి శేషగిరి, సుర్ల లోవరజు , ఇనుగంటి సత్యనారా యణ,గాడి రాజుబాబు ,చొక్కా అప్పారావు, పేకేటి హరికృష్ణ, కోడా రమణ,చొక్కా కాశీ, అరిగెల నరసింహ మూర్తి, నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## బీసీలను అణచివేయడమే లక్ష్యంగా పెట్టుకున్న జగన్

- బీసీ విభాగం అధ్యక్షులు వేములకొండ శ్రీనివాస్



గుంటూరు జిల్లా బిసి విభాగం అధ్యక్షులు వేములకొండ శ్రీనివాస్ అధ్యక్షతన జిల్లా బిసి విభాగం కార్యవర్గ సభ్యులు మరియు బీసీ సాధికారత సభ్యుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వాయిస్ ఆఫ్ బిసి అనే పోస్టర్ను గుంటూరు జిల్లా బిసి విభాగం ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. జిల్లా బిసి విభాగం అధ్యక్షులు వేములకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ..జగన్ రెడ్డి నాలుగేళ్ల పాలనలో బీసీలకు జరిగిన అన్యాయం, అవమానాలు, సామాజిక ఆర్థిక రాజకీయ అవస్థల్ని ప్రశ్నిస్తూ ప్రతి బీసీ నాయకుడు పని చేయాలని సూచించారు. ఈనెల 12వ తేదీ నుండి సామాజిక వర్గాల వారీగా జిల్లా, నియోజకవర్గ, గ్రామ స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.. క్షేత్రస్థాయిలో బీసీల సమస్యలపై గళం విప్పాలని... బీసీ విభాగం, బీసీ సాధికార సమితి కార్యక్రమాలను సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేయాలనీ అన్నారు. రాజకీయంగా, ఆర్థికంగా అణచివేతకు గురైన బీసీలకు తెలుగుదేశం పార్టీ తగిన గుర్తింపు ఇచ్చి ప్రోత్సహించడంతో పలు రంగాల్లో బీసీలు ముందడుగు వేయగలిగారన్నారు. వెనుకబడిన తరగతుల వారి రాజకీయ సాధికారత కోసం ఎన్టీఆర్, చంద్రన్న స్థానిక సంస్థల్లో వారికి 34 శాతం రిజర్వేషన్ కల్పించారు. ఇది స్వతంత్ర భారత రాజకీయ చరిత్రలో ఒక విప్లవాత్మకమైన మార్పు అని చెప్పుకోవచ్చు అని అన్నారు. జిల్లా బిసి విభాగం పరిశీలకులు అడకా శ్రీనివాసరావు మాట్లాడుతూ..గత నాలుగేళ్లుగా వైకాపా పాలనలో రాష్ట్రంలో బీసీలను అణచివేయడమే లక్ష్యంగా దాడులు, దాష్టీకాలు జరుగుతున్నాయి. బీసీలను ఆదుకుని, అండగా నిలిచి, అభ్యున్నతి వైపు అడుగులు వేయించే చంద్రన్నను ముఖ్యమంత్రిని చేయుటకు క్షేత్ర స్థాయిలో కష్టపడి పని చేద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దేవేళ్ళ మల్లికార్జునరావు, బీసీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు చావలి శ్రీనివాసరావు, నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# మహిళా పక్షపాతి చంద్రబాబు నాయుడు

- రాష్ట్ర అంగన్వాడీ- డ్వాక్రా మహిళ సాధికారిక కమిటీ అధ్యక్షురాలు ఆచంట సునీత హర్షం వ్యక్తం
- చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న మహిళలు



మహానాడులో చంద్రబాబు ప్రకటించిన మహాశక్తి మహిళలకు మేనిఫెస్టో పై రాష్ట్ర అంగన్వాడీ- డ్వాక్రా మహిళ సాధికారిక కమిటీ అధ్యక్షురాలు ఆచంట సునీత హర్షం వ్యక్తం చేశారు. అచంట ఆధ్వర్యంలో చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఆచంట సునీత మాట్లాడుతూ.. అధికారంలో ఉన్న, ప్రతిపక్షంలో ఉన్న మహిళా పక్షపాతి చంద్రబాబుని, టిడిపి అంటేనే మహిళల పార్టీ అని అన్నారు. చంద్రబాబుకి డ్వాక్రా మహిళలంటే మానసిక పుత్రికగా భావిస్తారని, ఒక్కొక్క డ్వాక్రా మహిళలను ఆశించే స్థాయి నుండి శాసించే స్థాయి వరకు తీసుకెళ్లిన ఘనత చంద్రబాబుదన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చెప్పిన దానికన్నా రుణమాఫీ, పసుపు కుంకుమ కింద ప్రతి స్త్రీకి కోటి మంది మహిళలకు 20 వేల రూపాయలు చొప్పున ఇవ్వటం జరిగింద న్నారు. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత 4 విడతలుగా డ్వాక్రా రుణమాఫీ చేస్తానని చెప్పి, డ్వాక్రా మహిళలు దాచుకున్న పొదుపు సొమ్ము పదివేల కోట్లు కాజేసిన ఘనుడు అన్నారు. చంద్రబాబు డ్వాక్రా మహిళలను పారిశ్రామికవేత్తలుగా తయారు చేశాడని, జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత తన సభలు, సమావేశాలకు జన సమీకరణ చేసే సంఘాలుగా మార్చాడని విమర్శించారు. చంద్రబాబు గారు డ్వాక్రా మహిళలను లక్ష కోట్లతో అభివృద్ధి చేస్తే, జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత గృహ నిర్మాణం పేరుతో డ్వాక్రా మహిళలు దాచుకున్న లక్ష కోట్లను దోచుకున్నాడు అన్నారు.

జగన్ రెడ్డి ప్రభుత్వంలో మహిళలకు కష్టం వస్తే, చంద్రబాబు గారు ఉన్నారన్న భరోసాతో బతుకుతున్నారు. గన్ కన్నా ముందు జగన్ వస్తాడని ప్రగల్భాలు పలికిన మహిళా మంత్రులు, శాసనసభ్యులు జగన్ రెడ్డి ప్రభుత్వం లో రబ్బర్ స్టాంపులు లాగా తయారయ్యారని ఎద్దేవా చేశారు. ప్రకాశం జిల్లాలో ఒక అంగన్వాడీ టీచర్‌పై వైసీపీ నాయకుడు ట్రాక్టర్‌తో తొక్కించి, కాళ్లతో తన్ని విచక్షణారహితంగా చంపేస్తే, వైసిపి మంత్రులు గాని, ముఖ్యమంత్రి గాని కనీస స్పందన లేదన్నారు. చంద్రబాబు మానవతా దృక్పథంతో తెలుగుదేశం పార్టీ తరఫున 5 లక్షల రూపాయలు సహాయం చేసి వాళ్ళ కుటుంబాన్ని ఆదుకున్నారన్నారు. సైకో పోవాలి- సైకిల్ రావాలి అనే నినాదంతో రాష్ట్ర మహిళలు ఎదురుచూస్తున్నారని, తిరిగి చంద్రబాబుని ముఖ్యమంత్రి చేసుకుంటం మా అందరి బాధ్యతని, తప్పకుండా ఆ దిశగా పనిచేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అంగన్వాడీ, డ్వాక్రా మహిళలు పొదిలి లలిత, జానీ బేగం, రాజ్యలక్ష్మి, సుభాషిని, బొప్పన నీరజ, శివకుమారి,శౌరి ఈశ్వరి, కొనసాని నాగమణి, మాధవి, పువ్వాడ ఉషారాణి, కంభంపాటి లక్ష్మి, సరిత, కంచర్ల సుకన్య, కిరణ్మయి, కొత్తపల్లి తులసి, మౌనిక, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# 130మంది వైసిపి నాయకులు, కార్యకర్తలు టీడీపీలోకి చేరిక

- గొల్లనరసింహయాదవ్ టిడిపి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు



సూళ్ళూరుపేట నియోజకవర్గం పెళ్ళకూరు మండలంలోని వైసిపి నాయకులు,వార్డు మెంబర్లు కార్యకర్తలు పెద్దఎత్తున సమారు 130 మంది తెలుగుదేశంపార్టీలో చేరుతున్న వారందరికి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు గొల్లనరసింహయాదవ్ పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా సమావేశంలో మాట్లాడుతూ చేరిన వారందరు పార్టీ గెలుపునకు కృషివేయాలని కోరుతూ.. మండలపార్టీ అధ్యక్షులు ఈవిధంగా పార్టీని బలోపేతంచేయడానికి కార్యకర్తలను సమాయత్తం చేయడాన్ని ప్రశంసించారు.

ఇదేవిధంగా నియోజకవర్గంలోని మిగిలిన మండలాల్లోని వారిని సైతం పార్టీవైపు నడిచేవిధంగా చొరవ తీసుకొని పార్టీపటిష్టతకు కృషి చేయాలని కోరారు ....ఉమ్మడి నెల్లూరుజిల్లా తిరుపతి పార్లమెంట్ పరిధిలోని వెంకటగిరి సూళ్ళూరుపేట,గూడూరు సర్వేపల్లె నియోకవర్గాలనందు యువగళంపాదయాత్ర ఈనెల 16వ,తేదినుండి కొనసాగుతున్న సందర్భంగా పెద్దఎత్తున పాల్గొని నారాలోకేష్ గారిని ఆహ్వానించి పాదయాత్రను విజయవంతం చేయవలసినదిగా పిలుపునిచ్చారు. మహానాడు వేదికగా రాజమహేంద్రవరంలో తెలుగుదేశం పార్టీ మ్యానిఫెస్టో మహిళల కోసం "" మహాశక్తి""

**ఆడబిడ్డ నిధి :**

18 ఏళ్ల నుంచి 59 ఏళ్ల వయసున్న మహిళలకు నెలకు రూ. 1500 ఇంట్లో ఈ వయసున్న మహిళలు ఎంత మంది ఉంటే అంతమందికీ నిధిని ప్రకటించడం

**బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం :**

ఎస్సీ, ఎస్టీ, అత్యాచారం నిరోధక చట్టం తరహాలో బీసీ వర్గాల వారిపై దాడులు, అత్యాచారం నిరోధానికి బీసిల రక్షణ చట్టం, బీసీల అభివృద్ధికి ఏం చేయాలో పార్టీలో అంతర్గతంగా చర్చించి తదుపరి ప్రకటన

**పేదలు పేద్దోళ్ళుగా :**

పేదవారిని జీవితాంతం పేదరికంలోనే ఉంచడం కాకుండా వారిని ధనికులను చేయడానికి పబ్లిక్ ప్రవేట్ పార్ట్ నర్ షిప్ తరహాలో ప్రజల భాగస్వామ్యంతో నిర్దిష్ట కార్యక్రమం వంటి సంక్షేమ పథకాలను ప్రకటించిన చంద్రన్న ఆశయాలను విస్తృతస్థాయిలో ప్రజలవద్దకువెళ్లి ఇంటింటికి ప్రచార కార్యక్రమాన్ని గ్రామ,మండల, పట్టణ,నగర,నియోకవర్గాలందు కుటుంబ సాధికారిక సభ్యులు మొదలు బూతు కన్వీనర్లు,యూనిట్ ఇన్ చార్జ్ లు,క్లష్టర్ ఇన్ చార్జ్ లు సమిష్టిగా ప్రచారంలో పాల్గొని కరపత్రాలను పంచి టిడిపికి పూర్వవైభవం తీసుకొనిరావాలని కోరారు.

**నియోజకవర్గం ఇన్‌చార్జ్ నెలవల సుబ్రమణ్యం మాట్లాడుతూ..** రాష్ట్రంలో పరిపాలన అస్తవ్యస్థమైన



తీరును చూసి తమ భవిష్యత్తు అంధకారంనుండి వెలుగులోకి రావాలనే తపనతో పెళ్ళకూరు మండలంలోని వైసిపి నాయకులు, కార్యకర్తలు వార్డుమెంబర్లుతో సహా తెలుగుదేశంపార్టీలోకి చేరడాన్ని ఆహ్వానిస్తున్నామని వారికి తగినగుర్తింపు గౌరవం మనపార్టీలో వుంటుందని తెలియజేస్తూ.. ఆనాడు చంద్రబాబు అసెంబ్లీ ప్రాంగణంలో చేసిన శపథం మనం ఛాలెంజ్ గాతీసుకొని తిరిగి ముఖ్యమంత్రి పీఠాన్నధిరోహించేందుకు మనమంతాకలసి పనిచేయాలనికోరారు. ఈకార్యక్రమంలో రాష్ట్రనాయకులు, జిల్లానాయకులు ,మండలపార్టీ నాయకులు మహిళలు పెద్దఎతున పాల్గొన్నారు.



శ్రీకాళహస్తి పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ ఇంచార్జి బొజ్జల సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలకు భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోను ప్రజల్లోకి ఎలా తీసుకెళ్లాలి అనే అంశంపై చర్చ జరిగింది. తాను ఎమ్మెల్యే అయితే ప్రతి మండలానికి కోల్డ్ స్టోరేజీ, మరింత అభివృద్ధి పనులు గోపాలన్న లాగా పూర్తి చేసి ప్రజలకు అందు బాటులో ఉంటూ ప్రజలకు సేవ చేస్తానని సుధీర్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

చైతన్యరథం

# గూడూరు నియోజకవర్గంలో 'భవిష్యత్తుకు గ్యారెంటీ' చర్చా వేదిక

**- మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్**



తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు శ్రీ జి నరసింహ యాదవ్ ముఖ్యఅతిథిగా పార్టీ కార్యాలయం నందు నాయకులు. కార్యకర్తలతో చర్చా వేదిక కార్యక్రమం నిర్వహించారు. మాజీ శాసన సభ్యులు పాశిం సునీల్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ... మహానాడు వేదికగా 5 కోట్ల ప్రజలకు మా జాతీయ అధ్యక్షులు మాన్యశ్రీ నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన వరాలు...ఆడబిడ్డ నిధి కింద 18 ఏళ్ల నుంచి 59 ఏళ్ల వయసున్న మహిళలకు నెలకు రూ.1500 ఇంట్లో ఈ వయసున్న మహిళలు ఎంత మంది ఉంటే అంతమందికీ ఇస్తాం. తల్లికి వందనం కింద ఇంట్లో చదువుకోనే పిల్లలు ఎంతమంది ఉన్నా అందరికీ ఒక్కొక్కరికి 15 వేలు చొప్పున ప్రోత్సాహకం అందిస్తారు. దీపం పథకం కింద ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం. బస్సు ప్రయాణం ఉచితం - మహిళలు జిల్లా పరిధిలో ఎక్కడి నుంచి ఎక్కడికి ప్రయాణించిన ఆర్టీసీ బస్సుల్లో ఉచితం.

**స్థానిక అర్హత:** ఇద్దరికంటే ఎక్కువ సంతానం ఉంటే స్థానిక సంస్థలు ఎన్నికల్లో పోటీ చేయడానికి అనర్హులు అనే నిబంధన తొలగింపు చేస్తాం.

**యువత కోసం యువగళం:** 20 లక్షలు ఉద్యోగాలు పరిశ్రమలు, కంపెనీలు తేవడం ద్వారా ఐదేళ్లలో ఇరవై లక్షల ఉద్యోగాలు కల్పన. నిరుద్యోగ భృతి కింద ఉద్యోగం వచ్చేదాకా నిరుద్యోగులకు నెలకు రూ. 3 వేలు చొప్పున నిరుద్యోగ భృతి అందిస్తాం. రైతే రాజు కింద రైతు సాయం కింద అన్నదాత పథకం పేరుతో ప్రతి రైతుకూ ఏడాదికి రూ. 20 వేలు అందిస్తాం.

**ఇంటింటికీ కొళాయి :** తాగునీటికోసం మహిళలు ఎక్కడెక్కడి నుంచో నీరు మోసుకొంటూ తెచ్చుకోవాల్సిన అవసరం లేకుండా ఇంటింటికీ తాగునీరు కొళాయి కనెక్షన్ అందిస్తాం.

**బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం:** ఎస్సీ, ఎస్టీ, అత్యాచారం నిరోధక చట్టం తరహాలో బీసీ వర్గాల వారిపై దాడులు, అత్యాచారం నిరోధానికి బీజీల రక్షణ చట్టం, బీసీ ల అభివృద్ధికి ఏం చేయాలో పార్టీలో అంతర్గతంగా చర్చించి తదుపరి ప్రకటన.

**పేదలు పేద్దోళ్లుగా:** పేదవారిని జీవితాంతం పేదరికంలోనే ఉంచడం కాకుండా వారిని ధనికులను చేయడానికి పబ్లిక్ ప్రవేట్ పార్ట్ నర్ షిప్ తరహాలో ప్రజల భాగస్వామ్యంతో నిర్దిష్ట కార్యక్రమంలను ప్రకటించారు. అలాగే నియోజకవర్గం లోకి రాబోయే నారా లోకేష్ బాబు యువగళం పాదయాత్ర ను అందరం కలసి విజయ వంతం చేయాలని అన్నారు.

ఈ కార్య క్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శీలం కిరణ్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు పులిమి శ్రీనివాసరావు, వెంక టేశ్వర్లు రాజు, వెంకటేశ్వర్లు రెడ్డి, సర్వోత్తమ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, కిషోర్ నాయుడు, మహిళలు గుండాల లీలావతి, మట్టం శ్రావణి రెడ్డి, నియోజకవర్గం నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇళ్ళు కట్టకపోతే పట్టా రద్దు అంటున్న జగన్ ప్రభుత్వం

**- ఇళ్ళ లే అవుట్‌లను పరిశీలింస్తున్న పాతపట్నం మాజీ ఎమ్మెల్యే కలమట వెంకట రమణమూర్తి**



పాతపట్నం నియోజికవర్గం హిరమండలం మండల కేంద్రంలో జగన్మోహన్ రెడ్డి పేద ప్రజలకు కేటాయించిన ఇళ్ళ లే - అవుట్‌లను పాతపట్నం మాజీ శాసనసభ్యులు, తెదేపా ఇంచార్జ్ కలమట వెంకటరమణ మూర్తి పరిశీలించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో గల పేదవారికి 30 లక్షల ఇల్లు కట్టిస్తాం అని చెప్పి అధికారం లోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం ఈరోజు వర కు కూడా ఇళ్ళను లబ్దిదారులకు అందిం చడంలో విఫలమైందని మాజీ ఎమ్మెల్యే కలమట అన్నారు. చెరువుల్లో మరియు లోతట్టు ప్రాంతంలో మరియు త్రుప్పల్లో జగనన్న లే అవుట్లు ఏర్పాటు చేసి ఆ లే అవుట్లలలో కనీసం మౌలిక వసతులు సదుపాయాలైన ( రోడ్లు, విద్యుత్ లైన్లు, మంచినీరు) ఏర్పాటు చేయకుండా లబ్ది దారులకు బెదిరించి ఇల్లు కట్టకపోతే పట్టా రద్దు చేస్తామని లబ్దిదారులకు ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు. ముద్దులు పెట్టి అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి ఈరోజు పేదవారికి కేటాయించిన లే అవుట్ లలో పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడి డబ్బులు పోగుచేసుకున్నారు తప్పితే లబ్దిదారునికి ఏ మాత్రం కూడా సహాయ పడిన దఖాలలు లేవని ఆయన ఆగ్రహాం వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే రెడ్డమ్మ గత నాలుగేళ్లలో చేసిన అభివృద్ధి శూన్యమని తెలిపారు. ఒకవేళ గత నాలుగేళ్లలో చేసిన అభివృద్ధి ఏమైనా ఉంటె శ్వేతా పత్రం విడుదల చేయాలనీ సవాల్ విసిరారు. గతంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో ఉన్న సమయంలో పాతపట్నం నియోజికవర్గ పరిధిలో 10 వేల ఎన్టిఆర్ గృహాలను నేను మంజూరు చేసానని తెలుపుతూ గత నాలుగేళ్లలో రెడ్డి శాంతి ఎన్ని ఇల్లు నిర్మాణం చేసిందో తెలిపే ధైర్యం ఉందా అని ఛాలెంజ్ విసిరారు. లబ్దిదారులు ఎవ్వరు కూడా వైకపా ప్రభుత్వం బెదిరిస్తున్న బెదిరింపులకు భయపడకుండా లే అవుట్లు చదును చేసేంతవరకు నిర్మాణం విషయంలో ఆలోచించాలని తెలిపారు. అధికారులు కూడా ఇళ్ళ ప్రదేశాలను ఎత్తు చేసి చదును చేసిలబ్దిదారులకు ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఒకవేళ ఈ వైకపా ప్రభుత్వం మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయలేక పోతే టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఇదివరకే గుర్తించిన లబ్దిదారులకుఇంటి స్థలం ను ఎత్తు చేసి, చదును చేసిమౌలిక సదుపాయా లు ఏర్పాటు చేయటం జరుగు తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హిర మండలం జెడ్.పి.టి.సి సభ్యులు పొగిరి బుచ్చి బాబు, సాహుకారి గోవిందరావు, కోర్ను సింహాచలం మాస్టారు, వెంకటరావు, కొల్లి నాగరాజు, దంత తేజేశ్వరరావు, శ్రీనివాస రావు, కామేశ్వరరావు తదితరులున్నారు.

## పీలేరులో నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి సెల్ఫీ ఛాలెంజ్



పీలేరు నియోజకవర్గం, పీలేరు పట్టణం తిరుపతి రోడ్డు నందు ఉన్న ఆయిల్ సీడ్స్ ఫ్యాక్టరీ స్థలం లో అక్రమ నిర్మాణాలు నిర్మిస్తున్న ప్రదేశంలో అధికార పార్టీ ఎంపీ, ఎమ్మెల్యే ప్రోద్బలంతో వైసీపీ నాయకులు అక్రమంగా నిర్మిస్తున్న ఇంటి నిర్మాణాలను వెంటనే తొలగించాలని లేని పక్షంలో ఆ భూమిని తిరిగి రైతులకు ఇవ్వాలని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మరియు పీలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి సెల్ఫీ ఛాలెంజ్ విసిరారు.

## 'భవిష్యత్తుకు గ్యారెంటీ' మేనిఫేస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



పీలేరు నియోజకవర్గ చర్చ వేదికలో పీలేరు నియోజక వర్గస్థాయి టీడిపి నాయకు లు, కార్యకర్తలను ఉద్దేశిం చి మాట్లాడుతూ ఇటీవలే మహానాడులో మొదటి విడుదల మేనిఫెస్టోలో తెలిపిన మహాశక్తి పథకం, అన్నదాత పథకం, యువగళం, ఇంటింటికి నీరు, బీసీలకు రక్షణ చట్టం, పూర్ తో రిచ్ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లాలని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు.



రాష్ట్ర టిడిపి ఆదేశాల మేరకు యలమంచిలి మండలం చించినాడ గ్రామ దళితుల, బీసీ యొక్క పేదల లంక భూములకు రక్షణగా కల్పించాలని, అక్రమమట్టి తవ్వకాలు ఆపాలని కోరుతూ దళిత బలహీన వర్గాల నిరసన దీక్ష వద్ద జరిగిన సంఘీభావ సభలో స్థానిక ఎమ్మెల్యే నిమ్మల రామనాయుడుతో కలసి పాల్గొన్న అమలాపురం అసెంబ్లీ తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్, మాజీ శాసనసభ్యుల అయితాబత్తుల ఆనందరావు,జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు పెచ్చేట్టి విజయలక్ష్మి వారితో పాటు దళిత బలహీన వర్గాల నాయకులు పాల్గొన్నారు.